www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 07 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి మార్గశిర శుద్ధ నవమి

09-15 డిసెంబర్ 2024

వెల : ₹20/-




# సాంస్కృతిక కుంభమేళా

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# గురుకుల విద్యాలయం

(ప్రాచీన భారతీయ మరియు ఆధునిక విద్యా విధానాల మేలు కలయిక)

## 2025 - 2026 : 4 వ తరగతికి ప్రవేశములు జరుగుచున్నవి

**పరీక్ష జరుగు తేది (24, 25 & 26 డిసెంబర్ 2024)**

(పరీక్ష మరియు ముందుగా ఇవ్వబడే శిక్షణ కాలంలో విద్యార్థుల దక్షత ఆధారంగా ఎంపిక జరుగును)

సమర్ధవంతమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే భారతీయ జీవనాన్ని పునరుద్ధరించాలి. అందుకు మన ప్రాచీన గురుకుల విద్యావ్యవస్థను తిరిగి తీసుకురావడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది. మన సమాజంలోని ఇప్పటితరానికి మనం ఈ భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అందిస్తే వారు దీన్ని భవిష్యత్ తరాలకు సమర్ధవంతంగా అందించగలరని మేము నమ్ముతున్నాము. ఈ గురుకుల విద్యను అభ్యసించే కాలం పూర్తిగా 12 సంవత్సరాలు ఉంటుంది. 12 సంవత్సరాల విద్యను పూర్తిచేసుకున్న గురుకుల విద్యార్థులు జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ గివర్స్‌గా (Entrepreneur) మారుతారు.

గురుకులంలోని విద్యార్థులకు ఈ 12 సంవత్సరాలు గురుకుల శిక్షణాకాలంలో 64 రకాల కళలను దశలవారీగా నేర్పబడును. ఇందులో వేదవిద్యతో పాటుగా గుర్రపుస్వారీ, త్రినేత్రవిద్య, మల్లఖంబ విద్య, విలువిద్య, జ్యోతిష్యము, సంగీతము మరియు చిత్రలేఖనము వంటి విషయాలును నేర్పించబడును.

### బాలుర కొరకు

శ్రీ సాందీపని గురుకులం,
వికారాబాద్ జిల్లా, తాండూరు మండలం,
జింగుర్తి గ్రామం- హైదరాబాద్ దగ్గర
94418 44454

Link : https://forms.gle/nHWTw3vq42kKFdbK7

### బాలికల కొరకు

శ్రీ నివేదిత గురుకులం, కృష్ణా జిల్లా,
గన్నవరం, విజయవాడ దగ్గర
ఉంగుటూరు గ్రామం,
83411 53131

Link : https://forms.gle/tjfRUBQJ71LuAVqP9

**దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్ లింక్ లేదా QR కోడ్ ద్వారా చేసుకోవచ్చు. పాఠశాల ఆఫీస్‌లో కూడా అప్లికేషన్లు లభిస్తాయి.**

## గురుకుల వాతావరణం

* ఉచిత విద్య
* గురుకుల విద్య పూర్తిగా CBSE సిలబస్‌ను అనుసరిస్తుంది.
* కుటుంబం నుండి ఒక అడ్మిషన్ మాత్రమే అనుమతించబడుతుంది.
* సాంకేతిక మరియు వైజ్ఞానికమైనటువంటి విషయాలు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుంది.
* విద్యార్థులకు నాలుగు భాషలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ మరియు సంస్కృతము) నేర్పించడం జరుగుతుంది.
* తల్లిదండ్రులు తమ పిల్లలను 12 సంవత్సరాల కాలం పాటు గురుకులంలో ఉంచవలసి వుంటుంది.
* విద్యార్థులకు జ్ఞానార్జనే ప్రధానము. మార్కుల ఒత్తిడి విద్యార్థి మనసుమీద ప్రభావము చూపరాదు.
* ప్రతి సంవత్సరం రూ. 25000/- కాషన్ డిపాజిట్ చెల్లించాలి. 12 సంవత్సరాల విద్య పూర్తి అయిన తరువాత తిరిగి విద్యార్థికి చెల్లించబడుతుంది.
* తల్లిదండ్రులు తమ పిల్లలకు పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని అవసరానికి తగినట్టుగా అందించాలి.
* శ్రీకృష్ణుడు మరియు సుధాముడు ఒకే గురుకులములో చదువుకున్నట్లు సాందీపని/నివేదిత గురుకులములలో కూడా అన్ని వర్గాల అబ్బాయిలు/అమ్మాయిలు కలిసి చదువుకుంటారు.
* పరీక్ష సమయంలో రూ॥ 500/- పరీక్ష ఫీజు చెల్లించవలసివుంటుంది.




గిరిజనులు వాద్య పరికరాలు





గంగిరెద్దు



పద్మశ్రీ అర్జున్ సింగ్ ధుర్వే



సాంప్రదాయ వేదిక ఎదుట ప్రదర్శించిన
భారీ బాల్ పాయింట్ పెన్ (ప్రపంచంలోనే పెద్దది)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.3500 సంవత్సర చందా రూ.750

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అక్కడ ముస్లిం అతివాదులు అన్ని హద్దులూ మీరిపోయారు. ఆలయాలపై దాడులు, ఆడపిల్లలపై అత్యాచారాలు, మగపిల్లలు మతదూషణ చేశారంటూ హత్యలు, లూటీలు, దహనాలూ ఇదీ బాంగ్లాదేశ్‌లోని హిందువుల పరిస్థితి. హిందువులను మాత్రమే కాక ఇతర మైనార్టీలైన బౌద్ధులు, క్రైస్తవులపై కూడా దాడులు జరుగుతున్నాయి. బాంగ్లాదేశ్‌లో వీరిపై అతివాద ముస్లింలు చేస్తున్న అత్యాచారాలు అక్కడి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి కానీ, మానవహక్కుల కార్యకర్తలమని చెప్పుకునే వారికి కానీ కనిపించకపోవడం అత్యంత విషాదకరం. సామాన్య హిందువులపై అత్యాచారాలతో ఆగకుండా అత్యవసర పరిస్థితుల్లో తమకు తిండి పెట్టి సాయం చేసిన ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ కృష్ణా కాన్షియస్‌నెస్) సంస్థకు చెందిన చిన్మొయ్ కృష్ణదాస్ ప్రభును అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా, ఏ న్యాయవాదీ అతడి తరఫున వాదించకుండా వేధిస్తున్న తీరు అక్కడ నెలకొన్న మతోన్మాదానికి అద్దం పడుతున్నది. ఈ అరెస్టు కారణంగానే అంతర్జాతీయ దృష్టి బాంగ్లాదేశ్‌లో జరుగుతున్న అత్యాచారాలపై పడక తప్పలేదు. అంతవరకూ, ఒక పద్ధతి ప్రకారం హిందూ మైనార్టీలపై ఎన్ని అత్యాచారాలు జరిగినా అంతర్జాతీయ మీడియా సహా రోజూ మైనార్టీల అణచివేత, వారిపై అత్యాచారాలంటూ అరిచి గీపెట్టే వారు ఎవరూ పట్టించుకోకపోవడం ఒక విషాదం. పైగా, అల్‌జజీరా, బీబీసీ వంటి సంస్థలు దానిని శాంతిభద్రతల సమస్యగా అభివర్ణించి, విషయాన్ని నీరుగార్చే ప్రయత్నం చేయడం హిందువుల పట్ల వారికి గల వివక్ష, ద్వేషాన్ని ప్రతిబింబిస్తున్నది.

తమపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, రక్షణ కల్పించాలని కోరుతూ ఉద్యమించేందుకు సమ్మిళిత్ సనాతన్ జాగరణ్ జోతేకు అధికార ప్రతినిధిగా బాంగ్లాదేశీ హిందువులను చిన్మొయ్ కృష్ణదాస్ ఏకం చేయడంతో పాటు, హిందువులు సహా అక్కడి మైనార్టీల రక్షణ కోరుతూ ఉద్యమించడమే అతని నేరమైంది. తమ జాతీయ జెండాకన్నా కాషాయ జెండాను పైకి ఎగుర వేశాడనే కుంటిసాకుతో, రాజద్రోహ నేరం కింద అతడిని అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా వేధిస్తున్న

**శాలివాహన 1946 శ్రీ క్రోధి మార్గశిర శుద్ధ నవమి**

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం

**లోక్‌మంథన్ భాగ్యనగర్ -2024**
**సాంస్కృతిక కుంభమేళా**

6లో

ధారావాహిక నవల
**తూర్పు-పడమర**
– గన్నవరపు నరసింహమూర్తి



26లో

మనందరం భారతీయులమే: ముర్ము, మూలాలలోకి వెళదాం: వెంకయ్య, 'మన' భావనతో నిండిన ఆర్థిక, సాంస్కృతిక యూనిట్–కుటుంబం!, గ్రామాలకు లోక్‌మంథన్ చింతన: డా.మోహన్‌జీ, భారతీయ కళలలో ఏకాత్మత ఉంది, జానపద సాహిత్యం జీవనసారం.. ఇంకా – చర్చలు, చిత్రాలు లోపలి పేజీల్లో....

# జాగృతి

## సంపాదకీయం

వైనాన్ని ప్రపంచం గుర్తించింది. విశ్వహిందూ పరిషద్, బజ్రంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు దీనిని ఖండిస్తూ ఆయన విడుదల కోసం, హిందువులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనలు చేస్తుండగా, యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంటులోని ఎంపీలు బాంగ్లాదేశీ హిందువులను కాపాడాలంటూ పార్లమెంటులోనే డిమాండ్ చేస్తున్నారు. అటు యునైటెడ్ కింగ్డమ్, భారత్ సహా పలు దేశాలలో ఈ అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. ఇంత అంతర్జాతీయ ఒత్తిడి వస్తున్నప్పటికీ, యూనస్‌కు చీమ కుట్టినట్టుగా కూడా లేకపోవడంతో అతడి వెనుక స్వార్థపూరిత శక్తులున్నాయనే అనుమానం

# హైందవ విద్వేషానికి పరాకాష్ఠ

సహజంగానే బలపడుతోంది.


విద్యార్థి ఉద్యమం సాకుతో బాంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూలదోసి, ఆమె అక్కడ నుంచి పలాయనం చిత్తగించేలా చేసిన తర్వాత అమెరికా నియమించిన యూనస్, జమాత్ ఎ ఇస్లామీ అతివాదులను జైళ్ల నుంచి విడుదల చేసి, ఆ సంస్థపై నిషేధాన్ని ఎత్తేసి స్వేచ్ఛనివ్వడమే కాదు, హిందువులకు వ్యతిరేకంగా జరుగుతున్న అత్యాచారాల పట్ల నోరెత్తకపోవడం వెనుక పెద్ద కుట్రే ఉందని భావించడం తప్పు కాదు. షేక్ హసీనా బాంగ్లాదేశ్ వదిలిన తర్వాత అక్కడి 52 జిల్లాల్లో హిందువుల ఇళ్లను, వ్యాపారాలను, ఆలయాలను లక్ష్యంగా చేసుకుని 200కు పైగా దుర్ఘటనలు జరిగాయి. ఇవి అంతకంతకూ పెరుగుతున్నాయే తప్ప తగ్గకపోవడం వల్లనే భారత్‌లోనూ, ఇతర దేశాలలోనూ ఆందోళన పెరుగుతున్నది. ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రతిపక్ష శక్తులకు అమెరికాలోని కొన్ని శక్తులు తోడ్పాటునందించాయనే వాస్తవాలు బయటకు వస్తున్నాయి.

ఈ క్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంస్థలు ముందుకు వచ్చి ఈ ఘటనలను ఖండించి, జవాబుదారీతనాన్ని కోరాలి. అంతర్జాతీయ ఉనికి కలిగిన సంస్థకు చెందిన సన్యాసిని అంత ధైర్యంగా అరెస్టు చేయడమే కాదు, అతడికి న్యాయం జరగకుండా చేస్తున్న వైనం అక్కడి మైనార్టీలు ఎంతటి ఘోర పరిస్థి తులను ఎదుర్కొంటున్నారో పట్టి చూపుతోంది. అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వాల జోక్యం లేకపోతే ఇప్పటికే, పలు కారణాల వల్ల ఏడుశాతానికి చేరుకున్న హిందూ మైనార్టీల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది.

ఈ క్రమంలోనే బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను తక్షణమే అదుపు చేయాలని, చిన్మోయ్ కృష్ణదాస్‌ను విడుదల చేయాలని ఆర్ఎస్ఎస్ సర్‌కార్యవాహ దత్తాత్రేయ హొసబలే డిమాండ్ చేశారు. ప్రస్తుతం అక్కడ హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించేందుకు భారత ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేయాలని, ఈ విషయమై అంతర్జాతీయ మద్దతును కూడగట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కీలక సమయంలో భారత్, ప్రపంచ సమాజం, సంస్థలు బాధితుల పక్షాన నిలిచి, సంఘీభావం ప్రకటించాలని కోరారు. హిందువులపై అత్యాచారాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 4వ తేదీన దేశవ్యాప్తంగా పలు హిందూ సంస్థలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. వీహెచ్‌పి, బజరంగ్ దళ్ ఇప్పటికే దేశరాజధాని ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నాయి. హిందువులపై జరుగుతున్న ఈ అత్యాచారాలకు యూనస్ ప్రభుత్వం బాధ్యత తీసుకునే పరిస్థితులు కల్పించడం తక్షణ అవసరం.

ఇప్పుడు హిందువులు, ఉదారవాదులు వేసుకోవల్సిన ప్రశ్న ఒక్కటే. హిందువులకు భూగోళం మీద చోటు ఉండదా? ★

09 డిసెంబర్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




32లో

కథ

**మనసు పరిధి**

– రేణుక జలదంకి

ధర్హాసం





| | | |
|---|---|---|
| ఆధ్యాత్మికం | – | 24 |
| ఫార్మాసిటీకి తూచ్...'కారిడార్'కు సై!! (తెలంగాణ) | – | 28 |
| పేదల బియ్యం 'పరాయి'ల పాలు (ఆంధ్రప్రదేశ్) | – | 30 |
| భారత క్రికెట్‌లో అచ్చతెనుగు ఆల్ రౌండర్ నితీశ్! (క్రీడ) | – | 35 |
| బాలజాగృతి | – | 46 |
| వారఫలాలు | – | 48 |
| పదరసం | – | 49 |
| తెలుగు సినిమా హద్దులు చెరిపేస్తున్న పుష్ప–2 (సినిమా) | – | 50 |


పుస్తకోత్సవం, భారత చిన్నకథా దినోత్సవాల (డిసెంబర్ 19,21) సందర్భంగా జాగృతి ప్రత్యేక సంచిక వెలువరిస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

**- అసోసియేట్ ఎడిటర్**




# సాంస్కృతిక







ఎనిమిది వందల ఏళ్ల తరువాత స్వరాజ్యం వచ్చింది. కానీ 'స్వ'లో ఆత్మ లోపించింది. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడచిపోతున్న సమయంలో అయినా, వలస బానిసత్వపు సంకెళ్ల నుంచి జాతిని విముక్తం చేయాలి. ఇప్పటికైనా జాతి ఆత్మ కోసం అన్వేషించాలి. ప్రజ్ఞాభారతి నిర్వహించిన లోక్‌మంథన్ సాంస్కృతికోత్సవాల లక్ష్యం, ప్రయత్నం అదే. మనదైన జాతి ఆత్మ కోసం వెతుకులాట. మట్టి వాసన కోసం పెనుగులాట. నేలను వీడని సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం కోసం ఆరాటం. నవంబర్ 21-24 మధ్య భాగ్యనగర్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన లోక్‌మంథన్ ఆ ప్రయత్నాన్ని సుదృఢం చేసింది. మనం గ్రామవాసులమైనా, పట్టణవాసులమైనా, గిరిజనులమైనా భారత వాసులమే. మన సంస్కృతిలో, జీవనంలో, కళలలో ఏకాత్మత ఒక వాస్తవం. అంతస్సూత్రం తిరుగులేని సత్యం. అక్కడంతా ప్రతిధ్వనించినది –'మాతా భూమిః పుత్రోహం పృథివ్యాహ' అన్న ఆర్ష వాఙ్మయం సూత్రమే. భాగ్యనగర్ లోక్‌మంథన్‌లోను అదే రాజ్యమేలింది. దీనినొక సాంస్కృతిక కుంభమేళాగా అంతా భావించారు. ఎన్నో సమావేశాలు! ఎన్నో గోష్ఠులు! అవన్నీ మనదైన విజ్ఞానశాస్త్రం జాడలు చెప్పినవే. మనదైన ఆర్థికవ్యవస్థ ఔన్నత్యాన్ని ఆవిష్కరించినవే. సమాజంలో అందరూ నావాళ్లేనన్న పరివార భావనకు కుటుంబం నిర్మించి ఇచ్చిన నేపథ్యం గురించి చెప్పినవే. నిన్నటి ఆహారపు అలవాట్లలోని ఆరోగ్య రహస్యం గురించి ఎలుగెత్తినవే. ప్రకృతికీ మనిషికీ ఉన్న బంధాన్ని చాటినవే. గిరిజనుల కళల ఔన్నత్యాన్నే కాదు, స్వాతంత్ర్యోద్యమ వేళ కొండా కోనా నినదించిన తీరును గుర్తు చేసినవే. మరుగున పెట్టిన మహా సత్యాల మీద వెలుగును ప్రసరింప చేయడానికి యత్నించినవే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, గవర్నర్లు, కేంద్రమంత్రులు ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘచాలక్ డా. మోహన్ భాగవత్ ఎందరో పద్మ బిరుదాంకితులు, కళాకారులు, ఆచార్యులు, విద్యార్థులు లోక్‌మంథన్‌కు నిజమైన అర్థాన్ని ఆపాదించిపెట్టారు.

## లోక్‌మంథన్ భాగ్యనగర్-2024

# కుంభమేళా







# ప్రపంచ కథనాలను

దేశీయ అస్తిత్వాలను కాలరాస్తూ, సాంస్కృతిక సమజాతీయత చుట్టూ అంతర్జాతీయంగా చర్చలు జరుగుతున్న సమయంలో, భాగ్యనగరంలో నవంబర్ 21 నుంచి 24 వరకూ నిర్వహించిన లోక్‌మంథన్ 2024 ఒక పరివర్తనాత్మక ఘటనగా ఆవిష్కృత మైంది. అసమాన భారతీయ వైవిధ్యాన్నీ, భిన్నత్వాన్నీ ప్రదర్శించే ఒక సాంస్కృతిక సంగమంగా అవతరించ డమే కాక, ప్రపంచ వ్యాప్తమైన ప్రధాన చరిత్రను, కథనాలను ప్రశ్నించింది. భారతీయ నాగరికతా ఆచారవిచారాలపై లోతైన పరిశోధన, ప్రచారానికి కట్టుబడి ఉన్న మేధోపరమైన వేదిక 'ప్రజ్ఞా భారత్' నిర్వహించిన 'లోక్‌మంథన్,' భారతీయ సమాజంలోని కృత్రిమ విభజనలను పూడ్చి, జాతీయ ఐక్యత అన్న కథనాన్ని నిశ్చయాత్మకంగా తిరిగి చెప్పాలన్న లక్ష్యంతో పనిచేసే ఒక సాంస్కృతిక, మేధోపరమైన ఉద్యమంగా ఉద్భవించింది. అందరినీ కలుపుకు పోతూ, అంత పరిణామంలో, లోతైన తాత్త్విక అంతర్గతగుణం కలిగిన ఈ కార్యక్రమం ఐక్యత, అస్తిత్వం, వారసత్వం, సహజీవనంపై ప్రపంచ చర్చకు స్ఫూర్తినిచ్చే సామర్థ్యం కలిగి ఉండటమే భారతదేశ శక్తికి ఒక ప్రమాణం అని రుజువు చేసింది.

అపూర్వస్థాయిలో జరిగిన ఒక సాంస్కృతిక సమావేశంగా మాత్రమే కాదు, దేశమే ప్రథమం అన్న సూత్రాన్ని నమ్మిన తత్త్వవేత్తల, ఆచరించే మేధావుల చర్చా గోష్ఠి ఇది. భారతీయ సాంస్కృతిక, మేధోపరమైన, తాత్త్విక వారసత్వానికి కట్టుబడాలని కోరుకుంటున్న వేదిక. తన నిబద్ధత పట్ల పూర్తి అంకితభావంతో లోక్‌మంథన్ 2024, ప్రపంచం లోనే ఒక విశిష్టమైన సాంస్కృతిక కార్యక్రమంగా నిలుస్తుంది. దాదాపు 1,520 మంది ప్రతినిధులు, 1,568మంది కళాకారులు, 32 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి తరలివచ్చిన భాగస్వాము లతో జరిగిన ఈ కార్యక్రమం ఆలోచనల మార్పిడికీ, భాషాపరమైన, సాంస్కృతిక, కళాపరమైన విభజన లనూ పూడ్చేందుకు ఒక క్రియాశీలమైన వేదికను అందించింది. దాదాపు 400 సంప్రదాయ సంగీత వాద్యాలు అక్కడి వాతావరణాన్ని మధురమైన రాగాలతో నింపి, శతాబ్దాలుగా పరిరక్షించిన సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని హాజరైన వారికి గుర్తు చేశాయి.

ప్రపంచంలో నలుమూలల నుంచి ప్రతినిధులను ఆహ్వానించడమే లోక్‌మంథన్‌ను అసాధారణమైన కార్యక్రమంగా నిలిపింది. ఆర్మేనియా, రొమేనియా, లిథువేనియా, యాజిదీ సమాజం సహా 13 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొని తమవైన ప్రత్యేక సాంస్కృతిక పద్ధతులను, దృష్టికోణాలను అందించారు. వారి భాగస్వామ్యం చర్చలకు మరింత గాఢతను కల్పించడమే కాక, సరిహద్దులకు అతీతమైన మానవీయ అనుభవాల పట్ల అవగాహనను ప్రోత్సహించింది.

ఈ కార్యక్రమాన్ని 3 లక్షల10వేల మంది సందర్శించి, సాంస్కృతిక ఆదానప్రదానాలకు గల అయస్కాంత శక్తినీ, భిన్నత్వంలో ఏకత్వాన్నీ ఇంత వేడుకగా జరుపుకోవడం పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని ప్రదర్శించింది.

**సాంస్కృతిక సమజాతీయతకు ప్రతి/ వ్యతిరేక-కథనం**

సాంస్కృతిక సమగ్రతను ఆధిపత్యానికి పర్యాయంగా ప్రపంచ కథనాలు శతాబ్దాలుగా చిత్రించాయి. అందుకే విభిన్న సమాజాలను 'ఏకం' చేసేందుకు అవసరమైన పరికరాలు లేదా శక్తులుగా వలసపాలన, సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణను రూపొందించారు. ప్రపంచంలో ఎక్కడా లేనంతగా ఈ కథనం భారతీయ సందర్భంలో వ్యాప్తి చెందింది. ఇందుకు కారణం, ఛిన్నాభిన్నమైన ఉపఖండాన్ని తాము ఐక్యం చేశామంటూ వలసపాలకులు ప్రచారం చేసుకొని ఖ్యాతిని పొందడమే.

లోక్‌మంథన్ ఈ వాదనలోని అవాస్తవాలను బహిర్గతం చేసింది. వలస పాలనకు ముందే, సహస్రాబ్దాలుగా ఉన్న భారతదేశం సహజ ఐక్యతకు ఒక సజీవ ప్రమాణంగా నిలుస్తుంది. భారత్‌లోని అంతర్గత భిన్నత్వం అన్నది విభజనకు ఏనాడూ కారణం కాకపోగా, మన నాగరికతను మరింత సుసంపన్నం చేసే ఎటువంటి శక్తో కార్యక్రమం ప్రదర్శించింది. ఆదివాసీ ప్రతినిధులు, కళాకారులు, మేధావులు పోటీపడేందుకు కాక, తమ ప్రత్యేక సంప్రదాయాల సమరసమైన సహజీవనాన్ని వేడుకగా జరుపుకునేందుకు ఒక చోట కూడారు.

ఐక్యతకు ఏకరూపత అవసరమనే భావనను ఇది ప్రత్యక్షంగా సవాలు చేస్తుంది. బదులుగా, తమ సామూహిక అస్తిత్వం విషయంలో రాజీపడకుండా నాగరికత బహుళత్వాన్ని ఎలా స్వీకరించవచ్చో లోక్‌మంథన్ ఎలుగెత్తి చాటింది. పెరుగుతున్న సాంస్కృతిక సంఘర్షణలతో పోరాటం చేస్తున్న ప్రపంచానికి అపారమైన ఔచిత్యాన్ని అద్దగలిగిన పాఠం ఇది.

**అంతర్జాతీయ భాగస్వామ్యం: సాంస్కృతిక దౌత్యానికి ఒక నూతన రూపావళి**

జపాన్, మెక్సికో, నెదర్లాండ్స్, ఆర్మేనియా దేశాలతో పాటుగా యాజిదీ సమాజం నుంచి వచ్చిన ప్రతినిధుల ఉనికి, సాంస్కృతిక దౌత్యానికి అవకాశమున్న ఒక వేదికగా లోక్‌మంథన్ ప్రాధాన్యం ఎంతటిదో వెల్లడిస్తుంది. ఈ ప్రతినిధులు తమతో పాటు తమ మనుగడ, శక్తి, వారసత్వ పరిరక్షణకు సంబంధించిన కథనాలను తీసుకువచ్చి, భారతీయ

# సవాలు చేసిన వేడుక




**లోక్‌మంథన్ 2024కు హాజరైనవారందరికీ, సందేశం స్పష్టం – భారత్‌లోని భిన్నత్వమే దాని గొప్ప బలం, భిన్నత్వంలో ఏకత్వ శక్తికి ప్రమాణమే దాని నాగరికత. మిగిలిన ప్రపంచం విషయానికి వస్తే, సవాలు అంతే స్పష్టం – భారత్ ఉదాహరణ నుంచి నేర్చుకొని, అన్ని సంస్కృతులు, సంప్రదాయాలు, తమ గొంతుకలు రద్దు అవుతాయన్న భయం లేకుండా సహజీవనం చేసేందుకు తావు కల్పించడం.**

స్వీయ ప్రయాణంతో సారూప్యాన్ని చూపారు.

ముఖ్యంగా, యాజిదీ సమాజ భాగస్వామ్యం అన్నది ఒక నిర్దిష్ట సంకేతం. ఏళ్ల తరబడి పీడనను ఎదుర్కొన్న యాజిదీల ఉనికి, అట్టడుగు వర్గాల గొంతుకలను విస్తృతపరిచి, అందరినీ కలుపుకు పోవాలన్న నిబద్ధతను లోక్‌మంథన్ ప్రతిఫలించింది. అలాగే, సుసంపన్నమైనవైనప్పటికీ, తక్కువ ప్రాతినిధ్యం ఇచ్చే ఆర్మేనియా, రొమేనియా దేశాల నుంచి ప్రతినిధుల భాగస్వామ్యం, కేవలం సాంస్కృతిక ప్రదర్శనలకే పరిమితం కాకుండా భావనల ఆదానప్రదానాలను ప్రోత్సహిస్తుంది. అంతేకాక, దేశీయ అస్తిత్వాలను వేడుకగా జరుపుకోవడం, పరిరక్షించుకోవడంపై ఇతరులతో పంచుకున్న చర్చ అవుతుంది.

**ప్రపంచానికి ఒక ప్రశ్న: దీనిని పునరావృత్తం చేయవచ్చా?**

లోక్‌మంథన్ విజయం ప్రపంచ సమాజానికి ఒక ప్రశ్నను వేస్తోంది; ఐక్యతను కలిగి ఉంటూనే భిన్నత్వాన్ని వేడుకగా జరుపుకునే ఇటువంటి కార్యక్రమాన్ని మరే ఇతర నాగరికత అయినా నిర్వహించగలదా? క్రీస్తుకు ముందు, ఇస్లామిక్ విశ్వాలకు ముందు గల ప్రాచీన సంస్కృతులు, దేశీయ సంప్రదాయాలు, ఆధునిక పద్ధతులు ఒకరినొకరు మసకబార్చుకోకుండా సహజీవనం చేసే వేదికను సృష్టించగలవా?

ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు సాంస్కృతిక భిన్నత్వాన్ని సమర్ధిస్తున్నామని చెప్పుకుంటున్నా, ఇంత సమ్మిళితత్వంతో, ఈ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని వారు ఇంకా నిర్వహించవలసి ఉంది. లోక్‌మంథన్‌ను ప్రభుత్వం కాక ఒక ప్రైవేటు చొరవ ద్వారా నిర్వహించడం అన్నది రాజకీయ అజెండాలకు బదులుగా నిజమైన గౌరవంతో సాంస్కృతిక వేడుకను జరుపుకుంటే ఏమి సాధ్యమవుతుందో ప్రత్యక్షంగా ప్రదర్శించింది.

**ప్రపంచ కథనాలకు సవాలు**

గత 2,000 సంవత్సరాల ప్రపంచ చారిత్రిక కథనాన్ని బేరీజు వేసుకోవడానికి లోక్‌మంథన్ ఒత్తిడి చేస్తోంది. సుదీర్ఘకాలం పాటు దేశీయ సంస్కృతులను, బహుత్వ సంప్రదాయాలను విధ్వంసం చేయడం లేదా విలీనం చేసుకున్న ఆక్రమణదారుల విజయాలు, సంస్కృతులను తుడిచిపెట్టడం, వాటి పతనం, మత ప్రాబల్యపు కథనాలు ప్రపంచంపై ఆధిపత్యాన్ని వహించాయి.

ఈ కథనానికి ప్రతిసవాలుగా భారత చరిత్ర నిలుస్తుంది. శతాబ్దాల తరబడి దాడులు, వలసపాలన, సాంస్కృతిక అణిచివేత జరిగినప్పటికీ, అది తన సంప్రదాయాలను, భాషలను, ఆధ్యాత్మిక పద్ధతులను పరిరక్షించుకుంది. ఈ బలాన్ని లేదా శక్తిని వేడుకగా జరుపుకుంటూ – భిన్నత్వంలో ఏకత్వంపై నిర్మించిన నాగరికతలు మనుగడ సాగించి, వృద్ధి చెందగలవని లోక్‌మంథన్ గుర్తు చేసింది.

సాంస్కృతిక వైవిధ్యాన్ని సంబోధించడంలో ఆధునిక ప్రపంచశక్తుల అసమర్థతను, అజ్ఞానాన్ని ఈ కార్యక్రమం నిలదీసింది. పురోగతి గురించి వారు ఎంత జబ్బలు చరచుకున్నప్పటికీ, యునైటెడ్ స్టేట్స్, ఐరోపాలోని పలు దేశాలు తమ దేశీయ సంస్కృతులను పరిరక్షించుకోవడానికి లేదా వాస్తవమైన అంతర్ సాంస్కృతిక చర్చను ప్రోత్సహించేందుకు పోరాడాయి. మరోవైపు, లోక్‌మంథన్ భిన్నత్వాన్ని వేడుకగా జరుపుకోవడమే కాక సాంస్కృతిక సహజీవనం దిశగా తమ వైఖరి గురించి పునరాలోచించుకోవలసిందిగా ప్రపంచ సమాజానికి ఒక సవాలు విసిరింది.

**భవిష్యత్తుకు దార్శనికత**

లోక్‌మంథన్ కేవలం ఒక కార్యక్రమం లేదా వేడుక కాదు. అది భవిష్యత్తుకు ఒక దార్శనికత. భవిష్యత్తులో మానవ నాగరికతకు పునాదిగా భిన్నత్వాన్ని కేవలం సమ్మతించడమే కాక వేడుక చేసుకునేందుకు ఒక మార్గదర్శనం, ప్రణాళిక. దేశీయ సంస్కృతుల విలువను గుర్తించి, ఆధిపత్యం, విలీనీకరణ కథనాల ఆవలకు ప్రయాణించ వలసిందిగా ప్రపంచ సమాజానికి ఒక సవాలు.

అలా చేయడం ద్వారా, సాంస్కృతిక పరిరక్షణ, ఐక్యతకు సంబంధించిన ప్రపంచ అభిభాషణలో భారత్‌ను నాయకత్వ పాత్రలను ఇది నిలుపుతుంది. శక్తి అంటే కేవలం మనుగడ సాగించడమే కాదు, వాస్తవంలో తమ మూలాలకు కట్టుబడి వృద్ధి చెందడం అని ప్రపంచానికి గుర్తు చేస్తుంది.

హైదరాబాద్‌లో జరిగిన లోక్‌మంథన్ 2024కు హాజరైనవారందరికీ, సందేశం స్పష్టం – భారత్‌లోని భిన్నత్వమే దాని గొప్ప బలం, భిన్నత్వంలో ఏకత్వ శక్తికి ప్రమాణమే దాని నాగరికత. మిగిలిన ప్రపంచం విషయానికి వస్తే, సవాలు అంతే స్పష్టం – భారత్ ఉదాహరణ నుంచి నేర్చుకొని, అన్ని సంస్కృతులు, సంప్రదాయాలు, తమ గొంతుకలు రద్దు అవుతాయన్న భయం లేకుండా సహజీవనం చేసేందుకు తావు కల్పించడం.

లోక్‌మంథన్ అంటే, భారత్ గతాన్ని వేడుక చేసుకోవడానికి ఉద్దేశించింది మాత్రమే కాదు, అది సమరసమైన ప్రపంచ భవిష్యత్తుకు నమూనా. ★

## నవంబర్ 21, 2024



'వారి వేషధారణ చూస్తే, వారి నృత్యం వీక్షిస్తే, వారి గానం వింటే మనసుకు ఎంతో హాయి అనిపించింది' అన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన రామ్‌నామి సమాజ గిరిజనులు స్వాగతం పలుకుతూ చేసిన నృత్యాలు, అందుకు అనుగుణంగా కూర్చిన వాద్యాలతో నవంబర్ 21న హైదరాబాద్‌లోని శిల్పారామం నిజంగానే పులకరించింది. నాలుగు రోజులు పాటు జరిగిన లోక్ మంథన్ సాంస్కృతికోత్సవంలో స్టాల్స్‌ను వెంకయ్యనాయుడు ప్రారంభించారు. శంఖనాదంతో, ఇతర చరవాద్యాలు, వేణువులతో కూర్చిన ప్రార్థనాగీతం ఆలపించి చత్తీస్‌గఢ్ నుంచే వచ్చిన కళాకారులు ఆరంభానికి నిజమైన శోభను తెచ్చారు. ఇంకా కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రజ్ఞాభారతి అధ్యక్షులు టి. హనుమాన్ చౌదరి, లోక్‌మంథన్ సంయోజకుడు రవీంద్రభారతి, శిల్పారామం రూప శిల్పి కిషన్‌రావు వేదికను ఆలంకరించారు. సభను కేకేవీ శర్మ నిర్వహించారు.

'సనాతన ధర్మం ఎంతో గొప్పది. మనం జీవించడమేకాదు, ఇతరులు జీవించడానికి కూడా చోటు ఇమ్మని చెబుతుంది ఈ ధర్మం. పాముకు నమస్కరిస్తాం. చెట్టుకు బొట్టుపెట్టి మొక్కుతాం. ఇలాంటి జీవన విధానం పాశ్చాత్య వ్యామోహంలో పడడం దురదృష్టం' అన్నారు మాజీ ఉపరాష్ట్రపతి. అందుకే ఎంతో సంపద్వంతమైన సంస్కృతి కలిగిన గిరిజన సమాజానికి మనం అండదండలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మన ధర్మం నుంచి మనం దూరం కావడానికి కారణం సంస్కృతి నశించిపోవడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి అణువులోను భగవంతుడిని దర్శించే ధర్మం మనది అని, వానప్రస్థం తరువాత దేహం ప్రకృతితో మమేకమైపోవాలని కోరుకుంటామని అన్నారు. నేచర్, కల్చర్ కలిస్తేనే ఫ్యూచర్ అని తనదై న శైలిలో వెంకయ్య వ్యాఖ్యానించారు. మనమంతా భారతీయులమని సగర్వంగా




ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. వేదిక మీద టిహెచ్ చౌదరి, కిషన్‌రెడ్డి,





ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఔషధ మొక్కలు, గోశాలలో గోవులు

# మూలాలలోకి వెళదాం..!

**వలసవాద బానిసత్వం నుంచి భారతీయతవైపు దేశవాసులను మళ్లించడమే లోక్ మంథన్ నిర్వహణ అసలు ఉద్దేశమని అన్నారు. ఇది జాతి నిర్మాణమనీ, పునరుజ్జీవింప చేయడానికేనని వెంకయ్య చెప్పారు.**

చెప్పుకోవాలని, మన వేషభాషల పట్ల గౌరవం ఉండాలని అన్నారు. దేవుడిని చేరుకోవడానికీ, లేదా జీవితంలో పైకి వెళ్లడానికి ఇంగ్లిష్ అవసరం లేదని, అంటూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ మాతృభాషలోనే చదువుకున్నారని, తాను కూడా వీధి బడిలో మాతృభాషలోనే చదువుకున్నానని గుర్తు చేశారు. మన కుటుంబ వ్యవస్థ సమున్నత మైనదని, దానిని కాపాడుకోవాలని, తల్లిదండ్రులతో, తోబుట్టువులతో నిరంతరం మాట్లాడుతూ ఉండాలని కోరారు. వలసవాద బానిసత్వం నుంచి భారతీయత వైపు దేశవాసులను మళ్లించడమే లోక్‌మంథన్ నిర్వహణ అసలు ఉద్దేశమని అన్నారు. ఇది జాతి నిర్మాణమనీ, పునరుజ్జీవింప చేయడానికేనని చెప్పారు.

మన సాంస్కృతిక వైభవానికి అద్దం పడుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ సంస్కృతుల వారిని హైదరాబాద్ వేదికగా ఒక చోట చేర్చడం ఎంతో సంతోషంగా ఉందని తెలంగాణ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. వారందరికీ తాను స్వాగతం పలుకుతూ హైదరాబాద్‌లోని దర్శనీయ స్థలాలకు వెళ్లాలని కోరుతున్నానని అన్నారు. మన సంస్కృతి, ఆచార వ్యవహారాల గురించి చర్చించడానికి ఇది మంచి వేదిక అని అన్నారు.

ఈ భిన్నత్వంలో ఏకత్వాన్ని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. మన ఆరాధనా విధానాలు వేరు కావచ్చు. భాషలు వేరు కావచ్చు. కానీ వీటి అంతస్సూత్రం భారతీయత అని అన్నారాయన. తెలంగాణ అంటే మినీ ఇండియా అని చెబుతూ, ఇక్కడ నివసిస్తున్న అన్ని రాష్ట్రాల వారి పండుగలు ప్రభుత్వ అండదండలతో జరుగుతున్నాయని చెప్పారు. ఇక్కడి ప్రధాన పండుగలు బతుకమ్మ, బోనాలను అధికారికంగా జరుపుకుంటూ భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నామని అన్నారు. కూచిపూడి, భరతనాట్యం, కథక్, దక్కనీ నృత్య రీతులను కూడా ఇక్కడి వారు ఆదరిస్తారని చెప్పారు మంత్రి. అయితే సాంస్కృతిక శాఖ అంటే ఆటపాట మాత్రమే కాదని, సంస్కృతిని మనవైన మౌలిక విలువలే రక్షిస్తాయని, విజ్ఞానశాస్త్రం కూడా ఆ పని చేయలేదని మంత్రి అన్నారు.

లోక్‌మంథన్ నాలుగు రోజుల కార్యక్రమం రాజకీయాలకు అతీతమైనదని, గిరిజన సంస్కృతిని గౌరవించడానికి జరుగుతున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వివరించారు. వందలాది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో చక్కని ప్రదర్శనలు, హస్తకళా ప్రదర్శనలు, స్టాల్స్, గిరిజనుల ప్రతిభను తెలియచేసే కళాప్రదర్శనలు ఉంటాయని వీటిని గురించి తెలుసుకొనే అవకాశాన్ని తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇవే కాకుండా కుటుంబం, సామాజిక సమరసత, పర్యావరణ, స్వదేశీ, పౌరుల బాధ్యతలు వంటి అంశాల మీద చర్చలు ఉంటాయని ఆయన వివరించారు. ఇంత విలువైన కార్యక్రమం కాబట్టి ప్రజలు, మీడియా కూడా సహకరించాలని కోరారు. ఇక్కడ ప్లాస్టిక్‌ను నిషేధించిన సంగతిని గౌరవిస్తూ ఎవరూ ప్లాస్టిక్‌ను వాడవద్దని ఆయన కోరారు. ★




జూపల్లి, రవీంద్రభారతి, కిషన్‌రావు



జూపల్లికి కిషన్‌రెడ్డి సత్కారం

# భారతీయ కళలలో ఏకాత్మత ఉంది!


కళా కృష్ణ

ఒక పక్క భువన విజయం, గోల్కొండ సాహితీవైభవం వంటి సాహితీ రూపకాలు, మరొకపక్క జడ కోలాటం, చిందు భాగవతం, ప్రధానంగా ధింసానృత్యం వంటి వనవాసీ కళారూపాలు, ఇంకొక పక్క భరతనాట్యం, కూచిపూడి, మణిపూరి, అస్సాం ప్రాంతాల నుండి నృత్యరీతులు. ఇలా త్రివేణీ సంగమంగా శిల్పారామం దివ్య భవ్యరూపాన్ని సంతరించుకుంది. కళామృత వృష్టిలో సకల జనులు కళాపునీతులయ్యారు. ఆనందాంబుధిలో ఓలలాడారు. అదొక కళా సంరంభం. కళాకారుల ప్రదర్శన విజృంభణం. లడక్ నుండి కేరళ దాకా అస్సాం, మణిపూర్, మేఘాలయ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలైన ప్రాంతాల నుండి 17వందలమంది కళాకారుల మహాప్రవాహంతో శిల్పారామం పవిత్రతను సంతరించుకుంది. 150 కళారూపాలు, 300పై చిలుకు కళాప్రదర్శనలు దర్శించిన భాగ్యనగరవాసులు తమ భాగ్యానికి మురిసిపోయారు. నిర్వాహకులను అభినందనలతో ఉత్తేజితులను జేశారు. కళాకారులు కూడా తమకు లభించిన ప్రదర్శనావకాశానికి లోకమంథన్ కార్యకర్తలను

లోక్‌మంథన్ వంటి కార్యక్రమం చూడడం అరుదైన, అద్భుత అవకాశమని **సంస్కార భారతి తెలంగాణ శాఖ అధ్యక్షులు కళాకృష్ణ** చెప్పారు. లోక్‌మంథన్‌లో ఆయన తనదైన పాత్రను నిర్వహించారు. భారతదేశంలోని కళలన్నిటి ఆత్మ ఒక్కటేనని ఆయన వ్యాఖ్యానించారు.

**లోక్‌మంథన్ 2024, భాగ్యనగర్ ఉత్సవాలను ఒక సాంస్కృతిక కుంభమేళాగా, అర్మేనియా, లిథువేనియా వంటి దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొన్నందుకు మరికొందరు ఇదొక అంతర్జాతీయ కళా మహోత్సవం అన్నారు. ఈ కార్యక్రమం అసలు ఉద్దేశం ఏమిటి?**

భారతీయులకు ఎన్నో కళారూపాలు ఉన్నాయి. అవి ఎంత మనోహరమో, అంతటి సదాశయంతో కూడుకున్నవి. ఆదివాసీల కళలు కూడా ఇలాంటివే. మనం ప్రత్యేక సందర్భాలలోనే కళారూపాలను ప్రదర్శనలుగా చూస్తూ ఉంటాం. ఆదివాసీలు అలా కాదు. వారికి ఆటాపాటా నిత్యజీవితంలో భాగం. వాటితోనే వారి జీవనయానం ముడిపడి ఉంది. పెళ్లి, చావు, పండుగ ఏదైనా నృత్యం ఆ సందర్భంలో భాగమై ఉంటుంది. ఏ ప్రాంతమైనా దేశంలోని కళలు ఇచ్చే రసావిష్కారం ఏకాత్మతతో కూడుకున్నది అంటే సత్యదూరం కాదు. కానీ మారుతున్న కాలంలో గిరిజనులలో కూడా వారివారి కళల ఔన్నత్యం గురించి పరిజ్ఞానం సన్నగిల్లుతున్నట్టు చెబుతున్నారు. మైదాన ప్రాంతాలలోను అందుకు భిన్నంగా ఏమీ లేదు. కాబట్టి మనవైన కళల ఔన్నత్యం గురించి ఈ తరం వారికి ఒక అవగాహన కల్పించవలసిన బాధ్యత అయితే ఉంది. అందుకోసమే లోక్‌మంథన్ కార్యక్రమం తలపెట్టారు.

**ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది?**

విద్యార్థులు విశేషంగా వచ్చారు. దేశం నలుమూలల నుంచి, తెలుగు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో విద్యార్థులు ఎంతగా మమేకం అయ్యారంటే, వారితో కలసి అడుగులు వేశారు. పెద్దవాళ్లు కొన్ని సందేహాలు అడిగి జవాబులు తెలుసుకున్నారు. నిజానికి గిరిజనుల జీవన శైలి, ఆహారపు అలవాట్లు వంటి అంశాలతో కూడా పరిచయం చేయించాలని అనుకున్నా, సాధ్యం కాలేదు. సమయాభావం కదా!

**మీకు ప్రత్యేకంగా అనిపించినవి ఏమిటి?**

ఇదొక విశేషమైన కార్యక్రమం. అరుదైన కార్యక్రమమే కూడా. నారీ విజయోత్సవం అనే పేరుతో ఒక స్టాల్ పెట్టారు. అందులో అక్కడికి వచ్చిన మహిళలందరి కాళ్లకి పసుపు రాసే కార్యక్రమం ఉంది. ఇప్పుడు చాలామందికి కాళ్లకి పసుపు రాయడం వెనుక ఉద్దేశం తెలియదు. ఔషధాల మొక్కల స్టాల్ అందరికీ ఆకర్షించింది. అలాగే చిరుధాన్యాల స్టాల్. ఇప్పుడు చిరుధాన్యాలకు బాగా ప్రాచుర్యం వచ్చినందువల్ల కాబోలు దీనికి చాలా ఆదరణ కనిపించింది. గోశాల, గిరిజనుల వాద్యాలు,



ఆకాశానికెత్తేశారు. సత్యం శివం సుందరం లక్ష్య త్రయానికి సజీవ ఉదాహరణ లోకమంథన్ 2024. ఈ ప్రదర్శనలో ముఖ్యంగా పద్మశ్రీ పురస్కార గ్రహీతలు ఎల్.ఆర్. వెంకటేశ్వరరావు, అర్జున్‌సింగ్, దాసరి కొండప్ప తమ తమ కళా ప్రదర్శనలిచ్చారు.

**– డా.కె.కె.వి శర్మ**
**కార్యనిర్వాహక అధ్యక్షుడు**
**సంస్కారభారతి, తెలంగాణ**



ఇక వేదికల మీద ఇచ్చిన ప్రదర్శనలు సరేసరి.

**దేశం నలుమూలల నుంచి ఆదివాసీలలోని ప్రముఖ కళాకారులు వచ్చారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి అతిథులు వచ్చారు. మీకు ఎలా అనిపించింది?**

చాలామందిని పిలిచారు. మధ్యప్రదేశ్ నుంచి అర్జున్‌సింగ్ దుర్వే అనే ఆయన వచ్చారు. ఈయనను కేంద్రం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. మారుమూల ఉండే గిరిజన కళాకారులను గుర్తించి గౌరవించే సంప్రదాయం వచ్చిందన్న అవగాహన నేటి యువతలో రావడానికి ఆయన రాక ఒక కారణం అనుకుంటాను. చక్కని సందేశాలు విన్నాం. ఆర్‌ఎస్‌ఎస్ సరసంఘచాలక్ గారి సందేశాలు సరే. కేంద్రమంత్రులు ఎంత ప్రోత్సహించే విధంగా, విజ్ఞానదాయకంగా మాట్లాడారు. మేం రాజస్తాన్ పర్యటనలలో చూసేవాళ్లం. కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గారికి కళల మీద విశేషమైన అభిమానం ఉంది. లోతైన పరిజ్ఞానం కూడా ఉంది వారికి. జయధీర్ తిరుమలరావుగారు వారికి ఇష్టమైన అంశం గిరిజన కళలు. అందుకే వారు సమన్వయం చేసి ఎందరినో ఈ వేదిక మీదకు తీసుకురావడంలో తోడ్పడ్డారు.

**నిర్వాహకుల ఆశయం నెరవేరిందనుకో వచ్చునా?**

చాలావరకు నెరవేరింది. ఇలాంటి కార్యక్రమం అరుదు. ఇంతమందిని ఒకచోట చూసే అవకాశం ఇంకా అరుదు. దీని వెనుక చాలా పెద్ద ప్రయత్నం ఉంది. భాగ్యనగర్ కార్యక్రమానికి ముందు ప్రీ లోక్‌మంథన్ పేరుతో వికారాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ వంటి ప్రాంతాలలో సంస్కార భారతి వారు కార్యక్రమాలు నిర్వహించారు. దానితో ఒక భూమిక ఏర్పడింది. ఇంత పెద్ద కార్యక్రమం కాబట్టి చిన్న చిన్న లోపాలు తప్పవు. అయినా ఇంకా కొంత చేసి ఉండవచ్చు.

**ఈ కార్యక్రమం పట్ల కళాకారుల స్పందన?**

ఇదంతా నాలుగైదు నెలల ప్రయత్నం. కానీ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్కువేమీ కాదు. సుదూర ప్రాంతం నుంచి వస్తారు. లేదా ఇక్కడి వాళ్లు అక్కడి వెళతారు. ఇదంతా మధ్యవర్తుల ద్వారా జరుగుతుంది. దానితో కొన్ని లోటుపాట్లు ఉంటున్నాయి. కానీ తప్పదు. భాష, ప్రయాణ సౌకర్యాలు ఇవన్నీ వేర్వేరు ప్రాంతాలకు చెందిన వీరందరికీ తెలియవు. స్పిక్‌మెకీ ద్వారా మేం మణిపూర్ వెళ్లాం. అక్కడ పాఠశాలలకి వెళ్లి కళల గురించి స్పృహ కలిగించే పని ఇది. దీని ద్వారా మన కళారూపం అక్కడ పరిచయం అవుతుంది. వాళ్ల కళారూపం ఇక్కడ పరిచయం అవుతుంది. కూచిపూడి అలాగే ప్రపంచ వ్యాప్తమయింది. గతంలో ఇది కొందరికే పరిమితం. ఇప్పుడు అంతా ఉత్సాహం చూపుతున్నారు. నేర్చుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఇప్పుడు కళాకారులకు చాలా చేస్తున్నాయి. అయితే అది కళాకారులకు ఎంతవరకు అందుతున్నాయి? సమాజం ఎంత వరకు ఉపయోగించుకుంటున్నది అన్నది మాత్రం ప్రశ్నార్థకమే. ఇవన్నీ ఎలా ఉన్నా లోక్‌మంథన్ ఓ అద్భుత సాంస్కృతికోత్సవం. ★

LokManthan
BHAGYA NAGAR
2024




'తెలంగాణ ప్రాంత గిరిజనుల సమస్యలకు న్యాయ పరిష్కారాలు అన్న అంశం మీద రాసిన పుస్తకాన్ని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగరరావు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందించారు.



లోక్ మంథన.. లోక్ మంథన..
లోక మనన ఏమిటి? అందులో నీవు ఏమిటో..
విప్పి చెప్పే చింతన లోకమంథన.
మన భాష, మన ధ్యాస, మన సంస్కృతి, మన మహనీయుల
పోకడలు తెలుచుకోవడానికి సంస్కృతిని నిలుపుకోవడానికి
నాలుగు రోజుల కుంభమేళా ఇది..

**– సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ**



అర్మేనియా నుంచి వచ్చిన ప్రతినిధులు



# మనందరం

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మరురోజు ప్రారంభ సమావేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశపు బలమైన భావనాత్మక ఐక్యత అన్నది ఇంద్రధనస్సు వలె బహుళ రంగులను కలిగి ఉన్నదని, మనం వనవాసులమైనా, గ్రామవాసులమైనా లేదా నగరవాసులమైనా మనమంతా భారతవాసులమని ఆమె నొక్కి చెప్పారు. ప్రాచీన భారత కాలం నుంచి మన సాంస్కృతిక వారసత్వం ఇంకా సూర్య ఆరాధన, దేవీ ఆరాధన సహా పలు రూపాల్లో కొనసాగుతోందని ఆమె వివరించారు. మన జాతీయ

ఆ ప్రాంగణం అఖండ భారతంలో హైందవ సంస్కృతిని ప్రతిబింబించింది. ఐరోపా యూనియన్‌లో ఉన్న లుథివేనియాలోని రోమాల నుంచి మొదలు అర్మేనియన్లు, సిరియాలోని యజ్దీల నుంచి బాలీల వరకూ తమ శైలిలో హైందవ సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించే ప్రతినిధులు హాజరవ్వడమే కాదు, వాటిని ప్రత్యక్షంగా తమ పద్ధతిలో ఆచరించి చూపడం అందరినీ సంభ్రమంలో ముంచెత్తింది. అఖండ భారతం అనగానే అవహేళన చేసేవారందరి నోళ్లు మూయించింది. మనం మరచిపోతున్న, పోయిన భారతీయ సాంస్కృతిక కళారూపాలు, అలాగే ఇతర దేశాల నుంచి వచ్చినవారు ప్రదర్శించిన నృత్య నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.




ప్రసంగిస్తున్న ద్రౌపది ముర్ము. వేదికపై నందకుమార్, సీతక్క

# భారతీయులమే!

మనం వనవాసులమైనా, గ్రామవాసులమైనా లేదా నగరవాసులమైనా మనమంతా భారతవాసులమని ఆమె నొక్కి చెప్పారు.

జీవనంలోని విభిన్న కోణాలలో, కళలు, సాహిత్యం, హస్తకళల్లో మన సాంస్కృతిక కళలు ప్రతిఫలిస్తాయని అన్నారు.

"వలసపాలన మన సంస్కృతి, సంప్రదాయాలను విధ్వంసం చేయడమే కాదు, ఎంతో బాగా పని చేస్తున్న సామాజిక, ఆర్థిక, విద్యావ్యవస్థలను కూలగొట్టాయి" అని రాష్ట్రపతి పేర్కొన్నారు. "నేడు మన జాతీయ చేతన పునర్ జాగృతమవుతున్న క్రమంలో వలసవాద ప్రభావపు అవశేషాలను క్రమంగా తొలిగించి వేస్తున్నాం," అని ఆమె అన్నారు. "ప్రాముఖ్యం కలిగిన ప్రదేశాల పేర్లు–లోక్‌కల్యాణ్ మార్గ్, గణతంత్ర మండపం, భారతీయ న్యాయదేవతగా మార్చి, పునఃస్థాపితం చేయడం ద్వారా మన వారసత్వాన్ని పునరుద్ధరించుకుంటున్నాం. మన మూలాలతో మనం పునఃఅనుసంధానం కావడం, భారతీయ నిజ స్వభావాన్ని గౌరవించుకునే కృషిలో ఇవి కీలక భాగం" అని స్పష్టం చేశారు.




రాష్ట్రపతికి స్మరణికను అందిస్తున్న కిషన్‌రెడ్డి

ఇదంతా నవంబర్ 21-24వరకు భాగ్యనగరంలోని శిల్ప కళావేదిక, శిల్పారామాలలో జరిగిన 'లోక్‌మంథన్', 'లోక్ సంవాద్' కార్యక్రమాలలో చోటు చేసుకుంది. భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలు, మేధోపరమైన వారసత్వం ఈ తరానికి అవగతం చేసే లక్ష్యంతో 'ప్రజ్ఞా ప్రవాహ్', 'ప్రజ్ఞా భారతి' సంస్థలు రెండేళ్లకొకసారి నిర్వహించే ఈ కార్యక్రమంలో విభిన్న ఆలోచనా ధోరణి కలిగిన తత్త్వవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు కలిసి దేశ సుసంపన్న సంప్రదాయాలు, వాటి సమకాలీన ఔచిత్యంపై మూడు రోజుల పాటు చర్చించారు.

లోక్‌మంథన్–2024 ఇతివృత్తం ఈసారి, 'లోక్‌అవలోకన్' – అంటే ఆలోచనా ప్రక్రియలు, ఆచరణలు, ప్రజా సంప్రదాయాలకు సంబంధించి స్థిరంగా కొనసాగు తున్న వ్యవస్థల పరిశీలన, మథనం జరిగాయి.

1. ప్రకృతి, పర్యావరణంతో సామరస్య జీవనాన్ని, భారతీయ సంస్కృతిని మలచిన ఆలోచనా ప్రక్రియల అన్వేషణ అయిన 'లోక్ విచార్',

2. ప్రాంతాలు, పరిస్థితులు, వ్యాపకమైన ఆలోచనలతో సమలేఖనం చేస్తూ కాలక్రమంలో పరిణామం చెందిన సంప్రదాయాల పరిశీలన 'లోక్ వ్యవహార్',

3. విభిన్న సమాజాల వ్యాప్తంగా భద్రత, పురోగతి, సమగ్ర వృద్ధికి ఉత్ప్రేరణ చేసిన స్థిరమైన వ్యవస్థలు, సంస్థల విశ్లేషణలు చేసిన 'లోక్ వ్యవస్థ' చుట్టూ ప్రధాన ఇతివృత్తం ఆవరించింది.

### ఏడు ఉపన్యాసాలు, మూడు పుస్తకావిష్కరణలు

లోక్ సంవాద్ చర్చలు బృందావనంలో ఒక వృక్షం కింద కట్టిన గుండ్రటి అరుగు మీద అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. నవంబర్ 22 నుంచి 24 వరకు ఏడు ప్రధాన సమావేశాలు సాయంత్రం వేళ జరిగాయి. తేదీల వారీగా వాటి వివరాలు ఈ వ్యాసానికి కొనసాగింపుగా ఉన్నాయి.




గవర్నర్, రాష్ట్రపతి, జి.కిషన్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘచాలక్ డా. మోహన్ భాగవత్, టీహెచ్ చౌదరి

# బలోపేతమైన సమైక్యతా నినాదం

**విధ్వంసాలను తట్టుకుని నిలబడిన భారతీయ సంస్కృతి: తెలంగాణ గవర్నర్**




"లోక సాహిత్యం, కళ, మార్పు, ఆర్థిక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, విద్యావ్యవస్థలను ఆవరిస్తూ ఉన్న భారతదేశ విస్తారమైన మేధో, సాంస్కృతిక సంప్రదాయాల కొనసాగింపే లోక్‌మంథన్" అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. 'ఈ కార్యక్రమం మన జాతీయ సాంస్కృతిక అనుబంధాలను గణనీయంగా బలోపేతం చేస్తూ, విభజన శక్తులకు శక్తిమంతమైన ప్రతిఘటనగా పని చేస్తుందని' ఆయన చెప్పారు. భారతీయ సాంస్కృతిక విలువలు పటిష్టమైనవిగా, ఎన్నో కుట్రలను తట్టుకుని నిలబడినవిగా చరిత్ర ప్రసిద్ధిగాంచాయని జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సాంస్కృతికంగా ఎంత విధ్వంసాన్ని చవిచూసినప్పటికి నిలిచి ఉన్నదని అన్నారు. దేశంలో ఎన్నో భాషలు, జీవన విధానాలు, సంస్కృతులు

## భారతీయ విజ్ఞాన్
### ఒకటవ సమావేశం

# దేశీయ విజ్ఞాన వ్యవస్థల వైపు నడుద్దాం

భారతదేశ దేశీయ విజ్ఞాన వ్యవస్థలకు తిరిగి రావాలని ప్రతిపాదిస్తూ, ఉనికిలో ఉన్న విద్యా నిబంధనలను సవాలు చేస్తూ తాను చేసిన గాఢమైన మేధోపరమైన ప్రయాణాన్ని, తన వ్యక్తిగత అనుభవాల నుంచి కలిగిన అంతర్‌దృష్టులను ఎస్ఐడిహెచ్ ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ పవన్ గుప్తా తన కీలకోపన్యాసంలో పంచుకున్నారు.

స్థానిక సమాజంతో కలిసిపోయి ముస్సోరీలోని ఒక గ్రామంలో పని చేస్తూ, గ్రామీణుల లోతైన జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ పని చేసిన సమయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. "నేను గ్రామీణుల మధ్య జీవిస్తూ, పని చేసినప్పుడు, ఒక వైరుధ్యం నా మనసును తాకింది, ఆధునిక ప్రమాణాల ప్రకారం వారిని 'నిరక్షరాస్యులు'గా పరిగణించినప్పటికీ, ప్రకృతి, వ్యవసాయం, జీవితం గురించి వారి అవగాహన గాఢమైనది, సూక్ష్మమైనది. వారి వివేకం, జ్ఞానం వంటివి ఏవీ నా అధికారిక విద్యలో బోధించలేదు," అని ఆయన చెప్పారు. ఈ అనుభవమే తన ఆలోచనలో పరివర్తనను రగిల్చిందని, ధరమ్‌పాల్ పరిశోధనను చదివిన తర్వాత అది మరింత తీవ్రమైందని చెప్పారు. వలస భారతం, దాని విద్యావ్యవస్థ పై పరిశోధనతో ధరమ్‌పాలన చేసిన రచన తన దృష్టి కోణంపై శాశ్వత ప్రభావాన్ని చూపిందని ఆయన అన్నారు. 'బ్యూటిఫుల్ ట్రీ వంటి ధరమ్‌పాల్ పరిశోధనాత్మక రచనలు, భారత్, దాని జ్ఞాన వ్యవస్థలను నేను చూస్తున్న విధానాన్ని మార్చి వేసింది. కొన్ని యుగాలుగా మన నాగరికతను మలచిన విలువలు, జ్ఞానం నుంచి ఎంతో దూరంగా నేడు మనం 'విద్య'గా పిలుస్తున్నది ఉందనే విషయాన్ని గుర్తించేలా చేసిందన్నారు.

అక్షరాస్యత విద్యతో సమానం కాదు. ఆధునిక విద్య మనసులను అహంకారం, అజ్ఞానంతో నింపి, మన పూర్వీకులు తరతరాలు కొనసాగించిన ఊర్జితమైన, నిరాడంబరమైన జ్ఞానం నుంచి మనను దూరం చేస్తుంది. నేను కలిసి పని చేసిన గ్రామస్తులు, 'నిరక్షరాస్యులు అయినప్పటికీ, నేడు పాఠశాలలో బోధిస్తున్న విద్యకన్నా సుసంపన్నమైన గొప్ప విద్యను కలిగి ఉన్నారు.

భారత్‌లో, నిర్దిష్టంగా గ్రామీణ ప్రాంతాలలో అభ్యాసాన్ని మనం ఎలా అందుకో గలమో తిరిగి ఊహించుకోవాలని పిలుపిచ్చారు. "మన పిల్లలను చుట్టూ గల పరిసరాలతో – వారి పర్యావరణానికీ, వారి భూమితో, తరతరాలుగా వస్తున్న హస్తకళలతో పునఃఅనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. ఇది, గ్రామీణ జీవితంపై వేసిన మచ్చను చెరిపి

## జానపదుల జీవన దృక్పథం
### రెండవ సమావేశం




తెలంగాణ ప్రభుత్వంలోని గిరిజన మ్యూజియం క్యురేటర్ డా॥ సత్యనారాయణ తన పత్రాన్ని సమర్పిస్తూ, భారత్ 730 గిరిజన సమాజాలకు పుట్టిల్లని, తెలంగాణ జానాభాలో 9 శాతంగా 32 తెగలున్నాయన్నారు. గిరిజన మెజారిటీ రాష్ట్రమైన తెలంగాణలో 5 శాతం గోండులు, కోయలు, ఎరుకల వంటి ప్రముఖ సమూహాలు సహా ఇతర గిరిజన సమాజాల జనాభా ఉంటుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 36 ప్రధాన గిరిజన సముదాయాలు ఉన్నాయన్నారు. కృష్ణానది ఒడ్డున నల్లమల కొండలలో నివసించే చెంచుల గురించి వివరించారు. వానరులు కూడా గిరిజనులేనని అభివర్ణిస్తూ, నిషాదులు, కిరాత, భిల్లులను ప్రస్తావించి వారంతా కూడా చారిత్రికంగా ప్రకృతితో అనుసంధానమై ఉన్నారన్నారు. ఈ సమూహాలను జీవవాదులు (యానిమిస్టులు), ప్రాచీన తెగలు సహా పలు వర్గాలు విభజించిన బ్రిటిష్ వారు 1871లో చేపట్టిన జనాభా లెక్కలను ప్రస్తావించారు. దానితో పాటుగా, భారతీయులు అంతా ఆదివాసీలే నంటూ డా॥ అంబేద్కర్ నొక్కివక్కాణించడంతో, గిరిజనులను షెడ్యూల్డు తెగలు లేదా జనజాతులుగా అధికారికంగా వర్గీకరించడాన్ని ప్రస్తావించారు.

అంతేకాక, గిరిజన ప్రత్యేక జీవన శైలిపై దృష్టి పెట్టడంతో పాటు, వారి పర్యావరణ అనుకూల పద్ధతులు, నిలకడైన ఆర్థిక వ్యవస్థలు, స్వీయపాలనకు కట్టుబడి ఉండటంతో పాటుగా శాంతియుతంగా కలిసి జీవించడాన్ని వివరించింది. తమ ఇళ్ల

ఉన్నాయని, అనేక రంగాలలో ఎంతో వైవిధ్యం కనిపిస్తుందని గవర్నర్ చెప్పారు. దేశ సమైక్యతను పటిష్టం చేయడంలో ఈశాన్య భారత్‌తో సహా ప్రతి రాష్ట్రం తన వంతు కృషి చేసిందని అన్నారాయన. అలాంటి దేశ సమైక్యత అన్న ఆశయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి లోక్‌మంథన్ దోహదం చేస్తుందని తాను భావిస్తున్నట్టు వర్మ వ్యాఖ్యానించారు. ఎన్నో విదేశీ కుట్రలను తట్టుకుని నిలబడిన జాతిగా మనం దేశ సమైక్యతను మరింత ముందుకు తీసుకువెళ్లాలని, మన పురాణాల సారాంశం కూడా అదేనని చెప్పారు.

## 'భారత్‌ను అగ్రస్థానంలో నిలుపుదాం'




హైదరాబాద్ నగరం అనే సంస్కృతులకు వేదికగా ఉన్న మినీ భారతదేశమని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రపతితో పాటు ఆమె కూడా లోక్‌మంథన్‌లో పాల్గొన్నారు. భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపడానికి అంతా కలసి కట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నాని రాష్ట్రమంత్రి శ్రీమతి సీతక్క పేర్కొన్నారు.

వేయడమే కాదు, విద్యానుభవాన్ని సుసంపన్నం చేస్తుంది" అని నొక్కి చెప్పారు. "వలసవాద ప్రభావంతో రూపొందించిన మన విద్యా నమూనా బట్టీపట్టడం, బహిర్గత ప్రమాణీకరణపై దృష్టి పెడుతుంది. దాని స్థానంలో మనం లోతైన పరిశీలనను, ఆత్మపరిశీలన, సత్యాన్వేషణను ప్రవేశ పెట్టాలి. భారతీయ సంప్రదాయాలలో లోతుగా పాతుకుపోయిన ఆసక్తి, ఆత్మపరిశీలనను పునరావిష్కరించేందుకు విద్యార్థులకు అధ్యాపకులు మార్గదర్శనం చేయాలన్నారు.

విద్యా పాఠ్యాంశాల నుంచి సంస్కృతిని నూరుల్ హసన్ కాలంలో విడదీయడమన్నది భారతీయ విద్యావ్యవస్థలో పెద్ద మార్పుకు కారణమని, ప్రముఖ నర్తకి, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత సోనాల్ మాన్‌సింగ్ అన్నారు. "కాకి గూడులో కోకిల గుడ్లు పెడుతుంది, కానీ దాని నిజమైన గుర్తింపు అన్నది వసంతంలో అది కుహూ అని కూసినప్పుడే వెలుగులోకి వస్తుందన్నారు.




విజ్ఞానం, కళలు, రెండింటికీ పునాది అయిన శాస్త్రీయ విద్య అనే గొప్ప సంప్రదాయం భారతదేశ మట్టిలో లోతుగా పాతుకుపోయి ఉందని, అది మనకు తెలియనిదేం కాదని ఆమె నొక్కి చెప్పారు. వ్యక్తుల జీవితాల్లో ఎంత సంక్లిష్టంగా అల్లుకుపోయిందంటే, ఎవరైనా మరణించినప్పుడు భగవద్గీతలో బోధించినట్టు దుస్తులను మార్చినట్టే ఆత్మ శరీరాలను మారుస్తుందన్న జ్ఞానాన్ని ప్రతిధ్వనింపచేస్తూ వారిని 'వైకుంఠవాసి' లేదా 'కైలాసవాసి' అయ్యాడని అభివర్ణిస్తుంటారని చెప్పారు. ★

# ఈ నేల మీద730 గిరిజన సమాజాలు

నిర్మాణానికి కోసం సమాజం బయోడిగ్రేడబుల్ (జీవ అధికరణం) సామాగ్రిని ఉపయోగిస్తుందని, అనేక గిరిజన తెగలు ఒక నిర్దిష్ట జంతువు, పక్షి, చెట్టును సంరక్షించేందుకు పూజిస్తారన్నారు. మల్లెల, సాలేశ్వర తీర్థం వంటి జలపాతాలను చెంచులు పూజిస్తారన్నారు. పాలనలో కటోడా, పటాడీ, హవల్దార్ వంటి వ్యవస్థలను, పంచాయతీల పాత్రను ప్రస్తావించారు. 15వ శతాబ్దపు గిరిజన పాలకులు జగిత్యాల సమీపంలోని కోటిలింగాలలోని ఆంధ్రశాతవాహన వంశీకులు, 1857లో తొలి స్వాతంత్ర్య యుద్ధ సమయంలో తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన రామ్‌జీ గోండ్, 1940ల్లో జోడేఘాట్ తిరుగుబాటులో కొమురమ్ భీమ్ వంటి గిరిజన నాయకులను ప్రస్తావించారు.

సంపూర్ణ బాంబూ కేంద్ర అధ్యక్షురాలైన డా॥ నిరుపమ సునీల్ దేశ్‌పాండే మహారాష్ట్రలో మేల్ ఘాట్‌లో తమ స్వచ్ఛంద సంస్థ ప్రభావవంతమైన పని గురించి మాట్లాడారు. 'గిరిజన తెగల కేవలం ప్రకృతిలో జీవించరు, దాని లయలు, ఆవృతాలను గౌరవిస్తూ దానిలో భాగంగా ఉంటారు' అన్నారు. తమ పూర్వీకుల నుంచి తరతరాలుగా అందుకున్న వారి నిలకడైన పద్ధతులు పర్యావరణ, సాంస్కృతిక సంరక్షణ ప్రశంసనీయమైనవన్నారు.

ఈ సెషన్‌కు అధ్యక్షత వహించిన ఆశిష్ గుప్తా మాట్లాడుతూ, సంప్రదాయ పద్ధతుల లోతైన శాస్త్రీయ, ఆధ్యాత్మిక మూలాల గురించి చర్చిస్తూ, అవి కేవలం శాస్త్రీయమైనవే (విజ్ఞాన) కాక సహజ స్ఫురణ (ప్రజ్ఞాన్) కలిగినవని పేర్కొన్నారు. ప్రతి సమూహం తనదైన పద్ధతులతో యాచన సహా జీవితంలో ఆచరించే రోజువారీ పద్ధతులు పూర్తిగా ఒక ప్రయోజనాన్ని, నిర్మితిని కలిగినవని ఆయన అన్నారు. ఒకానొక రోజున గ్రామీణ జీవితానికి ప్రాథమికమైన వెదురు, చెక్క, మట్టి వంటి పదార్థాలన్నింటినీ నేడు సమాజంలో కులీనులుగా చెప్పుకునేవారు ఉపయోగించడాన్ని పట్టి చూపారు.

గతంలో గోండ్వానా ప్రాంతాన్ని పాలించిన గోండ్లు, మొగలులతో సాహసోపేతంగా పోరాడిన రాణి దుర్గావతి సహా గిరిజన సమూహాల చారిత్రిక ప్రాముఖ్యతను ఆయన చర్చించారు. కోలం వంటి ఇతర ఆదివాసీలు వారి హస్తకళలకు ప్రసిద్ధి చెందగా, లంబాడాలు ఉప్పు వ్యాపారులని అన్నారు. అయితే, బ్రిటిష్ వలసపాలన కాలంలో, ఈ సమాజాలను నేరస్తులుగా ముద్రవేసి, వారి పాలనా వ్యవస్థలను, సహకారాన్ని పట్టించుకోలేదు. ఈ పద్ధతులు దేశీయ ఆర్థిక వ్యవస్థలో సమగ్రంగా ఉండటమే కాకుండా మరింత స్థిరమైన, ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన జీవితానికి పునాది అవుతుందంటూ గుప్తా తన ఉపన్యాసాన్ని ముగించారు. ★

భారత్ అద్భుత పురాతన దేశం. పండుగలు పర్వదినాల దేశం. ఇక్కడి సంస్కృతి అద్భుతం. అందుకే ఇండియా అంటే చాలా ఇష్టం. ఈ కార్యక్రమానికి రావడం అదృష్టం.

**లితోతస్, ఆంత్రోపాలజిస్ట్ (అర్మేనియా)**








రెండవ రోజు కార్యక్రమాలు లిథివేనియా నుంచి వచ్చిన రోమా సంప్రదాయకులు చేసిన 'అగ్ని ఆవాహన' కర్మకాండలతో ప్రారంభమయ్యాయి. రాజకీయ ఒత్తిడి కారణంగా క్రైస్తవాన్ని స్వీకరించిన ఆఖరి ఐరోపా దేశం లిథువేనియా దేశీయ మతం రోమాను, అక్కడి గ్రామీణ ప్రాంతాలలో తమకు సంబంధించిన అనేక ప్రాచీన కర్మకాండలను, పద్ధతులను పరిరక్షించుకున్నారు. తమ సంప్రదాయాలను సజీవంగా ఉంచుకుంటామన్న హామీతో తమ సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపును పరిరక్షించుకునేందుకు తాము నిరంతర ఎలా పోరాటం చేస్తున్నామో వారు అనేక అంతర్జాతీయ వేదికలపై వివరించారు. వారి ఉనికి, దేశీయ బలాన్ని, సాంస్కృతిక పునరుజ్జీవనం అన్న ప్రపంచ భాగస్వామ్య కథనాన్ని లోక్‌మంథన్ పట్టి చూపింది.

**నెత్తురు ఉప్పొంగుతుంది. నరాలు బిగుస్తాయి. డా. ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగ నాదం వింటే అనుభవానికి వచ్చేది ఇదే. ఆయన వాయించే శివతాండవానికి ప్రపంచ ఖ్యాతి ఉంది. అలాంటి అద్భుత కార్యక్రమం లోక్‌మంథన్‌లో ఏర్పాటు చేశారు. శివుడి పాత్రధారి కూడా ఉగ్రతాండవం నాగించే రీతిలో నర్తించారు.**



## ప్రజా జీవనంలో సైన్సు
### మూడవ సమావేశం

# సేంద్రియ సేద్యమే శరణ్యం



భారతీయ జ్ఞాన వ్యవస్థల్లో, వివేకంతో నిండిన వ్యవసాయం దిశగా మన వైఖరి పరివర్తన చెందాలంటూ ఈ సెషన్‌కు అధ్యక్షత వహించిన గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ పిలుపిచ్చారు.

తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, తన పొలాలలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను విజయవంతంగా అమలు చేసిన సందర్భానికి సంబంధించి తాను చేసిన వ్యవసాయ ప్రయోగాల అంతర్‌దృష్టులను ఆయన పంచుకున్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు వెళ్లవలసిన అవసరాన్ని గవర్నర్ నొక్కి చెప్పారు. సేంద్రియ ఎరువులు మట్టి జీవశక్తిని పునరుద్ధరించడమే కాకుండా, కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను నివారిస్తుంది. నిలకడైన, ప్రకృతి ఆధారిత వైఖరి కలిగిన వ్యవసాయానికి తక్షణమే వెళ్లవలసిన అవసరాన్ని ఆయన చేసిన వ్యాఖ్యలు నొక్కి చెప్పాయి. విధానకర్తలు, రైతులూ కూడా పర్యావరణాన్ని గౌరవించే పద్ధతులకు, భారతీయ వ్యవసాయ వారసత్వానికి ఒకేలా తిరిగి వెళ్లాలని కోరారు.

ప్రాచీన భారతీయ రుషుల ప్రగాఢ శాస్త్రీయ అంతర్‌దృష్టులను, ఆవిష్కరణలను, ఆధునిక సైన్స్‌లో వాటి ఔచిత్యాన్ని చెపుతూ జపాన్‌లోని త్సుకుబాలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మెటీరియల్స్ సైన్స్ (ఎన్ఐఎంఎస్) సీనియర్ శాస్త్రవేత్త డా॥ అనిర్బన్ బందోపాధ్యాయ ప్రసంగించారు. మన రుషులు తమదైన అనుభవాత్మక పరిశోధన, ఆత్మపరిశీలన విచారణ మిళితం చేయడం ద్వారా ఈ విశ్వపు విస్తృతినే కాదు, సూక్ష్మప్రపంచంలోని జటిలతను ఎలా అన్వేషించారో ఆయన పట్టి చూపారు. అంతర్గతంగా, బహిర్గతంగా ఈ విశ్వపు, శరీరం పట్ల సమగ్రమైన అవగాహన ఉండటం అన్నది భారతీయ ప్రాచీన విజ్ఞాన వ్యవస్థల్లో గల అసాధారణ లక్షణమన్నారు. అసమానమైన ఈ విజ్ఞానం, వివేకం ఆధునిక సైన్స్‌ను ఇప్పటికీ అయోమయానికి గురి చేస్తూనే ఉందన్నారు.

ఉపచేతన కలిగిన మనసు, అటామిక్ ట్రిప్లెట్స్ (మూడు పరమాణువుల సముదాయం)లో పరిశోధనను క్వాంటం ఫిజిక్స్‌లో భావనలకు అనుసంధానం చేయడం ద్వారా తాను చేసిన శాస్త్రీయ పరిశోధనల గురించి డా॥ బందోపాధ్యాయ పంచుకున్నారు. ప్రాచీన భారతీయ పండితుల గణితపరమైన మేధస్సుకు, ఆదిభౌతిక అన్వేషణకు ఆయన ప్రగాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఆర్యభట్ట, బ్రహ్మగుప్త, భాస్కరాచార్య, బౌధాయన వంటివారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, వారి మార్గదర్శక రచనలు భారతీయ శాస్త్రీయ విజయాలకు ఎలా పునాది వేశాయో వివరించారు. నేటికి కూడా గణితం, అంతరిక్షం వంటి రంగాలలో పురోగతికి స్ఫూర్తినివ్వడాన్ని కొనసాగించడమే కాదు అనేక ఆధునిక వైజ్ఞానిక సిద్ధాంతాలకు ముందే వారి రచనలు ముందస్తుగానే వచ్చిన విషయాన్ని పట్టి చూపారు. ఈ ప్రాచీన ఆవిష్కరణలు, చేతన, పరమాణు నిర్మాణ రంగాలలో వారి కాలానికన్నా ఎంతో ముందు ఉన్న లయ వెనుక సమకాలీన సైన్సు ఇంకా పరుగులు తీస్తోందని పేర్కొన్నారు. కొనసాగుతున్న భారతీయ విజ్ఞాన వ్యవస్థల ఔచిత్యాన్ని పట్టిచూపుతూ, ఆదిభౌతిక, భౌతిక విజ్ఞానాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చగల సామర్థ్యాన్ని అది కలిగి ఉందని డా॥ బందోపాధ్యాయ నొక్కి చెప్పారు.

విద్యా వ్యవస్థలోకి భారతీయ విజ్ఞాన వ్యవస్థలను సమగ్రం చేయడం గురించి తనకున్న దార్శనికతను గుజరాత్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నీర్జా ఎ. గుప్తా పంచుకున్నారు. ఆదివాసీ సమాజాలను ప్రభావితం చేసే సామాజిక – సాంస్కృతిక సమస్యలపై తమ యూనివర్సిటీ ప్రోత్సహించేందుకు యత్నిస్తోందంటూ, సంప్రదాయ జ్ఞానాన్ని, ఆధునిక శాస్త్రీయ పద్ధతులతో మిళితం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. స్థిరమైన వ్యవసాయానికి పరిష్కారంగా సేంద్రీయ వ్యవసాయానికున్న సంభావ్యతపై తన ఉపన్యాసంలో దృష్టి పెడుతూ, మరింత సమగ్రమైన భవిష్యత్తు కోసం భారతీయ విద్యా వ్యవస్థ మన ప్రాచీన శాస్త్రీయ వ్యవస్థలను స్వీకరించవలసిందిగా ఆమె పిలుపిచ్చారు. ★








లోక్‌మంథన్– ప్రజా భద్రత, న్యాయం అనే అంశం మీద లోకహితం పత్రిక సంపాదకుడు కేశవనాథ్ ప్రధానోపన్యాసం చేశారు. మైలవరపు సుధామోహన్ రచించిన 'మిషనరీ మాయాజాలం' పుస్తకాన్ని ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు.

తరువాత సామాజిక పండుగలు, ఉత్సవాలు అన్న అంశం మీద ప్రముఖ రచయిత డా. భాస్కరయోగి ప్రసంగించారు. కడియాల ప్రభాకర్ చేసిన సంకలనం 'శతక షట్కం' పుస్తకాన్ని ఆవిష్కరించారు.

LokManthan
BHAGYA NAGAR
2024

## జానపద సాహిత్యం
ఒకటవ సమావేశం

# జానపద సాహిత్యం భారత జీవన సారం


ప్రజ్ఞాప్రవాహ
అఖిల భారత సంయోజక్
జె. నందకుమార్

రెండవ రోజు తొలి సమావేశం స్థానిక భాష, జీవనశైలిలో దాని పాత్ర, మన నిత్యజీవనంలో దాని సహకారం, ప్రాతినిధ్యంపై 'లోక్‌సాహిత్యం' దృష్టి పెట్టింది. ఈ అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ విశ్రాంతాచార్యులు డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, మన సాహిత్యంలోనే విస్తృతంగా కనిపించే వైవిధ్యాన్ని గురించి మాట్లాడారు. అయితే, ఈ వైవిధ్యం 'గొప్ప సంప్రదాయం', 'చిన్న సంప్రదాయం'గా తప్పుడు అన్వయానికి లోనైందని ఆయన అన్నారు. దీనిని సమాజంలో అంతరాన్ని సృష్టించేందుకు ఒక పద్ధతి ప్రకారం చేశారని ఆయన వాదించారు. మన చేతనలో సమైక్యత అన్న భావన పాతుకుపోయి ఉన్నప్పటికీ, స్వార్థ ప్రయోజనాలు కలిగిన కొన్ని శక్తులు తమ సాహితీ రచనల ద్వారా ఈ విభజన నుంచి లబ్ధి పొందుతున్నా రన్నారు. లోక్ కహానియా (జానపద కథలు) ద్వారా భారతీయ సంస్కృతి అన్న అంశంపై ఆయన అంతర్‌దృష్టులను పంచుకున్నారు. లెక్కలేనంతమంది వ్యక్తులు ఈ జానపద గీతాలను సంకలనం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా, పండిట్ రఘునందన్, డా॥ పి భాస్కర్, ప్రొఫెసర్ బి. రామరాజు వంటి వ్యక్తుల కృషిని ప్రస్తావించారు. రామాయణంపై ఆధారపడిన కొన్ని లోక్ కహానియాలు, లోక్‌గీత్‌ల నుంచి ఆయన కొన్ని ఉదాహరణలను ప్రస్తావించారు. మొత్తం అన్నింటినీ తెలుగు

## 'పర్యావరణ పట్ల భారతీయ చైతన్యం'
రెండవ సమావేశం

భారతీయ సాంస్కృతిక, పర్యావరణ వారసత్వం గురించి తన అనర్గళమైన అంతర్దృష్టులతో 'వాటర్ వుమన్'గా ప్రాచుర్యం పొందిన, పంచతత్వ ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ సుశ్రీ సిప్రా పాఠక్ ప్రసంగించారు. భారతమాత సేవకు తమను తాము అంకితం చేసుకున్న లెక్కలేనంతమంది అజ్ఞాత వీరుల సేవలను గుర్తిస్తూ, వనరులు, వాటి వినియోగం, ఆధ్యాత్మిక మధ్య ఉన్న సామరస్యాన్ని నొక్కి చెప్పేందుకు 'లోక్ నుంచి భోగం, భోగం నుంచి యోగం' అన్న సూక్తిని ఉద్ఘాటించారు. తాను జలాలపై పని చేయడం అన్నది తన ఎంపిక కాదని, నదులే, ముఖ్యంగా నర్మదా మాత తమను గౌరవించి, పరిరక్షించేందుకు తనను ఎంచుకున్నాయని పాఠక్ అన్నారు. శతాబ్దాల తరబడి దాడులు, వలసరాజ్య పాలన ఉన్నప్పటికీ భారతీయ సాంస్కృతిక ఐక్యతను సుస్థిరంగా ఉంచేందుకు నదీ సంస్కృతి కీలక పాత్ర పోషించిందన్నారు. రసాయనాలతో కూడిన ఉత్పత్తుల వినియోగం భారీ ఎత్తున పెరిగిందని, ఒకనాడు ఒకటే టూత్‌పేస్ట్‌తో ఉన్న ఇళ్లు ఇప్పుడు ప్రమాదకరమైన వస్తులతో మునిగి తేలుతోందన్నారు. 'ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ అనుకూల పద్ధతులను పాటించడం అన్నది సమాజాన్ని, భవిష్యత్ తరాలను కాన్సర్ వంటి జబ్బుల నుంచి కాపాడటానికి కీలకమని అప్రమత్త చేశారు. చెట్లను పూజించే భారతీయ సంప్రదాయానికి తిరిగి రావాలంటూ, మన జీవితం చివరిలో కూడా చెట్లు మన జీవిత భాగస్వాములుగా అనుసరిస్తాయని చెప్పారు.



భాషలోనే ప్రస్తావిస్తూ, దక్షిణ భారతంలోనూ ప్రభు శ్రీరాముడిని ఎంత భక్తిశ్రద్ధలతో కొలుస్తారో ప్రదర్శించారు.

జానపద గీతాలు, కథల ద్వారా పురాణాలను చెప్పే, పాడే సంస్కృతిని గురించి పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత డా॥ విద్య విందు సింగ్ వివరణాత్మకంగా మాట్లాడారు. ప్రభు శ్రీరాముడు ఎన్నో యుగాలుగా మౌఖిక సంప్రదాయాలలో భాగంగా ఉన్న విషయాన్ని ఆమె నొక్కి చెప్పారు. అటువంటి అనేక పాటలు, కథలు ఇప్పుడు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, సంస్కృతి, సంప్రదాయాల ద్వారానే భారతీయ ప్రజాసారం ఇంకా సజీవంగా ఉందని చెప్పారు. చెట్లు నిద్ర పోతాయనే భావనతో రాత్రి వేళల్లో ఆకులు కోయక పోవడం, బావి నుంచి నీటిని తోడకపోవడం వంటి సున్నితమైన, భావోద్వేగ పరమైన వైఖరి ప్రకృతి పట్ల ఉందన్నారు. భారతీయ సంప్రదాయంలో నిర్జీవమైన వస్తువులకు కూడా మానవ లక్షణాలు ఉంటాయని భావిస్తారంటూ, వేడిగా ఉన్న బాణలిపై నీరు పోస్తే దానికి ఇబ్బంది అవుతుందని పోయరంటూ ఉదాహరణ ఇచ్చారు. మన విస్తృత సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవలసిన ప్రాముఖ్యతను ప్రస్తుత తరం అర్థం చేసుకోవాలని నొక్కి చెప్తూ, తమ మూలాలతో అనుసంధానమైనవారు జీవితంలో అద్భుతంగా రాణిస్తారని అన్నారు. ఆధునిక మీడియా, నిర్దిష్టంగా సినిమా పాటలు సామాజిక విలువలను పతనం చేస్తున్నాయని విమర్శిస్తూ, మౌఖిక సంప్రదాయాలకు ప్రచారం జరగాలని ప్రతిపాదించారు. భారతీయ సంప్రదాయాలు వెనుకబడినవనే భావనకు వ్యతిరేకంగా వాదిస్తూ, భారతీయ విలువలను పాశ్చాత్య కొలమానాలు న్యాయంగా కొలవలేవని అన్నారు.

పరిష్కారాలపై దృష్టి పెట్టిన చర్చలు లేకపోవడం గురించి మాట్లాడుతూ, ఏకతా చర్యలు మాత్రమే మనకు సురక్షా కవచంగా ఉంటాయని అన్నారు. అవే మనను 'స్వ' 'ప్ర' మధ్య భేదాన్ని నివారిస్తాయన్నారు. ప్రజల ఆనందంలో, దుఃఖంలో ఈ లోకం పాలు పంచుకుంటుందన్నారు. సెక్యులరీకరణ కారణంగానే మన సాంస్కృతిక విలువల పతనం ప్రారంభ మైందంటూ, తన ధర్మపరమైన మూలాలు లేకుండా సమాజం ఎలా మనుగడ సాగిస్తుందని ప్రశ్నించారు. ప్రజలు తమ మూలాలకు తిరిగి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. వలసవాద భావనల నుంచి విముక్తి దిశగా జరుగుతున్న కృషిని సభకు అధ్యక్షత వహించిన ఐజిఎన్‌సిఎ కార్యదర్శి డా॥ సచ్చిదానంద జోషి కొనియాడారు. కాగా, ఆయన 'లోక్‌మంథన్' పదాన్ని ప్రశ్నిస్తూ, అది మరింత విభజనను సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. భారతీయ సారం, పాటలు అన్నీ కూడా లోక్‌గీత్, లోక్‌అర్థ్‌లో అంతర్నిహితంగా ఉన్నందున ఈ కృషిని 'భారత్ మంథన్' అంటే బాగుండేదన్నారు. ప్రతీదీ ప్రారంభమైన చోటే ముగిస్తుందన్న భారతీయ సంప్రదాయమైన ఆవృత ఆలోచన గురించి ఆయన మాట్లాడారు. ★

# నదులూ, చెట్లూ మన జీవనంలో అంతర్భాగం..



సుస్థిరమైన గ్రామీణ అభివృద్ధికి వినూత్న పద్ధతులను భాగీరథ గ్రామ్ వికాస్ ప్రతిష్ఠాన్ చైర్మన్ డా॥ ప్రసాద్ వామన్ దేవ్‌ధర్ పంచుకున్నారు. పశు, గో మయం బయోగ్యాస్ కేంద్రాల ద్వారా పర్యావరణ అనుకూల ఇంధనంగా మార్చడం గురించి వివరించారు. తమ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో అటువంటి కేంద్రాలను ఎలా ఏర్పాటు చేస్తోందో వివరించారు. తక్కువ ఆర్థిక భారంతో వీటిని ఏర్పాటు చేస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ సాధికారతను సాధిస్తున్నామని చెప్పారు. స్థిరమైన అభివృద్ధి అన్నది ఆత్మగౌరవంలో ఉందని, ఆధార పడడంపై సాధించరాదని నొక్కి చెప్పారు. సబ్సిడీలు అనేక సందర్భాలలో సుస్థిరత చొరవల విలువను తగ్గిస్తాయని, బయోగ్యాస్ కేంద్రాల వంటి వాటి ఏర్పాటుకు సమాజం చేసే కృషి సంప్రదాయ విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. దారిద్ర్య నిర్మూలన, పర్యావరణ పరిరక్షణలో పరిశోధన, సాంకేతికత, బయోటెక్నాలజీ పాత్రను డా॥ దేవధర్ పట్టి చూపారు.

ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారతీయ పర్యావరణ సంయోజక్, పర్యావరణవేత్త గోపాల్ ఆర్య మాట్లాడుతూ, హరిత (ప్రకృతితో జీవనం) వంటి సంప్రదాయ వ్యవస్థలను పునరుద్ధరించాలని పిలుపిచ్చారు. నీరు, భూమి, అడవి, పశువులు, ప్రజల రక్షణకు ప్రజా అవగాహనను, భాగస్వామ్యాన్ని, సామూహిక ఉద్యమాలను సమగ్రం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జల్ హీ జీవన్ (నీరే జీవితం) అన్న పదబంధంలో ప్రాచీన విజ్ఞానం ఇమిడి ఉందని ఉద్ఘాటిస్తూ, సుస్థిరమైన భవిష్యత్తు కోసం ప్రకృతితో సమలేఖనమయ్యే జీవన శైలిని అలవరచుకోవాలని కోరారు. ★

## ప్రజా ఆర్థిక శాస్త్రం
### మూడవ సమావేశం

# ఆలయ కేంద్రిత ఆర్థికవ్యవస్థ

కాలాతీతమైన భారతీయ ఆర్థిక సూత్రాలు, నేడు వాటి ఔచిత్యంపై దృష్టి పెడుతూ జరిగిన 'లోక్ అర్థశాస్త్ర' సెషన్‌కు తమిళనాడు బీజేపీ ఉపాధ్యక్షుడు, డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ రీసెర్చ్ ఫౌండేషన్ కార్యదర్శి, ట్రస్టీ డా॥ పి. కనగసభాపతి అధ్యక్షత వహించారు.

రాజు ధర్మానికీ, వార్తకు పరిరక్షకుడిగా ఉండే వాడని తెలిపారు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వార్త – వ్యవసాయం, వర్తక, పాడికి పునాదిగా ఉందని సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ వ్యవస్థాపక చైర్మన్ ఎండి శ్రీనివాసన్ నొక్కి చెప్పారు. బ్రిటిష్ వలసరాజ్య పాలనలో వ్యవసాయం క్షీణించిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, వ్యవసాయానికి కాకుండా పరిశ్రమకు ప్రాధాన్యం ఇస్తున్న ఆధునిక ఆర్థిక విధానాలను ఆయన విమర్శించారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దార్శనికతను ఉదహరిస్తూ, అత్యంత ప్రాధాన్యంగా వ్యవసాయాన్ని పునరుద్ధరించాలని, భారత నాగరికత దృఢత్వాన్ని మరింత నిశ్చితంగా ప్రకటించాలని శ్రీనివాసన్ ప్రతిపాదించారు. భారతదేశంలో తరగిన వ్యవసాయ ఉత్పాదకత (హెక్టార్‌కు 2.3 టన్నులు)ను పట్టి చూపుతూ, వాననీటిపై ఆధార పడటాన్ని తగ్గించేందుకు సుస్థిర మైన నీటిపారుదల వ్యవస్థల అవసరం ఉందనిపిలుపిచ్చారు. వైదిక సాహిత్యం, భగవద్గీత నుంచి ఉదహరిస్తూ, ఆహార భద్రతను, సమాన పంపిణీ అన్నవి పాలనలో ప్రాథమిక అంశాలుగా చేయడ మన్నది నైతిక బాధ్యత అన్నారు.



శతాబ్దాల తరబడి ఇస్లామిక్ ఆక్రమణదారులు, ఐరోపా వలసవాద శక్తులు, ముఖ్యంగా బ్రిటిష్‌వారు దేశాన్ని దోపిడీ చేసినప్పటికీ సంపదను ఉత్పత్తిదారుగా భారతదేశానికి గల శక్తిపై చాయిస్ ఇంటర్నేషనల్, ఐఐఎం స్వతంత్ర డైరెక్టర్ సందీప్ సింగ్ ప్రసంగిం చారు. ఈ శక్తికి కారణం లోక్‌విద్య (దేశీయ విజ్ఞానం) లోక్ అర్థ (స్థానిక ఆర్థిక వ్యవస్థలు), ముఖ్యంగా మందిర ఆర్థిక వ్యవస్థలేనని అన్నారు. కంచి, ధాకేశ్వరి, సంభలేశ్వరిలను ఉదాహరణలుగా తీసుకుంటూ, ఆలయాలు కర్మకాండలు, వాణిజ్యం, పండుగల ద్వారా నిలకడైన ఆర్థిక కార్యకలాపాలను నిర్వహిం చాయో వివరించారు. దీపావళి వంటి పండుగలతో లంకె సాంస్కృతిక పద్ధతులు ఇప్పటికీ స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఎలా ఊతమిస్తున్నాయో ఆయన పట్టి చూపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, భారతీయ ఆర్థిక వ్యవస్థలలో సంప్రదాయంగా వస్తున్న ఆలయ పాత్రను పునరుద్ధరించేందుకు ఆలయ కేంద్రిత ఆర్థిక వ్యవస్థలను పునరుజ్జీవింప చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


రాజ్‌కోట్‌లో డీజిల్ ఇంజిన్ ఆవిష్కరణలు, నమక్కల్‌లో రవాణా నెట్‌వర్క్‌లను ఉదాహరణ లుగా తీసుకుని భారతీయ వ్యవస్థాపక స్ఫూర్తిని డా॥ కనకసభాపతి వివరిం చారు. ఆర్థిక వృద్ధిని ముందకు

## 'సమ్మిళిత ప్రజా వ్యవస్థ'
### నాల్గవ సమావేశం

సెషన్‌కు ప్రొఫెసర్ విష్ణుకాంత్ ఎస్ చాటపల్లి అధ్యక్షత వహించగా, డా॥ హర్ష్ చౌహాన్ వక్తగా, ఆర్గనైజర్ ఎడిటర్ ప్రఫుల్ కేత్కర్ మోడరేటర్‌గా వ్యవహరించారు.

"కలుపుకుపోయే వృద్ధిని యాక్టివిజానికి సంబం ధించిన అంశంగా చూస్తారు. కలుపుకు పోవడం, అభివృద్ధి అనే భావనలను మనం వేరేచోటు నుంచి అప్పుతెచ్చుకున్నవి. మనం 'సర్వ' గురించి ఆలోచించి నప్పుడు, మనను మనం ఆ ఆలోచనా ప్రక్రియలో జతకలుపుకోము', అని డా॥ హర్ష్‌కుమార్ అన్నారు.

'ఒకసారి ఒక ఎన్జీవో కోసం ఆరు లక్షల విలువైన చెరువు నిర్మించాలని ప్రతిపాదించాం. ఎంతమంది లబ్ధిదారులుంటారు అని వారు అడిగారు. లబ్ధిదారు లను లెక్కించడం ఎలాగా అని నేను ఆశ్చర్య పోయాను. ఎందుకంటే, ఆ నీరు చెట్లను పోషిస్తుంది, జంతువుల దాహాన్ని తీరుస్తుంది, పర్యాటకులకు తోడ్పడుతుంది, ఇంకా చాలా చేస్తుంది. మొత్తానికి వారు నా దృష్టికోణాన్ని అర్థం చేసుకున్నారు కనుక అందరికీ లబ్ధి చేకూర్చే బావిని నిర్మించారు. మన వనవాసీ (గిరిజన) గ్రామాలలో 'సర్వ' అంటే అందరూ



ప్రఫుల్ కేత్కర్

– మానవులు, జంతువులూ కలిపి'

అస్పృశ్యత, అసభ్యత అన్న రెండు పదాలు భారతదేశంపై తీవ్ర ప్రభావాన్ని చూపి మనను విభజించాయి. అస్పృశ్య అన్న పదానికి మూలాలు స్పష్టంగా లేనప్పటికీ, అసభ్య అనేది బ్రిటిష్ పదం. ఇది గిరిజన సమాజాలాపై అత్యధిక ప్రభావాన్ని చూపింది అని ఆయన వివరించారు. తాను విద్యార్థిగా ఉన్న రోజులను గుర్తు చేసుకుంటూ, 'నేను నగరంలో చదువుతున్నప్పుడు, గిరిజనులు ప్రమాదకరమైన వారని, చిత్రమైన దుస్తులు ధరిస్తారనే అభిప్రాయం ఉండటాన్ని గమనించాను. ఈ అభిప్రాయం ఎందుకు కలిగిందంటే ప్రజలు బ్రిటిష్ వారు రాసిన పాఠ్యపుస్త కాలు చదవడం, కనీసం గ్రామాలను సందర్శించ కుండా గిరిజన సమాజాలను ప్రతికూల కోణంలో చిత్రించిన సినిమాలు చూడటమే కారణమన్నారు.

'బ్రిటిష్‌వారు గిరిజనులను 'వైట్‌మాన్స్ బర్డెన్' (ఇతరులను ఉద్ధరించేపని)గా చూసేవారు. ఈ కారణంగానే మనం వారిని వెలుగులోకి తేవాలని, వారి అభివృద్ధి కోసం పని చేయాలనే నమ్మకాన్ని ఏర్పరచుకున్నాం. మనం సర్వసమావేశి (సమ్మిళితం), గురించి మాట్లాడినప్పుడు మనం 'సర్వ'లో ఏం చేర్చారో కూడా ఆలోచించాలి' అని ఆయన పేర్కొన్నారు. మనం సర్వ గురించి మాట్లాడేటప్పుడు మనం కేవలం వికాస్‌పైనే కాకుండా సమృద్ధిపై కూడా దృష్టిపెట్టాలి. ఎందుకంటే, అభివృద్ధి కేవలం ఒక వ్యక్తిగత యూనిట్‌కు పరిమితమైంది కాదని డా॥ చౌహాన్ ఉద్ఘాటించారు. 'ఒకసారి మేం చెరువు నిర్మించిన గ్రామాన్ని సందర్శించాను. అక్కడి ప్రజలతో, 'ఇప్పుడు మీ అభివృద్ధి జరుగుతుంది,' అన్నాను. అందుకు వారు, 'లేదు, మేం మరొక గ్రామానికి వెళ్లి అక్కడ చెరువును నిర్మిస్తే అభివృద్ధి జరుగుతుంది' అని సమాధానమిచ్చారని తన

తీసుకువెళ్లడంలో మన కుటుంబ వ్యవస్థలు, అత్యధిక పొదుపు రేట్లను, సమాజ సహకార పాత్రను ఆయన ఉద్ఘాటించారు.

“బ్రిటిష్ వలసవాదుల దోపిడీ తర్వాతే మనం పేదవారం అయ్యాం. కానీ నేడు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతో, అత్యధిక సంఖ్యలో వ్యవస్థాపకులు, కార్మిక శక్తిని కలిగి ఉంది,” అంటూ భారతీయ శక్తిని ఆయన ప్రశంసించారు. భారతదేశ విజయంలో కుటుంబ వ్యవస్థ, సమాజ సంబంధాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన నొక్కి చెప్పారు. “దేశంలో సగం మంది 1950, 60 దశకాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నప్పుడు కూడా పొదుపు మొత్తాలు సుమారు 10శాతంగా ఉండేవన్నారు. నేడు, ఎన్ఆర్ఐలు భారీగా డబ్బు పంపుతుండడంతో అది 30శాతంగా ఉంది” అన్నారు.

కోట్లాదిమందికి ఉపాధి కల్పిస్తున్న 60 మిలియన్ సంస్థలు భారతదేశ వ్యవస్థాపక స్ఫూర్తిని, దృఢమైన శక్తిని ప్రతిఫలిస్తాయని అన్నారు. కుటుంబంలో, సమాజంలో, జాతి వ్యవస్థలలో పాతుకుని ఉన్న వ్యాపార నెట్‌వర్క్‌లు అటు సహకారాన్ని, ఇటు ఆరోగ్యవంతమైన పోటీని ప్రోత్సహిస్తూ, దేశ ఆర్థిక వృద్ధిని, స్వావలంబనను ముందుకు తీసుకువెడుతన్నాయన్నారు.

దాదాపు 30శాతం క్షేత్రస్థాయి ఆవిష్కరణలు అన్నీ కూడా సంప్రదాయ విద్యలేని వ్యక్తుల నుంచే వచ్చాయంటూ, కుటుంబ ఆధారిత సంస్థలు, సాంస్కృతిక జ్ఞానం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయడంలో మహిళలు పోషించిన కీలక పాత్రను ప్రశంసించారు.

ఆధునిక వృద్ధికి పునాదిగా దేశీయ పరిజ్ఞానం, సాంస్కృతిక వారసత్వంపై దృష్టిపెట్టి భారతీయ నాగరికత ఆర్థిక సూత్రాలను పునరుద్ధరించాలన్న పిలుపుతో సెషన్ ముగిసింది. భారత పురోగతిని సూక్ష్మబుద్ధిగల ప్రజలు, ప్రాచీన సంప్రదాయాలే నడుపుతున్నాయి తప్ప ప్రభుత్వ విధానాలు కాదన్న ఆర్థికవేత్త జెకె గాల్‌బ్రిత్ పరిశీలనను ప్రతిధ్వనిస్తూ వక్తలందరూ దానిని అంగీకరించారు. ★

# ‘సర్వ’ భావన అసలు అర్థం

అనుభవాన్ని చెప్పారు.

గిరిజన సమాజం వ్యక్తిగత యాజమాన్యాన్ని విశ్వసించదని, వారు సామాజిక యాజమాన్య సూత్రంపై పని చేస్తారని ఆయన వివరించారు. మరొక వృత్తాంతాన్ని పంచుకుంటూ, ‘ఎన్జీవోలు ఎందుకు విఫలమవుతాయన్న అంశంపై ఐఐఎం ఇండోర్‌కు చెందిన విద్యార్థి ఒకరు పరిశోధన చేస్తున్నాడు. విఫలం కాని ఒక ఎన్జీవో ఒక దానిని అతడి అధ్య యనంలో గుర్తించాడు. అతడు దాని గురించి మాతో మాట్లాడినప్పుడు, ఇతరుల కోసం పని చేయాలని వ్యక్తులు ఎన్జీవోలలో చేరినప్పటికీ, వారు క్రమంగా తమ స్వంత అభివృద్ధిపై దృష్టిపెడతారు. ఎందుకంటే, వారు సాయం చేయాలనుకున్న సమాజాలు వారి మాట వినవు అని గుర్తించాం. ఆ అనుసంధానత లేకపోవడం అన్నది ఎన్జీవో వైఫల్యాలకు దారి తీస్తుంది. చేయవలసింది ఏమిటంటే, సమాజాలతో ప్రత్యక్షంగా కలిసిపోయి, వారి అభివృద్ధి కోసం వారితో కలిసి పని చేయడం,” అన్నారు.

“తాత్వికతను ఐక్యం చేసేందుకు, దేశవ్యాప్తంగా జీవన విధానం స్థిరంగా ఉంటుందని గుర్తించడం ముఖ్యం. సమ్మిళితత్వం, వ్యవస్థాగత సామరస్యాన్ని నిజంగా అర్థం చేసుకునేందుకు, మనం ప్రాచీన గ్రామీణ నిర్మితిని గుర్తు చేసుకోవాలి,” అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ విష్ణుకాంత్ ఎస్. చాటపల్లి అన్నారు.


‘గ్రామీణ గణతంత్ర భావనను వేదాలలో కూడా ప్రస్తావించారు. ఈ భావన అంతర్గతంగా కలుపుకుపోయే స్వభావం గల క్షేత్రస్థాయి పాలన, పంచాయతీ వ్యవస్థ పై ప్రధానమంత్రి ప్రాధాన్యతను ఇవ్వడంతో సమలేఖనం అవుతుంది’ అని ఆయన అన్నారు. ★




స్వాతంత్ర్య సమరంలో గిరిజనోద్యమాలు అన్న అంశం మీద జాగృతి సంపాదకుడు డా. గోపరాజు నారాయణరావు ప్రధానోపన్యాసం చేశారు. తరువాత లోక పరివర్తన అన్న అంశం మీద సామాజిక సమరసతా వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ ప్రసంగించారు. దీనికి ప్రముఖ పత్రికా రచయిత, ‘ఆంధ్రప్రదేశ్’ పూర్వసంపాదకులు వల్లీశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలోనే వకుళాభరణం రామ్‌నరేశ్ రచించిన ‘వినరా భారత వీరచరితము’ పద్య కావ్యాన్ని వల్లీశ్వర్ ఆవిష్కరించారు. పుస్తకం గురించి క్లుప్తంగా పరిచయం చేశారు. తరువాత రీ డిస్కరింగ్ భారత్ అనే అంశం మీద ప్రముఖ రచయిత పవన్ గుప్తా ఉపన్యసించారు. ఇటీవల పునర్ముద్రణకు నోచుకున్న ‘చదువుల చెట్టు’ (ధరమ్‌పాల్ మూల రచన ఆధారంగా ఖండవల్లి సత్యదేవ్‌ప్రసాద్ అందించిన రచన) ఆవిష్కరించారు. ఈ మూడు పుస్తకాలను సంవిత్ ప్రకాశన్ సంస్థ ప్రచురించింది. తరువాత స్వదేశీ జీవనం అన్న అంశం మీద ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ ప్రచార ప్రముఖ సునీల్ అంబేకర్ ప్రధానోపన్యాసం చేశారు.






48

# బకాసుర వధ- సంతుష్టీకరణ

అత్యంత తాత్కాలికంగా మృత్యువు నుంచి ఉపశమనం పొందుతున్న ఏకచక్రపురవాసులకు శాశ్వతానందం కలిగించాలని స్థిర నిర్ణయానికి వచ్చాడు భీముడు. అసలే చేతి నిండా పనిలేని తనకు బకుడి సంగతి తేల్చేస్తే 'స్వకార్యం. స్వామికార్యం' తీరినట్లవుతుందనే ఆలోచనకు వచ్చాడు. వాడిని కవ్వించి, కవ్వించి కడతేర్చాలనుకున్నాడు. వాడికోసం పురవాసులు పంపిన బండెడు ఆహారాన్ని తిని త్రేన్చుతూ, జబ్బలు చరుచుకుంటూ బకుడి ముందు నిలిచాడు. వాడిని కిందకు పడదోసి, రొమ్ముల మీదకు ఎక్కి నిలుచున్నాడు. 'నిన్ను తృప్తిపరచటానికి ఏకచక్ర పురంలోని ప్రజలకు శక్తి చాలదు. అసలు నీకు సంతృప్తే లేదు కదా ఎంత యిచ్చినా? నిన్ను మంచిచేసుకుందామని ఎంతగా వీళ్లు తమ చేతులు ముందుకు జాపినా, ఎంతగా తమ తలలు వంచినా నీవు కలిసి వచ్చేటట్లుగా ఉన్నావా? వాళ్లతో కలిసి జీవించటానికి సిద్ధంగా ఉన్నావా? ఎలా ఉంటావు? వారు నీతో సమానులుగా వ్యవహరిస్తేగా? నీవెక్కడ వారిని ఒకేసారి మింగిపోతావోనని నిన్ను తృప్తిపరుస్తున్నారాయె. దాడి చేయటం లేదు కదా అని సంతుష్టిపర్చాలనుకుంటున్నారాయె. సంఘర్షణకు సిద్ధపడటం లేదు కదా. అయినా ఎన్నాళ్లు వస్తాయి బళ్లతో అన్నాలు? మనుషులు మాత్రం ఎన్నాళ్లు వస్తారు? గ్రామంలో ఉన్న ప్రజలు ఏదో ఒకరోజున అంతం అయిపోతారు కదా? ఇక అప్పుడు ఎవర్ని అడుగుతావు? ఏమని అడుగుతావు? ఏమీ లేకపోతే అప్పుడు పస్తులు ఉంటావా? ఎప్పుడో పస్తులుండే బదులు ఇప్పుడే ఒకదారి చూసుకోవటం మంచిది కదా!"

"ఒక విషయం చెప్పు, ఎందుకు వాళ్లు వంతుల వారీగా వచ్చి నీకు బలికావటం? ఏమన్నా బాకీ ఉన్నారా వాళ్లు? నీకూ, వాళ్లకూ సంబంధమే లేదే! వాళ్లు మానవులు, నీవేమో రాక్షసుడివి. వాళ్లు లోకువ నీకు. అంతే కదా? ఎందుకని లోకువ? వాళ్లు బలహీనులు. పైగా అంతా ఒకటిగా లేరు. ఎవరికి వారే యమునా తీరే. ఇంకేముంది? నీకు అవకాశం దొరికింది. మీదబడి చంపుతానన్నావు. వాళ్లు దాసోహమన్నారు. రాయబారాలు పంపారు. అందరినీ ఒకసారే ఎందుకు?..వంతులువారీగా రోజు కొకరిని చంపుకొని తినుమన్నారు. బాగుందని ఒప్పుకున్నావు. నీదేంపోయింది? హాయిగా కూర్చుని విందులు కుడుస్తున్నావు. పోతే వాళ్లే పోతారు."


"ఇంతమంది ప్రాణాలు తీసుకుంటున్నారే కాని వాళ్లు ఒక విషయం ఆలోచించలేక పోయారు. తామేదో అహింసాయుతంగా, శాంతి మార్గాన పరిష్కారం కనిపెట్టామని చంకలు గొట్టుకుంటున్నారేగాని, కాలక్రమేణ గ్రామం గ్రామం యావత్తు గుటకాయ స్వాహా చేస్తాడే ఈ రాక్షసుడు అని గ్రహించలేకపోయారు ఆ పిరికి పెద్దమ్మలు. ఇంతమంది మూకుమ్మడిగా హతం కావటమయినా ఇష్టమే గాని, అందరి మరణానికి కారణభూతుడయిన ఒక్కడిని మట్టుపెడితే సమస్తమూ చక్కబడుతుందని ఊహించలేకపోయారు. ఇది వాళ్ల తప్పు."

"ఇదిగో వాళ్ల తప్పును నేను సరిదిద్దుతున్నాను. వారు అవలంబిస్తున్న సంతుష్టీకరణ విధానానికి స్వస్తి చెబుతున్నాను. నీ దుందుడుకు తనానికి శాశ్వతంగా గోరీ కడుతున్నాను" అని భీమసేనుడు అన్నాడు. బకుడు గొంతును కాలితో తొక్కివేశాడు. చేతులు విరిచి వేశాడు. పిడికిలి బిగించి రొమ్ముల్లో గట్టిగా నాలుగు పోట్లు పొడిచాడు. రక్తం కక్కుకొని పెడబొమ్మలు పెడుతూ వాడు చనిపోయాడు. బకుడి శవాన్ని లాక్కొని వచ్చి గ్రామానికి వెలుపల వేళ్లాడ తీశాడు భీమసేనుడు.

సంతుష్టీకరణ విధానాలవల్ల సమస్యలు పరిష్కారం కావని,సమస్యల పరిష్కారం మార్గం ఇదీ అని, మన పరంపర ఇదేనని ఏకచక్ర పురవాసులకు అప్పుడు అర్థమయింది .

**-వైశంపాయన, జాగృతి, 7.8.1982**

ఆధ్యాత్మికం





# విధాతసముడు పులస్త్యుడు

బ్రహ్మ మానస పుత్రులలో,నవ బ్రహ్మలలో, ఒకరు పులస్త్య మహర్షి. మొదటి మన్వంతరంలో ప్రజాపతిగా ఉద్భవించాడు. ఆయన ధర్మశాస్త్రవేత్త, పరమ సాత్వికుడు. ఆయన బ్రహ్మకు అన్నివిధాల సమంగా ఉండేవాడు. కర్దమ ప్రజాపతి తొమ్మిది మంది పుత్రికలలో ఒకరు, హవిర్భువును వివాహమాడాడు. వారికి ఆగస్త్యుడు జన్మించాడు. ఆయన కొంతకాలానికి దేహాన్ని వదలి పునర్జన్మలో సమస్త జీవరాశిలో జఠరాగ్ని రూపంలో ఉన్నట్లు శ్రీమద్భాగవతం చతుర్థస్కందం పేర్కొంటోంది. పులస్త్యుడు లోకహితం కోసం అత్యధిక కాలం తపస్సులో ఉన్నాడు. తృణబిందు అనే ముని ఆశ్రమం వద్ద తపస్సు చేసుకుంటుండగా, అక్కడికి వచ్చిన దేవతా యువతులు ఇద్దరు ఆటపాటలతో ఆయన తపస్సుకు భంగం కలిగించసాగారు. ఆగ్రహించిన ఆయన, వారిని శిక్షింపదలచి, తన కంట పడిన స్త్రీ కన్యత్వం కోల్పోయి, గర్భం దాలుస్తుందని శపించాడు. ఆ శాపం ఆయనకు ఆశ్రయం ఇచ్చిన తృణబిందు కుమార్తెకు పాపంగా పరిణమించింది. పులస్త్యుని శాప కారణం తెలియని ఆమె ఒకనాడు ఆయనకు ఎదురుగావచ్చి పరవశంతో చూసి, ఆ శాపం ప్రభావం పాలైంది. విషయాన్ని దివ్య దృష్టితో గ్రహించిన తృణబిందు, తన కూతురిని వివాహమాడ

# సంస్కృతి, సమైక్యత స్థాపకాచార్య ఆదిశంకరులు

48




శ్రీ శంకరాచార్యులు భారతదేశంలో అవత రించిన మహా పురుషులలో ఒకరు. ధర్మమూ, తత్త్వ జ్ఞానమూ– ఈ క్షేత్రాలలో వారి స్థానం చాలా ఉన్నతమైనది. వారు ప్రసాదించిన 'ప్రస్థానత్రయి' ధ్రువతారగా నిలిచి ఉంటుంది. ఆయన తరువాత కూడా ఎంతోమంది ఆచార్యులు జన్మించారు. వారిలో ఆయన మతం సరిదిద్దినవాళ్లూ, సంస్కరించిన వాళ్లూ ఉన్నారు. అయితే, ప్రతివారూ 'ప్రస్థానత్రయి'నే ఆశ్రయించారు. ప్రస్థాన త్రయిద్వారానే శంకరులు తమ మతాన్ని ప్రతిపాదించారు. వారి ఆత్మ మహనీయమైంది. భావాలు శాంతపూర్ణాలు. మస్తిష్కం దృఢం, బుద్ధి తీక్షణత అద్వితీయం. వారి ఆలోచనలు ఉదాత్తాలు. వారి తర్కం సూక్ష్మం, వారి తాత్త్విక దృష్టి సర్వగ్రాహి. ఎందులోనూ వారికి సాటిలేదు. తాత్త్విక గాంభీర్యంలోనూ, ధార్మిక భావుకతలోనూ బుద్ధభగవానుని కన్నా ఆయన రెండడుగులు ముందుకువేశారు. ఆయన జీవన ధర్మం సాహసంతోనూ, శక్తితోనూ నిండి ఉండేది. సమాజంలోని భిన్నభిన్న మతాల, భిన్నభిన్న తత్త్వాల, భిన్నభిన్న సంప్రదాయాల మూలభూతమైన ఏకత్వాన్ని తర్కశుద్ధం చేశారాయన. ఈ ఏకత్వాన్ని ఆకర్షవంతం చేసి, దానితో జాతీయ సమస్యలు నిష్పక్షపాతంగా పరిష్కరించారు. ప్రాచీన వాఙ్మయానికి టీకలు రాసి, దాని స్వరూప ప్రకటనం చేశారు దానితో, ఆనాటి ఊహలన్నిటిలోని ఏకత్వం తేటతెల్లమైంది. అభ్యుదయకరమైన సమాలోచనలకు సమాధానం లభించింది. వారి వ్యాఖ్యానాలు సరళమైనవి, సరసమైనవి, సుస్పష్టమైనవి. ఈ శ్రేష్ఠ గుణాల వల్లనే తత్త్వజ్ఞానులందరిలోనూ శిరోరత్నమయ్యారాయన.

భారతీయ జాతీయ జీవనంలో శ్రీకృష్ణ పరమాత్మ తరువాత జగద్గురువులు శ్రీశంకరా చార్యుల అవతారమే దేశంలోని మౌలికమైన ఏకత్వానికి వ్యావహారిక రూపం చేకూర్చింది. కృష్ణభగవానుడు భగవద్గీత ద్వారా భిన్నభిన్న విచార శాఖలలో ఏకత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడు. చాతురంతమైన ధర్మరాజు సామ్రాజ్యం ద్వారా జాతీయతను స్థాపించాడు. శంకరులు భారతీ ఐక్యతకోసం ధర్మరాజు వంటి రాజకీయ పురుషుణ్ణి తయారుచేయలేదు. కాని, జాతీయ జీవనంలోని ప్రతి ఒక్క క్షేత్రంలోనూ ఏకత్వం స్థాపించారు. ఆ ఏకత్వంలో పారం పర్యంగా సంస్కారం నిలుపుతూ వచ్చే వాళ్లని సృష్టించారు. దానితో సాంస్కృతిక జీవనంలోని ఏకత్వానికి శక్తి లభించింది. అందుచేత ఆనాటి దాకా భిన్నమై, ఆంతరికంగా ఉన్న భారతీయైక్య భావం సత్యంగా పరిణమించింది. అనేకత్వంలో ఏకత్వమన్న ప్రాచీన సిద్ధాంతానికి శంకరాచార్యులే ఆధ్యాత్మిక భౌతిక, నైతిక ధార్మిక, సాంఘిక, రాజనైతిక క్షేత్రాలలో అద్వైత సిద్ధాంతాన్ని, ప్రతిపాదించి వ్యవహారంలోకి తెచ్చారు. ఈ సిద్ధాంతమే మానవజాతికి శాంతి, కల్యాణాదులను ప్రతిపాదించటానికి కారణమైంది.

శంకరాచార్యుల సిద్ధాంతాలవల్లనూ, ప్రయత్నాలవల్లనే భారతదేశం ఒక వంక రూఢివాద కూపంలోనూ, మరొకవంక నాస్తిక వాదుల జడవాద కూపంలోనూ కూలిపోకుండా బతికిపోయింది. ఆయన ఏకత్వ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి, తిరిగి భారతదేశం ఉన్నతమైనది గానూ, వైభవశాలిగానూ అయ్యేటట్లుగా చేయటం కంటే ఆ మహాపురుషునికి మనం అర్పించగల శ్రద్ధాంజలి మరే ముంటుంది! ముప్పయి రెండు సంవత్సరాల వయస్సులోనే అంతటి మహాకార్యం సాధించారు శంకరాచార్యులు. అఖండమయిన ఆయన కర్మమయ జీవనంవల్ల మన జీవనంలో కూడా కర్మోత్సాహం కలగాలి. మన పురు షార్థమూ, నిశ్చయమూ, నిష్ఠ, త్యాగమూ బలంతో అద్వైత సిద్ధాంతాల ద్వారా ప్రపంచ మంతటా నిజమైన శాంతీ,సౌఖ్యమూ కలిగించాలి. ఆ మహనీయుణ్ణి నిజమైన జగద్గురు పీఠంపై మనం ప్రతిష్ఠించాలి. ఇదే ఆ మహా మహుని పుణ్యాత్మకు మనం చేయవలసిన నిజమైన పూజ.

**– పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ,**
**జాగృతి, 11.5.70**

వలసిందిగా పులస్త్యుని కోరి, కన్యాదానం చేశాడు. వారికి కుమారుడు (విశ్రవసువు) కలిగాడు. ఆతను గర్భస్థ శిశువుగానే తండ్రి వల్లెవేస్తున్న శ్రుతులు, వేదా లను ధారణ చేశాడు. కనుకనే 'విశ్రవసువు' అని పేరుపెట్టారు. తండ్రిలానే విద్యావంతుడు, తపశ్శక్తి కలిగినవాడు.

తన తండ్రుల (వశిష్ఠుని పుత్రులు) మరణానికి కారకులైన రాక్షస వంశీయుల నిర్మూలనకు పరా శరుడు యాగం తలపెట్టి అనేక మందిని అంత మొందించాడు. మిగిలిన వారినైనా కాపాడు కునేందుకు పులస్త్యుడు, వశిష్ఠుని ద్వారా పరాశరుడి యాగాన్ని నివారించాడు. ప్రతిగా, 'సృష్టి ఆవిర్భావం నుంచి అప్పటి వరకు చోటు చేసుకున్న పరిణామా లను తెలుసుకునే శక్తి, సమస్త శాస్త్రాలు కరతలాల మలకం కావడం, బ్రహ్మ నుంచి పుట్టిన వేదవిజ్ఞానం అందిపుచ్చుకునే అవకాశాలను పరాశరుడికి అనుగ్రహించాడు.

పులస్త్యుడు రాసిన గ్రంథానికి 'పులస్త్యస్మృతి' అని పేరు. జ్ఞానం, కర్మలతోనే మానవ జీవితం పరిపూర్ణమవుతుందని అందులో ప్రతిపాదించాడు. పక్షి ఒంటి రెక్కతో ఎగురలేనట్టే, జ్ఞానకర్మలలో ఏది లోపించినా జీవి మోక్షం పొందలేడని పేర్కొన్నాడు. కురువృద్ధుడు భీష్మునికి అనేక ధర్మాంశాలను వివ రించాడని, వాటిని ఆచరించడం వల్ల తీర్థ యాత్రల ఫలితం కలుగుతుందని బోధించాడని పురాణ కథనం. 'సత్యవచనం, ఉపకారమే తప్ప ప్రతిఫలాన్ని ఆశించక పోవడం,సత్కార్యాలు, ఇంద్రియాలను జయించడం,మితాహారం,నిత్య సంతోషం వంటివి వాటితో తీర్థయాత్రవల్ల కలిగే ఫలితం సిద్ధిస్తుంది. పుష్కరతీర్థంలో స్నానమాచరించడం వల్ల బ్రహ్మలోక ప్రాప్తి కలుగుతుంది' అని వివరించాడు.

**– రామచంద్ర రామానుజ**

## వివేకానంద సూక్తిశతి

**There is no sin in you, there is no misery in you. You are the reservoir of omnipotent power. Arise, Awake and manifest the Divinity within!**




పాపమింతలేని భవ్యమూర్తులు మీరు
దీపగుణములేని ధీరమతులు
పిరికితనము వీడి భేరి మ్రోగించండి
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్

# తూర్పు పడమర



4

నా మాటలకు సమీర మౌనం దాల్చింది... కొద్దిసేపటికి ఆమె లేచి సముద్ర కెరటాల వైపు వెళ్లింది. నేను కూడా ఆమె వెనకాలే వెళ్లాను.

సముద్ర తరంగాలు తెల్లటి నురగతో ఎగిరెగిరి పడుతూ తీరానికి తాకి మళ్లీ వెనక్కి వెళ్లిపోతున్నాయి. తీరాన్ని తాకగానే వాటి ఆవేశం తగ్గిపోవడం నాకాశ్చర్యం కలిగించింది. ఆ కెరటాలు సమీర పాదాలను ముద్దాడుతున్నప్పుడు ఆమె ముఖంలో ఆనందాన్ని గమనించాను...

"ఏమిటి సముద్రమంటే అంత ఇష్టమా?" అనీ అడిగాను...


"బాగా ఇష్టం... ఎన్నోసార్లు సముద్రాన్ని చూడాలనుకున్నా కుదరలేదు. ఇప్పుడు ఇక్కడే చదువుతున్నాను కదా... అందుకే ప్రతీవారం వస్తుంటాను.." అంది...

"ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న కెరటాలను చూస్తే నీకేం అనిపిస్తోంది?" అన్నాను గట్టిగా...

"నాకు నీలా అన్నీ తెలియవు బాబు! నీలా నేను పుస్తకాలను, సాహిత్యాన్ని చదవలేదు. వాటిని చదవమనీ మొన్ననే కదా లెక్చరిచ్చావు" అంది కుర్తా తడవకుండా చేతులతో ఎత్తి పట్టుకుంటూ...

"కెరటానికి ఆరాటం తీరం చేరాలనీ;
తీరానికి ఉబలాటం ఆ కెరటం కావాలనీ"

అనీ ఒక కవి రాశాడు. ఇది జీవితసత్యం. ప్రతీవాడూ ఇతరులతో తనను పోల్చుకొని చూసుకుంటాడు. తనలా కాకుండా ఇతరుల్లా ఉండాలన్న ఆరాటమే విచిత్రం. కెరటం తీరం చేరగానే అంతే వేగంతో వెనక్కి వెళ్లిపోతుంది.తీరం ఎంత ప్రయత్నించినా కెరటం కాలేదు. అది ఎల్లప్పుడు కెరటం కోసం ఎదురుచూడక తప్పదు. ఇదే జీవనవేదం అనీ ఇంటర్లో మన తెలుగు లెక్చరర్ శర్మ గారు చెప్పారు. చేతులతో ... నీకు గుర్తుండే ఉంటుంది... అయిన కెరటాలు ఎంత ఉధృతంగా తీరాన్ని తాకినా దాని అంతర్ముఖ ప్రయాణం మాత్రం సముద్రంలోనికే... మన జీవన ప్రస్థానంలో ఎక్కడికెక్కడికో వెళ్లిన మన గమ్యం మాత్రం మన ఊరు, మన తల్లితండ్రులే అన్న సత్యాన్ని కెరటాలు చెబుతాయి. దూరంగా చూడు...అక్కడ సముద్రం, ఆకాశం కలిసినట్లు కనిపిస్తున్నాయి కానీ అది నిజం కాదు...భ్రాంతి.. మన జీవితం కూడా అంతే.. జీవితం ఆనందమయం అనుకుంటాం కానీ అది కూడా భ్రాంతే... కలిమి లేములు, కష్టసుఖాలు.. కావడి కుండలు... అవి వస్తూ పోతుంటాయి. దూరంగా పడమర వైపు చూస్తుంటే సప్తవర్ణ మిశ్రమంలా కనిపిస్తోంది. మన జీవితం కూడా అంతే... కానీ అదీ క్షణికం... తరువాత చీకటి, ఆ తరువాత వెలుగు ... ఇది చక్రభ్రమణం లాంటిది"



గన్నవరపు నరసింహమూర్తి

సమీర నా మాటలు ఆశ్చర్యంతో వింటూ చాలా సేపు మౌనంగా ఉండి పోయింది.

కొద్దిసేపటికి చీకట్లు ముసురుకోవడంతో ఇద్దరం బయలుదేరాము. ఇద్దరి మధ్యా మౌనం.

'ఏం ... మౌనంగా ఉన్నావు..." అని అడిగాను...

''నువ్వు చెప్పిన మాటలు గురించి ఆలోచిస్తున్నాను. జీవితం గురించి చాలా బాగా చెప్పావు. అవి నన్ను బాగా కదిలించాయి. నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. నువ్వు చెప్పింది అక్షరాలా నిజం. ఇవాళ నీతో ఇక్కడికి రావడం వల్ల చాలా మంచి విషయాలు తెలుసుకున్నాను" అంది సమీర. అరగంట తరువాత సమీరను హాస్టల్లో దించి నేను మా రూముకి వెళ్ళిపోయాను.

ఆ మర్నాడు నేను కేంటీన్లో ఉండగా సమీర వచ్చింది.

"వంశీ! నేను అర్జంట్గా లాప్టాప్ కొనాలి. తరువాత ఇనిస్టిట్యూట్లో జాయినవ్వాలి... సాయంత్రం ఓ సారి వస్తావా?" అడిగింది.

"వస్తాను.. కానీ ఏ కంపెనీది మంచిదో మీవాళ్లను కనుక్కున్నావా? అయినా ఈ విషయంలో నాకన్నా మీ ఫ్రెండ్స్ నెవర్నైనా తీసికెళితే మంచిదేమో ఆలోచించావా?" అని చెప్పాను..

ఇంతలో వెయిటర్ వస్తే కాఫీలు తెమ్మని చెప్పాను.

''వాళ్లు ఎవరూ రారు... మొన్నట్నుంచీ పిలుస్తుంటే ఎవ్వరూ రావటం లేదు...– ఏం నీకు తెలీదా? నువ్వు కొనుక్కోలేదా?"

"నాది వేరు.. నీది కంప్యూటర్స్ బ్రాంచ్ ... బోలెడు లాంగ్వేజెస్, డిజైన్స్... ఇలా ఎన్నో అవసరం ఉంటుంది... మీరు 24 గంటలూ దానిమీదే పనిచేయవలసి ఉంటుంది. అందుకే అలా అన్నాను. సర్లే అవన్నీ మా సినియర్ని కనుక్కుంటాను. సాయంత్రం వెళదాం" ఆమెతో చెప్పాను... ఈ లోగా కాఫీలు వచ్చాయి...



సమీరకు కాఫీ అంటే బాగా ఇష్టం. అందుకే ఆర్డరిచ్చాను.. ఆమె తాగుతుంటే నేను ఆలోచిస్తూ కూర్చున్నాను. ఆ సాయంత్రం ఇద్దరం షాపింగుకి వెళ్లి లాప్ టాప్ కొన్నాము.. సమీర కంప్యూటర్ ఇనిస్టిట్యూట్లో చేరింది...

ఆ తరువాత మా ప్రథమ సంవత్సరం చదువులు పరుగందు కున్నాయి. ప్రతీవారం నేను, సమీర బీచ్కి

వెళ్లి కాసేపు కూర్చొని వచ్చేవాళ్లం. ఆ తరువాత ఎవరి చదువులు వారివే.. అప్పుడప్పుడు ఇద్దరం గ్రంథాలయంలో కలిసే వాళ్లం. సమీర వాళ్ల నాన్న... అంటే అదే మా మేన మామ నెలకోసారి వచ్చి కూతుర్ని చూసి పోతుండేవాడు. అప్పుడు సమీర నా దగ్గరకు రావడం గానీ, మాట్లాడటం గానీ చేసేది కాదు. వచ్చినప్పుడు మా మావ నాతో మాట్లాడొద్దనీ చెబుతున్నాడని సమీర చెప్పింది...

ఇంతలో కార్తీకం వచ్చింది. అందరూ బ్రాంచ్లవారీగా పికినిక్లకు వెళుతునారు. ఎక్కువగా యారాడ కొండలు, భీమిలి, అరకు లోయ వెళుతునారు. ముఖ్యంగా బొర్రాదాకా ట్రైన్లో వెళ్ళి అక్కణ్ణంచీ అరకు వెళ్ళటం...

ఓరోజు సమీర కాంటీన్ దగ్గర కలిసి పిక్‌నిక్కి వెళదామా అని అడిగింది. తను వాళ్ళ క్లాసు వాళ్ళతో వెళ్లలేదనీ, అంతమందితో తనకి వెళ్లడం ఇష్టం లేదని చెప్పింది.

"పిక్నిక్‌కు ఎవరు వస్తారు" అడిగాను.

"మాధురి వస్తానంది.. మధు , శ్రీరామ్ కూడా అడిగితే రావచ్చు. మనం ఐదుగురం కలిసి వెళదాం" అనీ చెప్పింది. మాధురి కూడా హై స్కూల్లో మాతో కలసి చదువుకుంది. ఆమెది మావూరికి దగ్గర్లోని ఓ పల్లె. ఆమె ఇప్పుడు ఇంజినీరింగు చదువుతోంది. కాకపోతే వేరే కాలేజి;

ఆదివారం మేమంతా విశాఖ నుంచి కిరండల్ పాసింజర్ రైల్లో బయలుదేరాము. అది విస్టాడోమ్ కోచ్... అంటే చుట్టూ గాజు అద్దాలుంటాయి. అందుల్లోంచి పరిసరాలను బాగా చూడవచ్చు.



విశాఖపట్నం తరువాత కొత్తవలస. అక్కడ నుంచి కిరండల్ వెళ్లే మార్గం విడిపోతుంది. ఈ రైల్వే లైన్ 1967లో ప్రారంభమైంది. కిరండల్ దగ్గర బైలడిల్లా ఖనిజాన్ని విశాఖపట్నం పోర్టుకి తీసుకు వచ్చేందుకు ఈ మార్గాన్ని వేశారు. ఇందులో ఎస్. కోట తరువాత బొడ్డవర అనే స్టేషన్ వస్తుంది. అక్కడ నుంచి అరకు దాకా సుమారు 70 కిలోమీటర్లు కొండ మార్గం. దీన్ని అనంతగిరి ఘాట్ అంటారు.. ఈ స్టేషన్ల మధ్య 34 టన్నెల్స్ ఉన్నాయి.

గంట తరువాత ఘాట్ ప్రాంతం ప్రారంభమైంది. బొడ్డవర స్టేషన్ దాటగానే మొదటి టన్నెల్ వచ్చింది. ఆ టన్నెల్ ముందు కొండ మీద నుంచి పారే జలపాతం హోరుమని శబ్దం చేస్తూ కనిపించింది.

సొరంగాల్లో రైలు ప్రయాణిస్తుంటే సమీర, మాధురి, మధు, శ్రీరామ్ అందరూ ఆనందంతో చప్పట్లు కొట్టసాగేరు. ట్రైన్ టన్నెల్లో ప్రవేశించగానే చీకటి... కొద్దిసేపటి తరువాత మళ్లీ వెలుగు. ఆ చీకట్లో జనాల గోల. రైలు మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా తన గమ్యం వైపు సాగిపోతోంది. బొడ్డవర తరువాత శివలింగపురం స్టేషన్, ఆ తరువాత టైడా స్టేషన్...

నేను సమీరకు టైడా స్టేషన్ని చూపించి "మనం బొర్రాలోదిగి గుహలు చూసిన తరువాత ఇక్కడికి వస్తాము. ఇక్కడ జంగిల్ బెల్స్ అనీ ఎకో పార్కు ఉంది" అనీ చెప్పాను. టైడా స్టేషన్‌కు ముందు పదమూడవ నెంబరు టన్నెల్ ఆ పక్క నుంచి అరకు వెళ్లే రోడ్డు మార్గం. టైడా తరువాత చిమిడిపల్లి. దాని తరువాత బొర్రాస్టేషన్. చిమిడిపల్లి, బొర్రా స్టేషన్ల మధ్య కొప్పువలస అనే వంతెన వస్తుంది. ఆ వంతెన రెండు టన్నెళ్ల మధ్య ఉంటుంది. ఆ వంతెన పక్కనే ఎత్తైన కొండ. అక్కడ నుంచి కిందకు ఉరికే జలపాతం...

నేను మా వాళ్లకి ముందుగా చెప్పడంవల్ల అందరూ ఆ కొప్పువలస వంతెనని, జలపాతాన్ని చాలా దగ్గరగా చూసారు. రైల్లోంచి వెళ్తుంటే ఆ జలపాతం తుంపరలు మన మీద పడతాయి.

ఉదయం 11 గంటలకు బొర్రా స్టేషన్ చేరుకున్నాము. అదొక కొండల మధ్య ఉండే స్టేషన్. అక్కడికి 5 కిలోమీటర్ల దూరంలో ప్రసిద్ధి చెందిన బొర్రా గుహలున్నాయి కాబట్టి ప్రయాణికుల్లో సగం మంది అక్కడే దిగిపోతారు. అక్కడ నుంచి జీపుల్లో గుహలకు వెళ్లాలి.

ఆ రోజు సమీర, మాధురి ఇద్దరూ ఆకర్షణీయమైన దుస్తుల్లో మెరిసిపోతూ కనిపించసాగారు. ముఖ్యంగా సమీం,ఆకుపచ్చని డ్రెస్ ఆమెకి మరింత అందాన్నిస్తోంది. మేమంతా స్టేషన్లో టీ తాగి జీపులో గుహల దగ్గరకు బయలుదేరాము.


**(సశేషం)**

వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులపై జరిగిన దాడి సంఘటన తెలంగాణలోనే కాదు.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సంఘటన తర్వాత తీవ్రస్థాయిలో ప్రకంపనలు చెలరేగాయి. అన్ని రాజకీయ పార్టీలు క్రియాశీలమయ్యాఇ. తెలంగాణ ప్రభుత్వం తీరుపై విమర్శల వర్షం కురిపించాయి. అదే సమయంలో అధికారుల నిఘా వైఫల్యంపైనా పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే, ఆ పరిణామం తర్వాత తెలంగాణ సర్కారు కాస్త వెనక్కి తగ్గినట్లు సంకేతాలు ఇచ్చింది. అక్కడ ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్లు పలువురు మంత్రులు కూడా ప్రకటించారు. తనను కలిసిన వామపక్షాల ప్రతినిధులకు కూడా అప్పుడే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. దీంతో, లగచర్లలో ప్రతిపాదిత ఫార్మాసిటీ రద్దయినట్లేనని, ఇక భూ సేకరణ నిలిచిపోతుందని స్థానికులు అనుకున్నారు. స్థానికులే కాదు. రాజకీయ పార్టీలు, పలు సంఘాలు కూడా అదే భావనతో ఉన్నాయి.




# ఫార్మాసిటీకి తూచ్.

అందరూ అనుకున్నట్లుగానే.. హైదరాబాద్ శివారుల్లోని వికారాబాద్ జిల్లా లగచర్ల ప్రాంతంలో ఫార్మాసిటీ క్లస్లర్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, మరుసటిరోజే మరో బాంబు పేల్చింది. 24 గంటల్లోనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతిపాదిత ఫార్మాసిటీ స్థానంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నేరుగా నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో, మరోసారి ఈ అంశంపై చర్చ మొదలయ్యింది. అక్కడ భూ సేకరణ మాత్రం యధాతథంగానే కొనసాగనుంది. నిన్నమొన్నటిదాకా ఫార్మాసిటీ పేరుతో సాగించడానికి జరిగిన భూసేకరణ ప్రయత్నాలు.. ఇప్పుడు పారిశ్రామిక కారిడార్ పేరుతో జరగనున్నాయి. అంటే.. పేరు మారినా రైతులు, స్థానికుల భూములు మాత్రం పరిశ్రమలకు ఇవ్వాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంది. మరోవైపు.. ఇదే అంశంపై చోటుచేసుకున్న అధికారులపై దాడి వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ యుద్ధానికి దారితీసింది. ఇప్పుడు తాజా నోటిఫికేషన్ మరోసారి విపక్షాల నుంచి విమర్శలకు కారణమయ్యింది.




లగచర్ల ప్రాంతంలో ప్రస్తుతం గంభీర వాతావరణం నెలకొంది. అధికారులపై దాడి సంఘటన తర్వాత ఆయా గ్రామాల్లో కొద్దిరోజుల పాటు పోలీస్ పికెటింగ్ కొనసాగింది. ఆ సంఘటనకు సంబంధించి పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అధికారులపై దాడి కేసులో పోలీసులు అభియోగాలు మోపి అరెస్టు అయిన వాళ్లంతా ఇప్పుడు జైళ్లలో ఉన్నారు. అయితే, ఇదే సమయంలో ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ జారీ చేయడంతో మరోసారి స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఆ ప్రాంతంలో ఫార్మా కంపెనీయా.. పారిశ్రామిక కారిడారా.. అనేది ఏది వచ్చినా భూ సేకరణ మాత్రం జరిగి తీరుతుందన్న సంకేతాలను ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పటికే భూ సేకరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా చోటు చేసుకున్న ఉద్రిక్త పరిస్థితులతో ఆ ప్రాంతమంతా నివురుగప్పిన నిప్పులా మారింది. బయటకు రావడానికి కూడా జనం భయపడుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ విపక్షాలకు ఆయుధంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే





# ...'కారిడార్'కు సై!!

బీఆర్ఎస్ విమర్శలు మొదలుపెట్టింది. బీజేపీ కూడా విమర్శల వర్షం కురిపించేందుకు సిద్ధమవుతోంది.

రాష్ట్ర రాజధాని నగరానికి కూతవేటు దూరంలోని లగచర్ల ప్రాంతంలో ప్రస్తుతం ఏర్పాటు చేయబోయేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడం, ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీచేయడంతో రైతులు, ప్రజల్లో ఆందోళన మరింత ఎక్కువైందని చెప్పుకుంటున్నారు. లగచర్ల ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గుతుందని అందరూ భావించారు. కానీ, ఫార్మాసిటీని రద్దు చేసినట్లే చేసి.. ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో అవే భూములు సేకరించాలన్న నిర్ణయం స్థానికులకే కాదు.. విపక్షాలకు కూడా జీర్ణించడం లేదు. మరోవైపు.. పేరు మార్చి ఇండస్ట్రియల్ కారిడార్ అని పేర్కొంటున్నా.. అందులో కూడా ఫార్మా కంపెనీలు ఏర్పాటయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో రైతుల మెడపై ఇంకా కత్తి వేలాడుతూనే ఉందని వాదించేవాళ్లు కూడా ఉన్నారు.

వికారాబాద్ జిల్లా లగచర్ల ప్రాంతంలో సుమారు 1100 ఎకరాల్లో ఫార్మా విలేజ్ ఏర్పాటుకు ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. ఆ ప్రక్రియను వ్యతిరేకిస్తూ.. రైతులు ప్రతిఘటిస్తున్న సమయంలోనే.. రాజకీయ జోక్యం కారణంగా దాడులకు దారితీసింది. ఫార్మా పరిశ్రమ అయినా, మరే ఇతర పరిశ్రమ అయినా రైతుల నుంచి భూసేకరణ చేయక తప్పని పరిస్థితి. అయితే, మొదటి నుంచీ స్థానికులు రెండు కారణాలతో ఆ ప్రాంతంలో భూ సేకరణను వ్యతిరేకిస్తున్నారు. ఒకటేమో పచ్చని పంట పొలాల్లోకి పరిశ్రమలు వచ్చి తిష్టవేసుకుంటాయన్నదైతే, రెండో కారణం.. ఫార్మా కంపెనీలతో వెలువడే కాలుష్యం, వృథా జలాలు, ప్రమాద కరమైన వ్యర్థాలు పరిసర ప్రాంతాలను కూడా నివాసయోగ్యం కాకుండా చేస్తాయన్నది. దీనిపైనే మొదటి నుంచీ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. లగచర్లలో జరిగిన సంఘటన కూడా భూసేకరణకు వ్యతిరేకంగానే. ఇప్పుడు ఫార్మాసిటీ పేరు మార్చి ఇండస్ట్రియల్ కారిడార్ అని చెప్పినా భూములు సేకరించాల్సిందే. అయితే, తమ భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని విపక్షాలు ముఖ్యంగా బీఆర్ఎస్ వాదిస్తోంది.

ఫార్మాసిటీ పేరును ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్‌గా మార్చేసింది. అయితే, ఇండస్ట్రియల్ కారిడార్‌లోనూ ఫార్మా పరిశ్రమలకు చోటు దక్కుతుంది. మిగతా పరిశ్రమలతో పాటు.. ఫార్మా కంపెనీలు కూడా సమానంగా అక్కడ పరిశ్రమలను ఏర్పాటు చేస్తాయి. ప్రభుత్వం ఒకవేళ అక్కడ గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తే మాత్రం ఫార్మా సహా కాలుష్య కారక పరిశ్రమలకు చోటుండదు.

వాస్తవానికి లగచర్ల మాత్రమే కాదు.. ఏ ప్రాంతంలో అయినా ఫార్మా కంపెనీలు వస్తున్నాయంటేనే స్థానికుల్లో భయం మొదలవుతుంది. వాళ్లూ వీళ్లన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరినుంచీ దీనిపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఎందుకంటే ఫార్మా కంపెనీల వల్ల భూగర్భ జలాలు తీవ్రంగా కలుషితం అవుతాయి. జీడిమెట్ల, బలానగర్ తదితర ప్రాంతాల్లోని ఫార్మా కంపెనీలు రాత్రివేళల్లో వ్యర్థజలాలను సమీపంలోని నాలాలు, నిర్జన ప్రాంతాల్లో వదిలి పెడుతున్న సంఘటనలు తరచూ వింటూనే ఉంటాం. ఈ క్రమంలోనే లగచర్ల ప్రాంతంలో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ కారిడార్ పరిస్థితి ఏంటన్నదానిపై చర్చ మొదలయ్యింది.

అయితే, కొత్తగా ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ముఖ్యంగా టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. కంపెనీల ఏర్పాటుతో గ్రామస్థులు, యువకులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందంటున్నారు. అయితే, ఇప్పటికే ఫార్మా కంపెనీల ఏర్పాటును వ్యతిరేకించిన లగచర్ల, హకీంపేట్ , పోలేపల్లి గ్రామస్థులు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అయినా.. ఓకే చెబుతారా లేక మళ్లీ పోరాటానికి సై అంటారా అనే విషయం తేలాల్సి ఉంది.

మరోవైపు.. లగచర్ల ప్రాంతంలో సీలింగ్ భూములు ఉన్నాయని, ఇండస్ట్రియల్ కారిడార్ కోసం అవసరమైతే ప్రభుత్వం వాటిని ఉపయోగించుకోవాలని వామపక్షాల నేతలు సూచిస్తున్నారు. ఇక్కడి సీలింగ్ భూముల్లో చాలా వాటిని క్రమబద్ధీకరించగా, మరికొన్నింటిపై కేసులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీలింగ్ భూముల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కష్టమని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇంకోవైపు.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు, జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం భూ సేకరణ ఇవాళ కాకపోతే రేపైనా తప్పదు. అయితే.. ఈ భూసేకరణకు వ్యతిరేకంగా ఒకవేళ న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలైతే మాత్రం అవి తేలేందుకు చాలా సమయం పడుతుంది. ఇప్పటికే రీజినల్ రింగ్‌రోడ్డు సహా, గతంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములు.. అంతెందుకు..? హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి కూడా కోర్టుల్లో ఉన్న కేసుల విషయంలో సంవత్సరాల తరబడి వేచిచూడాల్సి వచ్చింది. అవుటర్ రింగ్‌రోడ్డు అయితే, మొత్తం పూర్తయినా.. కండ్లకోయ ప్రాంతంలో ఏకంగా అవుటర్ రింగ్‌రోడ్డును దారి మళ్లించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో, తెలంగాణ ప్రభుత్వం ఫార్మాసిటీ స్థానంలో మార్చేసిన ఇండస్ట్రియల్ కారిడార్ వ్యవహారం మరికొన్నాళ్లు హాట్ టాపిక్‌గానే ఉండే అవకాశం కనిపిస్తోంది.

**సుజాత గోపగోని,**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**




**రాష్ట్రంలో కాకినాడ యాంకరేజి పోర్టు ద్వారా రూ.వేల కోట్ల విలువైన రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయం సంచలనమైంది. గత అయిదేళ్లుగా ఈ రేవు వేదికగా సాగుతున్న బియ్యం అక్రమ ఎగుమతులపై విమర్శలు చేస్తున్న కూటమి పక్షాలు అధికారంలోకి రాగానే దీనిపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు అయిదు నెలలుగా కాకినాడ రేవు వ్యవహారంపై నిఘా పెట్టారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలసి నవంబర్ 29న ఈ పోర్టులో తనిఖీలు నిర్వహించారు.**

సముద్రంలో ఉన్న స్టెల్లా ఎల్ పనామా షిప్ వద్దకు ప్రత్యేక బోటులో వెళ్లి తనిఖీలు చేపట్టారు. అప్పటికి రెండు రోజుల క్రితం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఇదే షిప్‌లో తనిఖీలు చేసి పట్టుకున్న 640 టన్నుల బియ్యాన్ని పరిశీలించారు. 'నౌకలోని 38 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎవరు సరఫరా చేశారు? ఇంత భారీగా బియ్యం రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారు? ప్రతిసారి ప్రజా ప్రతినిధులు, నాయకులు వస్తేగానీ అక్రమ రవాణాను ఆపలేరా?' అని రేవు, పౌర సరఫరాల శాఖ, పోలీసు, రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు ఉంటాయని, రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. షిప్‌ను సీజ్ చేసి, దీని వెనుక ఎవరున్నారో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

తీర ప్రాంతంలో అక్రమ రవాణా విషయంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందితే అది దేశ భద్రతకే భంగం కలిగిస్తుందని పవన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లే, భవిష్యత్తులో పేలుడు, మత్తు పదార్థాలు దిగుమతి అయ్యే అవకాశమూ లేకపోలేదన్నారు.

పేదలకు ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిపోతోంది. ఒకరకంగా చెప్పాలంటే రేషన్‌బియ్యం ఎగుమతి మాఫియాకు ఈ పోర్టు కేరాఫ్‌గా మారిపోయింది. ప్రతి నెల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఇచ్చే రేషన్ బియ్యం కాకినాడకు చేరి అక్కడి నుంచి ఆకర్షణీయమైన పేర్లు, ప్యాకింగ్‌తో విదేశాలకు తరలిపోతోంది. దీని వెనుక పెద్ద మాఫియానే ఉంది. కాకినాడలోనే పాతుకుపోయిన ఈ మాఫియా బియ్యాన్ని కొనుగోలు చేసి, ఇక్కడకు తరలించేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ బియ్యాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తమ మిల్లుల్లో పాలిష్ చేసి, ఆకర్షణీయమైన సంచుల్లో ప్యాక్‌చేసి పోర్టు ద్వారా ఆఫ్రికా దేశాలకు తరలించేస్తున్నారు. కొన్నేళ్లుగా సాగుతున్న ఈ వ్యవహారం.. గత వైసీపీ హయాంలో మరింత పెరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎంత అడ్డుకట్టవేద్దామన్నా అదుపులోకి రానంత స్థాయికి ఎదిగిపోయింది. ఆ అయిదేళ్లలో కొందరు ప్రభుత్వ పెద్దల సహకారంతో తరలిపోయిన బియ్యం విలువ సుమారు రూ.50 వేల కోట్లకు పైనేనని అంచనా. కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలకనేత కుటుంబం చేతిలోని రైస్ మిల్లులు, పౌరసరఫరాలశాఖ అధికారుల సహకారంతో ఈ వ్యవహారాన్ని చక్కబెట్టిందని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడా తనిఖీలు, దాడులు లేకుండా అధికారులను మామూళ్ల మత్తులో ముంచి గ్రీన్ ఛానల్ పేరుతో బియ్యాన్ని దేశాలు దాటించేశారు.

**వైసీపీ అభయంతో!**

వైసీపీ అండదండలున్న 16 కంపెనీల వ్యాపారులు రేషన్ బియ్యాన్ని అనేక ప్రాంతాల నుంచి కిలో రూ.10 లకు కొనుగోలుచేసి కాకినాడకు తరలిస్తున్నారు. కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బియ్యాన్ని కిలో రూ.5 కొని, పాలిష్ చేసి కిలో రూ.70 చొప్పున విదేశాలకు ఎగుమతి చేశారు. అనేక జిల్లాల్లో పేదలకు రాష్ట్రప్రభుత్వం పౌష్టికాహారం కింద పంపిణీ చేసిన పోర్టిఫైడ్ బియ్యాన్ని సైతం పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసింది. ఇలా రూ.కోట్లకు కోట్లు సంపాదించారు. రేషన్ బియ్యం విదేశాలకు తరలిపోతున్నట్లు తెలిసినా సదరు కీలకనేతకు ఎదురుచెప్పే ధైర్యం చేయలేక వ్యవస్థలు నిస్సహాయంగా మారాయి. పైగా ఆ నేత అప్పటి ప్రభుత్వాధినేతకు అత్యంత సన్నిహితుడు కావడం, వైసీపీ నడిపే దినపత్రిక, ఛానల్‌కు పెట్టుబడులు సమకూర్చడంతో రేషన్ బియ్యం ఎన్ని రూపాలు మారినా అడ్డుకునే వారే లేకపోయారు.

**ఒక్కసారిగా రెట్టింపు**

వైసీపీ అధికారంలోకి రాకముందు కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి మాత్రమే విదేశాలకు బియ్యం ఎగుమతి అయ్యేవి. ఈ రేవు నుంచి 2014–2019 మధ్య ఏడాదికి 16 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి కాగా,అందులో రేషన్ బియ్యం తక్కువ పరిమాణంలో ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యం ఎగుమతులు రెట్టింపు కావడంతో పాటు ప్రభుత్వ పెద్దల పరోక్ష సహకారంతో రేషన్ మాఫియా నెట్‌వర్క్ విస్తరించింది. ఫలితంగా కాకినాడ గోదాముల్లోకి నిత్యం వేల లారీల్లో రేషన్ బియ్యం రహస్యంగా చేరేవి.వీటిపై తనిఖీలు లేకుండా అప్పటి పౌరసరఫరాల కార్పొరేషన్ బాధ్యులు సహకరించారు. ఈ విభాగం కూడా సదరు కాకినాడ కీలకనేత తండ్రి చేతుల్లో ఉండేది. అటు రాష్ట్ర మిల్లర్ల సంఘం కూడా సోదరుడి చేతులోనే ఉంది.

**5 నుంచి 14 దేశాలకు**

వైసీపీ అధికారంలోకి రాకముందు కాకినాడ పోర్టు ద్వారా 5 దేశాలకు బియ్యం ఎగుమతి కాగా, 2019 తర్వాత ఎగుమతుల దేశాల సంఖ్య 14 కు పెరిగింది. పశ్చిమ ఆఫ్రికా దేశాలు, ఇండోనేషియా, చైనాకు పెద్ద పరిమాణంలో ఎగుమతయ్యాయి. ఆఫ్రికా దేశాలకు బియ్యం వెళ్లిన తర్వాత అక్కడ బిల్లులు వేగంగా రావడం లేదని భావించిన 'కీలకనేత' ఏకంగా ఆయా దేశాల్లో గోదాములు నిర్మించారట.

కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి మాత్రమే జరిగే బియ్యం ఎగుమతులకు ఎక్కువ సమయం పడుతుంది. డ్రెడ్జింగ్ సదుపాయం లేకపోవడంతో నౌకలు పోర్టు బెర్త్ వద్దకు రావు. అవి 9 నాటికల్ మైళ్ల దూరంలో ఆగిపోతాయి. అక్కడకు బార్జిల్లో బియ్యం బస్తాలను తీసుకువెళ్లి నౌకలోకి ఎక్కిస్తారు. ఇలా ఎక్కువ సమయం పట్టడంతో ఆ నేత చక్రం తిప్పి పక్కనే ఉన్న ప్రైవేటు పోర్టు, డీప్‌వాటర్ పోర్టు నుంచి ఎగుమతులకు అనుమతుల కోసం నాటి ప్రభుత్వాధినేతను ఒప్పించారు. అలా డీప్‌వాటర్ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులకు ప్రభుత్వం 2021లో అనుమతులు ఇచ్చింది.

**చెక్‌పోస్టులకు అవినీతి చెదలు...**

పోర్టుకు వెళ్లే దారిలో బొంబాయి కాటా, శక్తిగ్యాస్ సెంటర్ వద్ద ప్రభుత్వం ఆగస్టులో రెండు సమీకృత చెక్‌పోస్టులను ఏర్పాటుచేసింది. ఇందులో రెవెన్యూ, పౌరసరఫరాలశాఖ, పోర్టు, పోలీసు తదితర




# ...్యం 'పరాయి'ల పాలు

విభాగాలతో కూడిన సిబ్బందిని నియమించి రోజుకు మూడు షిఫ్టుల్లో దాదాపు 1,100 లారీలను తనిఖీలు చేసేవారు. బియ్యం లోడుతో వెళ్లే ప్రతి లారీ నుంచి బియ్యం శాంపిళ్లను తీసుకుని రేషన్‌బియ్యం ఎగుమతి అవుతున్నాయా? అనేది తనిఖీ చేసేవారు. అయితే ఈ చెక్‌పోస్టులవల్ల బియ్యం అక్కడికక్కడ ప్రత్యేక రసాయనం ద్వారా ఎగుమతుల్లో ఆలస్యమవుతోందంటూ వ్యాపారులతో ఆందోళన చేయించారు. దీంతో అప్పటి నుంచీ అవి నామమాత్రంగా తయారయ్యాయి. రాత్రివేళల్లో తనిఖీలను నిలిపివేయించారు. అలా అక్రమార్కులకు కలిసి వచ్చి, వందలాది లారీలు అర్ధరాత్రి వేళ గుట్టుగా పోర్టులోకి వెళ్లిపోతున్నాయి. చెక్‌పోస్టులు ఏర్పాటైన కొత్తలో ప్రతి లారీని తనిఖీ చేసి శాంపిళ్లు తీసుకునే వారు. కానీ ఇప్పుడు ఇరవై లారీలకు గాను రెండు లేదా మూడింటినే తనిఖీచేసి పంపేస్తున్నారు. మరోవంక, చెక్‌పోస్టుల్లో సిబ్బందిని కుదించి కేవలం ముగ్గురినే కొనసాగిస్తున్నారు. ఇందులో ఒకరు వీఆర్వో, మరొకరు పౌరసరఫరాల శాఖకు చెందిన సీఎస్‌డీటీ, మరొకరు టెక్నికల్ అసిస్టెంట్. అయితే ఏ చెక్‌పోస్టులో ఎవరు విధుల్లో ఉంటున్నదీ వారి ఫోన్ నెంబర్లు సహా సమాచారం నిమిషాల్లో అక్రమార్కుల చేతికి వచ్చేస్తోంది. తమవి ఇన్ని లారీలు వస్తున్నాయంటూ ముందే కొందరు చెక్‌పోస్టు సిబ్బందికి సమాచారం అందిస్తున్నారని, దీంతో వీటిని దర్జాగా లోపలకు పంపేస్తున్నారని, ఇందుకు భారీ గానే మామూళ్లు ముట్టచెబుతున్నారని ఆరోపణ. దీంతో ఇక్కడ డ్యూటీ కోసం ఉద్యోగుల్లో పోటీ నెలకొంది. ఈ మామూళ్లలో కొంత పౌరసరఫరాలశాఖ కీలక అధికారి స్థాయి వరకు అందుతున్నాయి. రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ ఎగుమతికిఇప్పటికీ జిల్లా పౌరసరఫరాల శాఖలో కొందరు సిబ్బంది నుంచి పూర్తి సహకారం అందుతోందంటున్నారు.

**అక్రమ రవాణాపై దాడులు**

కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వం రేషన్ బియ్యం మాఫియాపై ప్రత్యేక దృష్టి సారించింది. అక్రమ ఎగుమతిదారులపై ఉక్కుపాదం మోపింది. మంత్రి నాదెండ్ల మనోహర్ జూలైలో కాకినాడ పోర్టు సహా 13 గోదాములను తనిఖీ చేసి, రూ. 157 కోట్ల విలువైన 51,247 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 25,386 టన్నులను రేషన్ బియ్యంగా గుర్తించారు. పోర్టు పరిసరాల్లో రెండు సమీకృత చెక్‌పోస్టులు రేయింబవళ్లు పనిచేసేలా ఏర్పాటు చేశారు. ప్రతి లారీని తనిఖీ చేసి శాంపిళ్లు సేకరించేలా నిఘాపెట్టారు. అయినప్పటికీ రేషన్ మాఫియా ఒత్తిళ్లతో రాత్రివేళ తనిఖీలు నిలిచిపోయాయి. తాజాగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వకుండా అప్పటికప్పుడు బోట్లు సిద్ధం చేయించి 2 గంటలకుపైగా సముద్రంలో ప్రయాణించి నౌక వద్దకు వెళ్లడంతో అంతా అవాక్కయ్యారు. సముద్రంలో లోడింగ్ జరిగే నౌక వద్దకు అధికారులు వెళ్లడం ఇదే తొలిసారి. నౌకలోని 640 టన్నుల రేషన్ బియ్యం గతంలో సీజ్ చేసి తిరిగి విడుదల చేసినవి కావడం విశేషం. ఈ తనిఖీ అనంతరం పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ పాలన కాకినాడ పోర్టును బియ్యం స్మగ్లింగ్ డెన్‌గా మార్చిందని, బియ్యం దందాకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందని ఆరోపించారు. ఈ పోర్టు నుంచి బియ్యం స్మగ్లింగ్ కోసం దేశ భద్రతను రిస్క్‌లో పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. మాఫియా వెనుక ఎలాంటి శక్తులు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు బియ్యం మాఫియా నెట్‌వర్క్ పనిచేస్తోందని, రూ.కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టిందని అన్నారు. కార్పొరేట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాకినాడ సి పోర్టు యజమాని కెవి రావు కుటుంబం నుంచి అరబిందో 41.12 శాతం వాటాను ఎలా దక్కించుకుందో తేలాల్సి ఉందన్నారు. జీఎంఆర్ నుంచి కాకినాడ ఎస్ఇజడ్ లాక్కున్నారని, అరబిందో అసలైన యజమాని ఎవరో ప్రజలకు తెలియాలని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టులోకి ఎవర్నీ అడుగుపెట్టనీయలేదని, మానస సంస్థకు కాకినాడ పోర్టులో ఏడెకరాలు ఎలా కేటాయించారని ఆయన ప్రశ్నించారు. గత మూడేళ్లలో గంగవరం పోర్టు నుంచి 2,20,289 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టు నుంచి 23,51,218 మెట్రిక్ టన్నులు, విశాఖ పోర్టు నుంచి 38,02,000 మెట్రిక్ టన్నులు ఎగుమతి జరిగితే ఒక్క కాకినాడ పోర్టు నుంచి 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయన్నారు. వీటి విలువ రూ. 48,537 కోట్లు అని అన్నారు. వైసీపీ హయాంలో కాకినాడ పోర్టులో జరిగిన అక్రమాలపై నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 29 వేల రేషన్ డిపోలు ఉన్నాయని, వైసిపి ప్రభుత్వం లోని పెద్దల స్వలాభం కోసం రూ. 1,600 కోట్లు ఖర్చుపెట్టి రేషన్ డోర్ డెలివరీ పేరుతో 9360 ఎండియు వాహనాలు కొనుగోలు చేశారన్నారు. ఈ వ్యాన్ల ద్వారా పెద్దయెత్తున రేషన్ బియ్యం తరలించారని మంత్రి తెలిపారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

## కథ

“ఎన్నిసార్లు చెప్పినా నీ మాట నీదేనా అమ్మా! ఇంతసేపు నేను మాట్లాడడం వృథా! ఉంటాను. బై!” కొడుకు విసుగ్గా అని కాల్ కట్ చేసిన శబ్దం గుండెలను తాకినట్లని పిస్తుంటే మొబైల్ ప్రక్కన పెట్టింది అనసూయ. పక్క కుర్చీలో కూర్చుని అప్పటి వరకు అనసూయ వైపే చూస్తున్న వాడల్లా ముఖం తిప్పుకున్నాడు విశ్వనాథం.

“వింటున్నారా? ఏమిటండీ, వీడి పంతం?” అనసూయ కోపంగా అంది.

“నీది మొండి పట్టుదల అనిపించడం లేదా?” సూటిగా చూస్తూ అడిగాడు విశ్వనాథం.

“నాది మొండి పట్టుదలా..?” వెలవెల పోయింది అనసూయ ముఖం.

“ముమ్మాటికీ...” కచ్చితంగా అన్నాడు.

విశ్వనాథం ప్రభుత్వ కాలేజీలో అధ్యాపకులుగా పనిచేసి ఓ పదిహేనేళ్ల క్రిందట పదవీ విరమణ చేసి హైదరాబాద్‌లో కాపురం ఉంటున్నాడు. అనసూయ ఆయన ఇల్లాలు. ముగ్గురు పిల్లలలో పెద్ద అమ్మాయి రమ్య బెంగుళూరులో ఉంటుంది. తర్వాత వాడు యశస్వి ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉంటున్నాడు. మూడవ సంతానం సంధ్య కూడా భర్త కలసి అమెరికాలోనే ఉంటోంది. ముగ్గురికీ పెళ్లిళ్లు అయిపోయి పిల్లలతో సంసారాలతో ఆనందంగా జీవిస్తున్నారు.

పగలంతా పూజలు, పునస్కారాలతో, సాయంత్రం అయితే చాలు, పిల్లలతో వీడియో కాల్స్‌తో తీరిక లేకుండా గడుపుతున్నారు విశ్వనాథం,

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతి పొందిన రచన



అనసూయలు.

డెబ్భై ఏళ్ల వయసులో ఆరోగ్య సమస్యలు సహజమే కావడంతో, విశ్వనాథం రక్తపోటు, షుగరు వ్యాధులతో కాస్త సతమతమవుతూ ఈ మధ్య తరచుగా డాక్టరును సందర్శిస్తూ ఉన్నాడు. అనసూయకు కూడా రక్తపోటుకు మందులు వాడుతోంది.

ఇప్పుడు వచ్చిన సమస్యల్లా అనసూయతోనే. ఈ వయసులో తమకు తోడు కావాలని, ఆ బాధ్యత కొడుకుదే కాబట్టి, అమెరికాలో ఉన్న కొడుకు కుటుంబం అంతా ఇండియా వచ్చేయాలని పట్టుబట్టింది.

యశస్వి కూడా ఈ వయసులో వారికి తమ తోడు అవసరమని అనుకున్నాడు. కానీ వచ్చిన చిక్కల్లా ఏమిటంటే, అక్కడ ఎదిగిన పిల్లలతోనే... అక్కడి చదువులు, వాతావరణానికి అలవాటు పడిన పిల్లలు ససేమిరా ఇండియాలో స్థిరపడడానికి ఇష్ట పడడం లేదు.

అందుకే బాగా ఆలోచించి, అక్కడే అమెరికాలోనే

# మనసు పరిధి

## రేణుక జలదంకి



ఉన్న చెల్లెలు సంధ్యతో, బెంగళూరులో ఉంటున్న అక్క రమ్యతో చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయం ఓ శుభ ముహూర్తాన తల్లితండ్రులకు తెలియజేశాడు.

దాని సారాంశం ఏమిటంటే తల్లితండ్రీ తక్షణమే హైదరాబాద్‌లో ఇల్లు ఖాళీ చేసి బెంగళూరులో రమ్య దగ్గరకు వెళ్లాలి. వాళ్లింట్లో ఉండడం ఇష్టం లేకపోతే, ఆ అపార్ట్మెంట్‌లోనే పక్కనే మరో ఫ్లాటు అద్దెకు తీసుకొని ఉండాలి. ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినా ప్రక్కనే అక్క కుటుంబం ఉంటుంది కాబట్టి వారు చూసుకుంటారు. అప్పుడు తల్లితండ్రుల గురించి తనకు ఓ నిశ్చింత వస్తుంది. ఇదీ యశస్వి నిర్ణయం!

కానీ, కొడుకు నిర్ణయానికి ససేమిరా అంటున్న భార్యను చూసి విశ్వనాథం అయోమయంలో పడిపోయాడు.

"మీరెన్ని చెప్పినా నాకు అమ్మాయి దగ్గరకు వెళ్లేందుకు మనస్కరించడం లేదు!" అనసూయ స్వరంలో బాధ ధ్వనించింది.

"తప్పేముంది చెప్పు? ఎంత మంది ఉండడం లేదు?" విశ్వనాథం నచ్చచెప్పేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు.

"అబ్బాయి ఉండగా అమ్మాయి దగ్గర ఉండడం నాకు ఏ మాత్రం ఇష్టం లేదు." అనసూయ తన పట్టు విడవడం లేదు.

* * *

"అసలు నీ బాధేమిటమ్మా చెప్పు? మేము మిమ్మల్ని సరిగా చూసుకోలేము అనుకుంటున్నారా? మా మీద నమ్మకం లేదా?" రమ్య ఓ రోజు తల్లికి ఫోను చేసి అడిగింది.

"అదేం కాదు కానీ, నేను ఒక్క మాట అడుగుతాను చెప్పవే? తల్లితండ్రుల బాధ్యత కొడుకుదే కదా? వాడు నీ మీద వదిలేయాలనుకోవడం ఏమైనా భావ్యంగా ఉందా చెప్పు?"

అనసూయ అనేసింది.

"కొడుకే చూసుకోవాలని అనుకోవడం ఏంటమ్మా? మమ్మల్ని కూడా మీరు చదివించారు. పెళ్లిళ్లు చేశారు. తల్లితండ్రులను చూడవలసిన బాధ్యత మాకు కూడా ఉంది. అయినా వాడు బాధ్యత మరచే వాడైతే ఇదంతా ఎందుకు చేస్తాడు చెప్పమ్మా? ఇక్కడ ఇల్లు తీసుకుని మీకు అయ్యే ఖర్చు అంతా పంపిస్తానంటున్నాడు. హైదరాబాద్‌లో మీరు ఒంటరిగా ఉండడం ఇష్టం లేక ఇదంతా చేస్తున్నాడు. మీకు ఆరోగ్య రీత్యా ఏమైనా ఇబ్బంది ఏర్పడితే మీరిద్దరూ ఎవరూ తోడు లేకుండా ఇబ్బంది పడతారని వాడి బాధ! నువ్వు ఇలా ఎందుకు ఆలోచిస్తున్నావు?"

"మా మీద ప్రేమ ఉన్న వాడైతే నేను చెప్పినట్లుగా ఇండియా వచ్చేవాడు." అనసూయ స్వరంలో నిష్ఠూరం.

"ఇప్పుడు ఇండియా వచ్చేస్తే వాడి పిల్లల చదువులు, కేరీర్ అంతా పాడైపోతుంది కదమ్మా..! దానికి తోడు అక్కడి వాతావరణం, చదువులకు అలవాటు పడిన పిల్లలు ఇక్కడ చదువులకు అలవాటు పడాలంటే చిన్న పని కాదు. నువ్వు అర్థం చేసుకోవాలి...!" రమ్య చాలా సేపు నచ్చచెప్పి ఫోన్ పెట్టేసింది.

"అసలు మీ వల్ల వచ్చింది ఇదంతా! బెంగళూరు వెళ్లడం మీకు ఇష్టం లేదని చెప్తే గత్యంతరం లేక వచ్చేవాడు." అనసూయ విశ్వనాథం మీద విరుచుకుపడింది.

"వాడు ఇండియా రావాలనుకునే దానివి అమెరికా పంపించడం ఎందుకు? ఆ రోజు యశస్వికి అమెరికాలో ఎం.ఎస్ చేయాలని బ్యాంకులో డిపాజిట్ కట్టాలంటే నీ నగలన్నీ తాకట్టు పెట్టి మరీ డబ్బు పోగుజేసి పంపించావు. మీ అక్కయ్య కొడుకు, మేనమామ మనవడు అమెరికాలో ఉన్నారు. నీ కొడుకు కూడా అక్కడ ఉద్యోగం చేసి డబ్బు సంపాదించాలని ఉబలాట పడ్డావు. ఇవన్నీ నీ పిల్లలను ఉన్నత స్థాయిలో చూడాలనే చేశావు. ఇప్పుడు వాడికి తన పిల్లల గురించి ఆలోచించవలసిన సమయంలో ఇలా

వచ్చేవారం ప్రత్యేకం..

## విజయదశమి

(1948 నాటి జాగృతి కథ)

– రత్నం

రాత్రి 8 గంటలకి రామారం అంతా మారుమోగుతోంది. పిడుగులాంటి వార్త; గాంధీజీ హత్యగావింపబడ్డారని. శుక్రవారం పూట ఎలాంటి వార్త విన్నానా అని పార్వతమ్మగారు ఆరాటపడసాగింది.



అంటే ఎలా చెప్పు? సరే...వాడు అక్కడ సంపాదించి వాడు ఒక్కడే అనుభవిస్తున్నాడా...? మన అప్పులన్నీ తీర్చాడు. తాకట్టులో ఉన్న పొలాలు విడిపించాడు. ఇంత సౌకర్యవంతమైన ఇల్లు, పనిమనుషులు, వంట మనిషి, కారు, ఎక్కడికి వెళ్లాలన్నా తీసుకుని వెళ్లే డ్రైవర్, సంవత్సరానికి రెండుసార్లు మనం చేసే బదరీనాథ్, అమరనాథ్ యాత్రలు, అమెరికా యాత్రలు, ఇవన్నీ వాడు కల్పించినవి కావూ? మనకు అన్నీ సమకూరిన తర్వాత, మన వార్ధక్యం చూపించి, ఇప్పుడు వాడి భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు గాలికి వదిలేసి రమ్మనడం భావ్యమా చెప్పు..?" విశ్వనాథం అనునయంగా నచ్చచెప్పాలని చూశాడు.

"మీరంతా నాకు నచ్చచెప్పాలని చూస్తున్నారు కానీ, మీ కోడలు రానివ్వదు లెండి. ఆ విషయం మీకూ తెలుసు...!"

భర్తకు కాఫీ ఇస్తూ, మూతి విరిచింది అనసూయ.

"ఓహో! అదా సంగతి ?" విశ్వనాథంకు అనసూయ అత్తగారి హోదాలో మాట్లాడుతుందన్న విషయం అర్థం అయింది.

"ముసలితనంలో అత్తామామలను చూసుకోవలసిన బాధ్యత లేదా మీ కోడలికి..? నేను మీ అమ్మానాన్నలను చూసుకోలేదూ?" అంటున్న అనసూయ మాటలకు విశ్వనాథం ఏమీ మాట్లాడలేదు కానీ ఆమె పట్టుదలలోని అంతరార్థం మాత్రం అవగతమైంది.

ప్రతిరోజూ యశస్వి ఫోన్ చేయడం, ఎప్పుడు బెంగళూరు వెళ్తున్నారని అడగడం, తల్లి ఒప్పుకోకుండా, యశస్విని ఇండియాకు వచ్చేయమని గొడవకు దిగడం, విశ్వనాథం ఏదో ఒకటి సర్ది చెప్పడం మామూలైపోయింది.

* * *

ఓ రోజు అమెరికా నుండి చిన్న కూతురు సంధ్య తల్లికి ఫోను చేసినప్పుడు, మాటల సందర్భంలో తాము అమెరికా నుండి వచ్చేస్తున్నట్లుగా చెప్పింది.

"అదేంటే..? ఇప్పుడు ఎందుకు వచ్చేస్తున్నారు? అక్కడ ఇల్లు కూడా కొనుక్కున్నారు కదా? ఏమైనా సమస్యా..?" అనసూయ ఆందోళన పడింది.

"అత్తయ్యా మామయ్యా పెద్దవారై పోతున్నారు కదమ్మా..! వారిని చూసుకోవాలి కదా?" అంది సంధ్య.

"మరి! పిల్లలు...? చదువులు..?"

"తప్పదు. పిల్లలు చిన్న పిల్లలే కాబట్టి సమస్య లేదు. ఇక్కడ ఇల్లు కూడా అమ్మకానికి పెట్టాము. ఓ రెండు నెలలలో అన్నీ సెటిల్ చేసుకుని వచ్చేస్తాము." సంధ్య నీరసంగా అంది.

"అయ్యో! అదేమిటే..? ఇద్దరూ ఉద్యోగాలు చేసి సంపాదించుకుంటున్నారు. ఇలాంటప్పుడు..! అయినా మీ ఆడపడచు ఇక్కడే ఉంది. ఆ పిల్ల చూసుకోవచ్చు కదా తల్లితండ్రులను..." ఈ సారి కాస్త ఆగ్రహం ధ్వనించింది అనసూయ స్వరంలో.

"ఏమిటోనమ్మా! నేను కూడా అదే అన్నాను. తల్లితండ్రుల బాధ్యత కొడుకుది అంటున్నారు. సాగర్ కూడా ఏమీ మాట్లాడడం లేదు. రాక తప్పడం లేదు." సంధ్య స్వరంలో నిస్సహాయత, బాధ అనసూయ మనసును కదలించి వేసింది.

"అయినా, ఇదేం విడ్డూరమే తల్లీ! తల్లితండ్రులకు ఎవరింత ముద్ద పడేస్తే పోదూ..? ఒకరే చూడాలని పట్టు పట్టుకుని కూర్చుంటే ఎలా? ఇంతకు నీ ఆడపడచు ఏమంటోంది?"

"వాళ్ళు ఆనందంగా ఒప్పుకున్నారు అమ్మా! మా అత్తగారు ఒప్పుకోవడం లేదు. కొడుకు ఉండగా కూతురు చూడడం ఏంటని అంటున్నారు."

"స్వార్థపరులేమో తల్లితండ్రులను చూడలేక వదిలించుకోవాలని చూస్తారు. చూసే పిల్లలు ఉన్న తల్లితండ్రులకు ఈ నిగ్గు ఏమిటే మరీనూ...? మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం కాకపోతే..? అమెరికా పంపించేటప్పుడు తెలియదూ ఆవిడకు? అక్కడ స్థిరపడితే రావడం కష్టమని...?" అనసూయకు వియ్యపురాలి మీద కోపం ముంచుకు వచ్చింది.

ఆ వెంటనే ఏమనిపించిందో కానీ, ఫోను పెట్టి కాసేపు మౌనంగా ఆలోచిస్తూ ఉండిపోయింది

* * *

ఓ వారం తర్వాత

"నాన్నా! యశస్వీ! సామానంతా సర్ది లారీకి ఎక్కించాము. మమ్మల్ని తీసుకొని వెళ్లేందుకు మీ అక్కాబావ వచ్చారు. రేపు బయలుదేరి బెంగళూరు వెళ్తున్నాము. నువ్వు, కోడలు, పిల్లలు జాగ్రత్త! మా గురించి దిగులు పెట్టుకోకండి. మాకు ఏమైనా ఇబ్బంది అయితే చూసుకోవడానికి ఎటూ మీ అక్కాబావ ఉన్నారు. నువ్వు మా గురించి ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా ప్రశాంతంగా ఉద్యోగం, కోడలిని, పిల్లల్ని జాగ్రత్తగా చూసుకో! ఎటూ గ్రీన్ కార్డు ఉంది కాబట్టి మేము కూడా నీ దగ్గరకు వస్తాం. లేకపోతే అప్పుడప్పుడు నువ్వు వచ్చి నాలుగు రోజులు ఉండి వెళ్తే సరిపోతుంది." అనసూయ ఫోనులో అమెరికాలో ఉన్న కొడుకుకు వీడియో కాల్ లో హడావిడిగా ఆప్యాయంగా చెప్తుంటే యశస్వికి తల్లిలో మార్పు ఎందుకు వచ్చిందో అర్థం కాకపోయినా, హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

* * *

ఓ వారం రోజుల క్రితం సంధ్య తల్లితో ఫోనులో మాట్లాడిన తర్వాత

"సంధ్యా..!" ఫోను కట్ చేసి వెనక్కి తిరిగిన సంధ్యకు తన వైపే అయోమయంగా చూస్తున్న భర్త కనిపించాడు.

ఒక్క క్షణం ఏం చెప్పాలో అర్థం కాకపోయినా, ఆ మరుక్షణమే నవ్వేసింది.

''ఏంటిదంతా...? మనం ఇండియా వెళ్తున్నామా?" సాగర్‌లో ఇంకా అయోమయం వీడనే లేదు.

"అవును!"

"ఎందుకు...?"

"ఎందుకంటే.... ఇప్పుడు కాకపోయినా... మరి కొన్నేళ్లు అయిన తర్వాత అయినా అత్తయ్యా మామయ్యా మా అమ్మా నాన్నలాగే బాధ పడతారు కాబట్టి... ఇప్పుడు మన పిల్లలు చిన్నవారు. ఇంకా చదువులో పడలేదు. ఇక్కడ జీవితానికి, స్వేచ్ఛకు కూడా బందీలు కాలేదు. అందువల్ల మనం ఇప్పుడు వెళ్లిపోవడమే కరెక్ట్. పిల్లలు కాస్త పెద్దవారు అయితే వాళ్లు ఇబ్బంది పడతారు."

"మరి? నా జాబ్ – నా కెరీర్...?"

"ఇండియాలో కూడా జనం బతుకుతున్నారోయ్!" చిలిపిగా అంటూ నవ్వింది.

"అదంతా సరే! అత్తయ్యకు అమ్మ మీద అబద్ధాలు చెప్పావెందుకు?వాళ్లు మనల్ని రమ్మనడం లేదు కదా?"

"అలా చెప్తేనే మా అమ్మ అత్త మనసులోంచి అమ్మ మనసు బయటకు వచ్చింది." హాయిగా నవ్వేసింది సంధ్య.

"మా అత్తగారి సంగతేమో కానీ, ఈ కోడలు మనసు మాత్రం కూతురిలా ఆలోచించింది." అర్ధాంగిని ప్రశంసగా చూస్తూ ఆప్యాయంగా హత్తుకున్నాడు సాగర్. ★



భారత క్రికెట్ నవతరం ఆటగాళ్లతో ఉరకలేస్తోంది.21 సంవత్సరాల ఆంధ్ర యువ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి రాకతో జట్టు బలం మరింత పెరిగింది. పెర్త్ టెస్టులో అరంగేట్రంతో పాటు టాప్ స్కోరర్‌గా నిలవటం ద్వారా తన సుదీర్ఘ క్రికెట్ జీవితానికి నాంది పలికాడు.

# భారత క్రికెట్‌లో అచ్చతెనుగు ఆల్ రౌండర్ నితీశ్!

ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన, ప్రతిభావంతమైన భారత క్రికెట్ నవతరం ఆటగాళ్లతో మెరిసి మురిసిపోతోంది. సాంప్రదాయ టెస్టు, 50 ఓవర్ల వన్డే, 20 ఓవర్ల ఇన్ స్టంట్ టీ-20..ఫార్మాట్ ఏదైనా ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ భారత్ చుట్టూనే తిరుగుతోంది. ప్రధానంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజ ఆటగాళ్లతో పాటు యశస్వి జైశ్వాల్, నితీశ్ కుమార్ రెడ్డి యువ ఆటగాళ్లుసైతం అంచనాలకు మించి రాణిస్తూ భారత క్రికెట్ పరంపరను కొనసాగించగలుగుతున్నారు.

**ఆంధ్ర నుంచి అరుదైన ఆల్ రౌండర్...**

భారత క్రికెట్‌కు ఎందరో గొప్పగొప్ప క్రికెటర్లను అందించిన ఘనత తెలుగు రాష్ట్రాలకు ఉంది. ప్రస్తుత భారతజట్లకు హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిరాజ్, తిలక్ వర్మ, ఆంధ్రకు చెందిన నితీశ్ కుమార్‌రెడ్డి సేవలు అందిస్తున్నారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఎమ్మెస్కే ప్రసాద్, హనుమ విహారి, కెఎస్ భరత్ తరువాత భారత టెస్టుజట్టులో చోటు సంపాదించిన ఘనతను స్టీల్ సిటీ విశాఖకు చెందిన 21 సంవత్సరాల నితీశ్ కుమార్ దక్కించుకొన్నాడు.

**అమ్మానాన్నల త్యాగంతో.....**

గాజువాక సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన నితీశ్, తండ్రి ముత్యాలరెడ్డి ప్రేరణతో పసిప్రాయంలోనే క్రికెట్లోకి అడుగుపెట్టాడు.సబ్ జూనియర్, జూనియర్ స్థాయుల్లో రాణించిన నితీశ్ ఆ తరువాత దేశవాళీ రంజీట్రోఫీ క్రికెట్లో ఆల్ రౌండర్‌గా తన సత్తా చాటుకోడం ద్వారా ఐపీఎల్ లో అడుగుపెట్టాడు.2017-18 సీజన్లో భాగంగా జరిగిన జాతీయ అండర్ -16 విజయ్ మర్చెంట్ ట్రోఫీ పోటీలలో నితీశ్ విశ్వరూపమే ప్రదర్శించాడు. ఆంధ్రజట్టు తరపున బరిలోకి దిగిన నితీశ్ 8 ఇన్నింగ్స్ లో 1237 పరుగులతో 176 సగటు సాధించాడు. తమిళనాడుపైన సెంచరీ, కర్ణాటకపైన మరో సెంచరీ సాధించిన నితీశ్ నాగాలాండ్‌తో జరిగిన పోటీలో 441 పరుగుల స్కోరుతో చెలరేగిపోయాడు.

**ఐపీఎల్ తో అంతర్జాతీయస్థాయికి...**

హైదరాబాద్ సన్ రైజర్స్ తరపున 2024 ఐపీఎల్ సీజన్లో రంగప్రవేశం చేసిన నితీశ్ అందివచ్చిన అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొన్నాడు. మొత్తం 303 పరుగులతో 142.92 స్ట్రయిక్ రేటుతో అదరగొట్టాడు. ఐపీఎల్ 2024 సీజన్ కే అత్యుత్తమ యువఆటగాడి అవార్డును అందుకోగలిగాడు. 2024 సీజన్లో 20 లక్షల రూపాయల కనీసధరకు ఆడిన నితీశ్‌ను 2025 సీజన్ కోసం హైదరాబాద్ ఫ్రాంచైజీ 6 కోట్ల రూపాయల ధరకు వేలం ద్వారా దక్కించుకో గలిగింది. జస్ ప్రీత్ బుమ్రా నాయకత్వంలో బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్ ద్వారా టీ-20 సిరీస్ ద్వారా భారత్‌కు తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడి తన రెండో టీ-20 మ్యాచ్‌లో 74 పరుగుల అత్యధిక స్కోరుతో సత్తా చాటుకోగలిగాడు. మొత్తం మూడుమ్యాచ్ ల సిరీస్ లో నితీశ్ 90 పరుగులు సాధించాడు.

**విరాట్ చేతుల మీదుగా....**

బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుమ్యాచ్ ద్వారా నితీశ్ అరంగేట్రం చేశాడు. దేశవాళీ క్రికెట్లో అంచనాలకు మించి రాణించడం ద్వారా ముందుగా భారత టీ-20 జట్టులోకి పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా దూసుకొచ్చి టెస్టు క్యాప్‌ను సొంతం చేసుకోగలిగాడు. తన ఆరాధ్య ఆటగాడు విరాట్ కోహ్లీ చేతుల మీదుగా దానిని అందుకోవడమే కాదు..అంచనాలకు తగ్గట్టుగా ఆడి భారత సంచలన విజయంలో ప్రధానపాత్ర వహించాడు.

ఫాస్ట్ బౌలర్ల స్వర్గంగా పేరుపొందిన పెర్త్ స్టేడియం పిచ్‌పై ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 67 పరుగులకే 7 వికెట్లు నష్టపోయి ఎదురీదుతున్న తరుణంలో 8వ డౌన్‌లో క్రీజులోకి అడుగుపెట్టిన నితీశ్ ఏ మాత్రం ఒత్తిడి లేకుండా ఆడి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రిషభ్ పంత్‌తో కలిసి 8వ వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేయడం ద్వారా 150 పరుగుల స్కోరు సాధించడంలో తనవంతు పాత్ర నిర్వర్తించాడు. భారత్ సాధించిన మొత్తం స్కోరులో నితీశ్ సాధించినవే 41 పరుగులున్నాయి.

మొత్తం 59 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, ఓ సిక్సర్‌తో నితీశ్ తన అరంగేట్రం ఇన్నింగ్స్‌ను సంతృప్తికరంగా ముగించాడు. అంతేకాదు..రెండో ఇన్నింగ్స్‌లో తన అభిమాన ఆటగాడు విరాట్ కోహ్లీతో కలిసి 77 పరుగుల అజేయ భాగస్వామ్యంతో 38 పరుగుల నాటౌట్ స్కోరు నమోదు చేయగలిగాడు. కేవలం 27 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో భారత్ 295 పరుగుల భారీవిజయం నమోదు చేయగలిగింది.

నితీశ్ మొత్తం 2 ఇన్నింగ్స్ లోనూ కలిపి 79 పరుగులు చేయడంతో పాటు మీడియం పేస్ బౌలర్ గా ఓ వికెట్ సైతం పడగొట్టాడు. తన తొలిటెస్టు మ్యాచ్ ను చిరస్మరణీయం చేసుకోగలిగాడు.

**హార్దిక్ పాండ్యాకు వారసుడిగా...**

మిడిలార్డర్లో దూకుడుగా ఆడుతూ మెరుపు వేగంతో పరుగులు సాధించడంలో దిట్టగా పేరుపొందిన నితీశ్‌కు పేస్ బౌలర్‌గా వికెట్లు పడగొట్టే ప్రావీణ్యం సైతం ఉంది.

దానికితోడు హార్దిక్ పాండ్యా టెస్టు జట్టుకు అందుబాటులో లేకపోడంతో ఇప్పుడు బీసీసీఐ ఎంపిక సంఘం దృష్టి నితీశ్ పైన పడింది. చిరుప్రాయంలోనే ఎంతో అనుభవం ఉన్న ఆటగాడిగా ఆడుతున్న నితీశ్ అంతర్జాతీయ క్రికెట్ కెరియర్ సుదీర్ఘకాలం కొనసాగడం ఖాయమని క్రికెట్ పండితులు చెబుతున్నారు.

తన ఉన్నతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా పాటుపడినవారికి అండగా నిలవాలన్న మంచి మనసున్న నితీశ్ ఆంధ్రక్రికెట్‌కు, తెలుగు రాష్ట్రాలకు చిరునామాగా, గర్వకారణంగా నిలిచిపోవాలని కోరుకొందాం. ★



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# 'మన' భావనతో నిం సాంస్కృతిక యూని

LokManthan
BHAGYA NAGAR
2024



నాలుగు రోజుల లోక్‌మంథన్ మహోత్సవ నిర్వహణలో కీలక పాత్ర వహించిన కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి


'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 2025లో వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సంఘ ప్రణాళిక ప్రకారం కుటుంబం ఈ విషయాన్ని తీసుకొని సమాజంలోకి వెళ్లాలి. ఎందుకంటే, కుటుంబం అనేది చాలా గొప్ప సమాహారం' అన్నారు సర్‌సంఘ్‌చాలక్ డా. మోహన్ భాగవత్. లోక్‌మంథన్‌లో 23వ తేదీన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కుటుంబ ప్రబోధన్ అనే అంశం మీద ప్రసంగించారు. ఆయన ఉపన్యాసంలో కొన్ని అంశాలు:

నేను ఒకేచోట ఉండను. పలు ప్రాంతాల్లో పర్యటిస్తుంటాను. అనేక కుటుంబాలను కలుసుకుంటుంటాను. నేను ఇక్కడకు మార్గదర్శనం చేయడానికి రాలేదు. కానీ నేను చూసింది, కుటుంబం గురించి విన్నది చెప్తాను. ఇంతకు ముందే జరిగిన సెషన్‌లో భారత అర్థనీతి గురించి, ఆర్థిక పరంపర ఏమిటి అన్నదానిపై చర్చ జరిగింది. అందులో మూడు విషయాలు, భారతీయ పరంపరలో నేటికీ వర్తించేవి ఉన్నాయి. వాటిని అనుసరించి, మనం ప్రపంచానికే ఉదాహరణగా నిలవగలం. అవి మందిరం, వ్యవసాయం, కుటుంబం. అర్థనీతి, పరంపర– ఈ రెండిటికి ఇవే ఆధారం. మిగిలిన సెషన్లలోనే కుటుంబ ప్రస్తావన వచ్చింది. ఎందుకంటే, కుటుంబమనేది యాదృచ్ఛికంగా జరిగిన కలయిక కాదు. సంబంధాలు రక్తంతో కలిసినవి అయినా, భావనలో, 'మన' ఉండాలి. ఇది కుటుంబానికి అత్యంత ముఖ్యమైన విషయం. ఎందుకంటే, కుటుంబం రక్షణ కోసం ఏర్పడిందని విదేశీయులు అంటారు. అది నిజం కాదు, సమాజంలో వ్యక్తి జీవించాలి. అందుకు సాధన అవసరం. మనిషి ఒంటరిగా జీవించలేడు. అదే మనిషికి ఉరిశిక్ష పడితే నవ్వుతూ కంబం ఎక్కగలడు. మన స్వాతంత్ర్యం సంగ్రామంలో అనేకమంది వీరులు నవ్వుతూ ఉరి కంబం ఎక్కారు. మృత్యు భయాన్ని కూడా మనిషి జయించగలడు. మనిషి నవ్వుతూ, నవ్వుతూ ఉరికంబం ఎక్కగలడు కానీ ఒంటరిగా జీవించలేడు. అలా ఉంచితే పిచ్చివాడయిపోతాడు. కావాలంటే నన్ను చంపండి కానీ ఒంటరిగా ఉంచకండి అంటాడు. కానీ, మరోవైపు మనిషి స్వార్థపరుడు కూడా. తన మంచి గురించే మాత్రమే ఆలోచిస్తాడు. ఒక బాలుడున్నాడంటే, ఈ సభతో సంబంధం లేదు. అతడికి తాను ఆడుకోవాలన్న భావన ఒక్కటే ఉంటుంది. బయటకు వెళ్లాలంటే ఎవరో ఒకరిని తీసుకొని వెడతాడు. కానీ, పెద్దవాడు అవుతూ నేర్చుకుంటాడు. కానీ, ఆ నేర్పించే వ్యవస్థ ఏమిటి? అది కుటుంబమే. సమాజ యూనిట్ కుటుంబం. పెద్ద అయిన తర్వాత కూడా కలిసే ఉంటారు. కానీ వర్తమానంలో జీవితం ఎలా తయారయిందంటే, కలిసే ఉండలేరు. రెండు ఇళ్లు అవసరం అవుతాయి, దూరంగా ఉంటాయి. పరిస్థితులు వారిని అలా చేశాయి కానీ, వారు అందుకు సిద్ధంగా లేరు. కొన్ని కులాచారాలు ఉంటాయి, దానికి కుటుంబం అంతా కలుస్తుంది. అలాగే, పెళ్లి. పరిస్థితులు విడదీసినా, విడిపోయేందుకు సిద్ధంగా లేరు.

కలిసి ఉండటం ముఖ్యం కాదు,కలసి ఉంటూనే మనిషిని సామాజికం చేయడం ముఖ్యం. చిన్న పిల్లవాడికి తన ఆకలి, తన సుఖం, దుఃఖం మాత్రమే తెలుస్తాయి. కొంతకాలం తర్వాత తల్లి ప్రేమ, తర్వాత తండ్రి ప్రేమ అర్థమవుతుంది. తల్లికి సోదరి, చూడటానికి ఆమె అమ్మలాగా ఉంటుంది కనుక పిన్ని. బాబాయి, మామ, వారి పిల్లలు ఇవన్నీ నెమ్మదిగా అర్థం చేసుకుంటాడు. ఈ కొత్త తరంలో ఇది తగ్గుతోంది, కానీ పాత తరాన్ని అడిగితే వారికి తెలుస్తుంది. దూరపు చుట్టరికాలు కూడా వారికి తెలుస్తాయి. మనిషి స్వార్థపరుడే, కానీ సమాజంలో జీవించాలి. ఎలా? అందుకే బంధుత్వాలు కలుపుకుని, మనం

# డిన ఒక ఆర్థిక, ట్ – కుటుంబం!

అన్న భావన తేవాలి. ఈ భావనను నేర్పడానికి కుటుంబం ఉంది. అక్కడ మన అనే భావన ఉంటుంది, తాను ఒంటరిని కాదని తెలుస్తుంది. తాను కేవలం తనకోసమే జీవించడం లేదు అందరికోసం జీవిస్తున్నానని తెలుస్తుంది. అతడు పెద్దవాడు అవుతుంటే, ఆ కుటుంబంలో పని చేసేందుకు మనిషి బయటనుంచి వస్తుంది. కానీ, ఆమెను కూడా పేరుపెట్టి పిలవకూడదు. వరుసపెట్టి, పిన్ని అనో, అత్త అనో పిలవాలి. పనిమనిషి అయినా సరే, ఆమెకు కూడా సంబంధం ఉంది. రక్త సంబంధం కాకపోవచ్చు. అందుకే వరుసపెట్టి పిలవమంటారు. ఇంట్లో ఉన్న ఆవుకు, కుక్కకూ కూడా ఆహారం విడిగా పెడుతుంది. భోజనానికి ముందు పెద్ద నాన్న కంచంలోంచి కొన్ని మెతుకులు తీసి పెడుతుండటం కనిపిస్తుంది, అది ఎవరికోసం అంటే చీమలు, ఈగలు, పక్షుల కోసం. ఇంత ఇవ్వాలా అంటే అవును, వాటి తర్వాతే మనం. దృష్టికోణం విస్తారమవుతుంది – తాను కేవలం కుటుంబం కోసం, చుట్టపక్కాల కోసం మాత్రమే కాదు, మన జీవనం కోసం ఉపయోగపడే మనుషులు, పశు పక్ష్యాదులే కాదు, ఇంటి పెరట్లో ఉన్న చెట్లు కూడా మనవే. కుటుంబం ఆవల పరివారం ఉంటుంది. అంటే, ఆ పరిసరంలో ఉండేవారందరూ పరివారం. యాచకుడు వస్తాడు, ఎవరో కూడా తెలియదు. కానీ అడిగాడు కనుక ఏదో ఒకటి ఇవ్వాలి. ఎవరు అంటే, ఇంట్లో పిల్లలు ఇవ్వాలి. ఒక పిడికెడు బియ్యం, ఒక పైసా పిల్లల చేతికిచ్చి అతడికిచ్చి రమ్మంటారు. ఆ రకంగా పిల్లవాడు తన కుటుంబం, పరివారానికి ఆవల ఉన్నవాడు అని తెలిసినా, అడుగుతున్నాడు కనుక ఇవ్వాలి అనే విషయం నేర్చుకుంటాడు. సమాజంలో మనం అనే భావన ఉంటుంది. అందుకే, ఉన్నవాడు లేనివాడికి పెడతాడు. దీనికి శిక్షణ కుటుంబంలోనే లభిస్తుంది. తండ్రి సంపాదిస్తాడు, కుటుంబమంతా తింటుంది. పిల్లవాడు సంపాదించడం లేదు, కానీ భవిష్యత్తులో సంపాదిస్తాడు. రేపు అతను మనను చూస్తాడా? చూడడా? అన్న దానికి గ్యారెంటీ లేదు. కానీ మనవాడు కనుక బాగుండాలి అన్నది భావన. పెద్దలను గౌరవించడం, ఎదుటి వారితో సర్దుబాటు చేసుకోవడం నేర్చుకోవడం వల్ల ఆడపిల్లలకు వివాహం అయిన తర్వాత ఇవే పనికి వస్తాయి. ఈ శిక్షణ ఇంట్లో జరక్కపోతే, అక్కడికి వెళ్లిన తర్వాత గొడవలు ప్రారంభం అయ్యి, సంబంధాలు విచ్ఛిన్నం అవుతాయి.




**కుటుంబ ప్రబోధన్ చర్చా కార్యక్రమంలో (23 నవంబర్) 'హిందూ కళాదృష్టి' పుస్తకాన్ని సర్‌సంఘచాలక్ డా. మోహన్ భాగవత్ ఆవిష్కరించారు. దత్తోపంత్ ఠేంగ్డీ ఆంగ్ల రచన 'హిందూ వ్యూ ఆఫ్ ఆర్ట్'కు ఇది డా. శ్రీలేఖ, ఎ. లక్ష్మి అనువాదం. వేదికపై (ఎడమ) లోక్‌మంథన్ స్వాగత సమితి ఉపాధ్యక్షుడు, వనవాసీ కల్యాణాశ్రమం అఖిలభారత ఉపాధ్యక్షులు డా.నాగ్, (కుడి) హైదరాబాద్‌కు చెందిన తోష్ణివాల్. 25 మంది ఉన్న ఉమ్మడి కుటుంబానికి పెద్ద.**

మన దేశంలో కుటుంబం ఒక ఆర్థిక యూనిట్ కూడా. ప్రతి కుటుంబంలోనూ పొదుపు ఉంటుంది. నోట్ల రద్దు వచ్చింది. ఆ సమయంలో బామ్మ తన పాత ట్రంకు పెట్టెను లాగి, ఇరవై వేలు తీసి, వీటిని మార్చుకొని రా అని చెప్పింది. ఇంత డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయంటే నేను పొదుపు చేసి దాచానన్నది సమాధానం. ఇంత ఎలా? మనవడి పెళ్లిలో బట్టలు కొనడానికి దాచి ఉంచాను అన్నది. అది ఆమె బాధ్యత కాదు, మన అన్న మమకారం. రామమందిర నిర్మాణం కోసం మనస్ఫూర్తిగా ఇచ్చారు, పాకిస్తాన్‌తో యుద్ధమైనప్పుడు శాస్త్రీజీకి బంగారం ఇచ్చారు. కుటుంబాలు కేవలం పొదుపు మాత్రమే చేయవు, వ్యాపారాలు కూడా చేస్తాయి. ఇప్పుడే కనకసభాపతిగారు ఒక ఉదాహరణ చెప్పారు– ఆనంద్ అనే బనియన్ల బ్రాండు వ్యాపారంలో దెబ్బతింటోందిట, రెండుసార్లు విఫలమైంది. ప్రతిసారీ అతడి బామ్మ డబ్బు సాయం చేసి నిలబెట్టింది. నేడు అది దేశంలోనే అతి పెద్ద బ్రాండు అయింది, ఎగుమతిదారు అయ్యాడు. భారత దేశంలో అనేక వ్యాపార సంస్థల్లో ఇది జరుగుతుంటుంది. వాటి ప్రయాణంలో ఏదో ఒక సందర్భంలో ఇంటి మహిళ సహాయపడటం వల్లనే అది కొనసాగిందని ఆయన చెప్పారు. కుటుంబం ఆర్థిక యూనిట్, సాంస్కృతిక యూనిట్ – అది ఎంత ప్రాచీనమైంది? చరిత్ర కళ్లు తెరిచేసరికి మన సంస్కృతి ఉచ్ఛస్థాయిలో ఉంది. నేడు కూడా ఉంది కానీ, అది స్వర్ణయుగం. ఆ సంస్కృతి అప్పుడు ప్రారంభమై అలాగే, మన దాకా వచ్చింది. ఎలా వచ్చింది? గ్రంథాల ద్వారా వచ్చింది, ప్రవచనాల ద్వారా వచ్చింది. కానీ ముఖ్య కారణం అది కాదు. ఏదైనా కొనేందుకు బజారుకు వెళ్లినప్పుడు వంద మామిడిపళ్లు కొంటే, ఆ దుకాణదారు మరో ఐదు కలిపి ఇస్తాడు. భారత్‌లో ఎక్కడికి వెళ్లినా, భారత్ అంటే అఖండ భారత్ – ఆఫ్ఘనిస్తాన్ నుంచి బర్మా వరకూ, టిబెట్ నుంచి శ్రీలంక వరకూ ఎక్కడకు వెళ్లినా ఇది కనిపిస్తుంది. అన్ని భాషల్లోనూ దీనికోసం 'పదం' (కొసరు) ఉంది. ఇదేమైనా గ్రంథంలో రాసి ఉందా? ఇది ఎలా వచ్చింది? బాహ్యంగా కనిపించే సంస్కృతి ద్వారా కాదు, ఆడటం, పాడటం, వస్త్రధారణ కాదు, అంతర్గతంగా ఉండే స్వభావం వల్ల వస్తుంది. మొత్తం సమాజ స్వభావం అది. నడుస్తూ, నడుస్తూ ఎవరైనా పుస్తకం మీద కాలు పెడితే, ఎంత పెద్దవాడైనా సరే, వంగకపోయినా ఒకసారి నమస్కరిస్తాడు. ఎందుకంటే, అది విద్య, సరస్వతి. గ్రంథంలో రాయలేదు కానీ సమాజం మొత్తం పాటిస్తుంది. భారతీయ సమాజం అంటే ఏమిటి? ప్రపంచంలో భారతీయుడు అంటే ఏమిటి? ఈ ప్రవృత్తే అతని గుర్తింపు. మనను పోషించేది ప్రతీది మాతే – నదీ, భూమి, దేశం అన్నీ కూడా మాతే. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి, అందరూ కలిసి ఉండేవారు. నేడు కూడా ఇళ్లల్లో మగపిల్లవాడికన్నా పెద్ద ఆడపిల్ల ఉంటే అక్క అనో ఏదో రకమైన వరుస కలుపుతారు. అంటే, ఆడపిల్లను ఎలా చూడాలో చెప్తున్నారు. సమాజంలో సాంస్కృతిక యూనిట్ కూడా కుటుంబం. మీ కుటుంబం చిన్నదా, పెద్దదా? అన్నది ఆలోచించండి. నూతన తరానికి ఈ జ్ఞానం వెడుతుందా? మనం వారికి ఇస్తున్నామా? ఇది చూడాలి! ★



భారతావనిలో శాస్త్రీయ కళారూపాలూ, జానపద కళారూపాలూ సమ గౌరవం కలిగి ఉంటాయి. ఉండాలి. రసావిష్కరణం గావించడంలో ఆ రెండూ దేనికేవీ తీసిపోవు కూడా. చిందు వేసిన వారి కాలి అందెలు ఇక్కడి వేదిక మీద అయినా, అక్కడి అరుగు మీద అయినా గుండెలను ఝల్లుమనిపిస్తాయి. లోయలనీ శిఖరాలనూ పాట ఎంత మురిపిస్తుందో, మైదానాలను అంతగానూ అలరిస్తుంది. పిల్లనగ్రోవి ఎక్కడ మోగినా దాని నాదం హృదయాన్ని తాకకుండా ఉండదు. కొండా, కోనలలో మోగినా, మైదానాలలో పలికినా దాని ధ్వని తరంగాలు అందరి మనసులను కూడా తప్పక తాకుతాయి. రూపాలు వేరు. స్వరాలు వేరు అయినా అవన్నీ మనసుకే చేరతాయి. లోక్‌మంథన్ నాలుగు రోజుల కార్యక్రమాలలో సందర్శకులను విశేషంగా ఆకర్షించిన కళారూపాలూ, కొన్ని వాద్యాల గురించి పరిచయం చేసుకుందాం. ఇందులో కొన్ని కళారూపం పేరు కాకుండా, ఆయా ప్రదర్శనల పేర్లు కూడా ఉన్నాయి. వీటిని నాలుగు రోజుల పాటు సందర్శకుల కోసం ప్రదర్శించారు.

శిల్పారామంలో ప్రదర్శించిన కళారూపాల వివరాలు పే.40లో

(కళల కాణాచి భారతభూమి)







LokManthan
BHAGYA NAGAR
2024

















వీరనాట్యం

# కళల కాణాచి భారత భూమి

| క్ర.సం. | కళారూపం | సంచాలకులు |
|---|---|---|
| 1. | కడ్డీ వీణ | జె. తిరుమలరావు |
| 2. | బుర్ర వీణ | జె. తిరుమలరావు |
| 3. | కిన్నెర | జె. తిరుమలరావు |
| 4. | ఒగ్గు కథ | జె. తిరుమలరావు |
| 5. | గొండు | జె. తిరుమలరావు |
| 6. | గోండు సన్నాయి | జె. తిరుమలరావు |
| 7. | గోరవయ్యలు | జె. తిరుమలరావు |
| 8. | వీరమాలు | జె. తిరుమలరావు |
| 9. | గోంధాల్ | జె. తిరుమలరావు |
| 10. | బైండ్ల జముకు | జె. తిరుమలరావు |
| 11. | దుబ్బు | జె. తిరుమలరావు |
| 12. | రుంజ | జె. తిరుమలరావు |
| 13. | కోలాటం | జె. తిరుమలరావు |
| 14. | చిందులాట | జె. తిరుమలరావు |
| 15. | కోయదోలీల | జె. తిరుమలరావు |
| 16. | గుత్తి కోయ | జె. తిరుమలరావు |
| 17. | కోయ నృత్యం | జె. తిరుమలరావు |
| 18. | గుస్సాడి | జె. తిరుమలరావు |
| 19. | ధింసా | జె. తిరుమలరావు |
| 20. | సవర నృత్యం | జె. తిరుమలరావు |
| 21. | ప్రధానుల | జె. తిరుమలరావు |
| 22. | కోలమి ఆదివాసుల | జె. తిరుమలరావు |
| 23. | ప్రధాన్ రాల | జె. తిరుమలరావు |
| 24. | థోలి | జె. తిరుమలరావు |
| 25. | నాయక పోడులు | జె. తిరుమలరావు |
| 26. | మందార్ | జె. తిరుమలరావు |
| 27. | దుర్వ | జె. తిరుమలరావు |
| 28. | మురియా | జె. తిరుమలరావు |
| 29. | ఆదికోయ | జె. తిరుమలరావు |
| 30. | లంబాడా | బెజుగం నివాస్ |
| 31. | మధురి | బెజుగం నివాస్ |
| 32. | జడ కోలాటం | బెజుగం నివాస్ |
| 33. | అసుర వేదం | బెజుగం నివాస్ |
| 34. | చిందు | బెజుగం నివాస్ |
| 35. | భారత్ కి బేటీ | సర్వా నివాస్ |
| 36. | బుడబుక్కలు | చిరంజీవి |
| 37. | హరిదాసు | చిరంజీవి |
| 38. | పగటివేషాలు | చిరంజీవి |
| 39. | బుర్రకథ | చిరంజీవి |
| 40. | సధామా సురులు | చిరంజీవి |
| 41. | పెద్దమాల | చిరంజీవి |
| 42. | గంగిరెద్దు | చిరంజీవి |
| 43. | వీరముష్టి | చిరంజీవి |
| 44. | ఆచార్య | ఐయూఎఫ్‌టి |
| 45. | పరమవీర్ | ఐయూఎఫ్‌టి |
| 46. | తోలుబొమ్మలు | బిమితా దేవి (అస్సాం) |
| 47. | మల్కంబ | డా. రామచంద్ర |
| 48. | యోగ | డా. రామచంద్ర |
| 49. | భువనవిజయం | ఇందుశేఖర్ |
| 50. | ముసునూరి (నాటకం) | ఇందుశేఖర్ |
| 51. | ఇతిహాసిక | ఇందుశేఖర్ |
| 52. | గోలకొండ (నాటకం) | ఇందుశేఖర్ |
| 53. | రామాయణం | ఇందుశేఖర్ |
| 54. | డోళ్ల కునిత | డా. బాలాజీ |
| 55. | గారడి గొంబె | డా. బాలాజీ |
| 56. | పూజా కునిత | డా. బాలాజీ |
| 57. | పోతురాజు | శిశుమందిర్ |
| 58. | చెక్క భజన | శిశుమందిర్ |
| 59. | కూడిపూడి నృత్యం | శిశుమందిర్ |
| 60. | అభినయ | శిశుమందిర్ |
| 61. | సంభాల్‌పురి నృత్యం | – |
| 62. | శబరి–రాముడు | దావు సంతోష్ |


LokManthan
BHAGYA NAGAR
2024

| | | |
|---|---|---|
| 63. | గుహుడు-రాముడు | దావు సంతోష్ |
| 64. | పౌరాణిక ప్రదర్శన | దావు సంతోష్ |
| 65. | చత్తీస్‌గఢ్ | రికీ క్షత్రియ |
| 66. | జాల | ఉమ |
| 67. | తప్పెటగుళ్లు | రామ్‌కుమార్ |
| 68. | కీలుగుర్రాలు | రామ్‌కుమార్ |
| 69. | గరగ నృత్యం | రామ్‌కుమార్ |
| 70. | ఉరుములు | రామ్‌కుమార్ |
| 71. | వీరనాట్యం | రామ్‌కుమార్ |
| 72. | జముకు కథ | రామ్‌కుమార్ |
| 73. | జాలరి నృత్యం | రామ్‌కుమార్ |
| 74. | అర్ధనారీశ్వర | పవన్ |
| 75. | మాకు | టీవీ రంగయ్య |
| 76. | మర్రిచెట్టు | టీవీ రంగయ్య |
| 77. | బైగా నృత్యం | అర్జున్‌సింగ్ దుర్వా |
| 78. | కృష్ణప్రియ | నందితా బెనర్జీ |
| 79. | బొండా | సతీశ్ |
| 80. | గాయత్రి | బిజయ్‌కుమార్ |
| 81. | నృత్యం | నాగేశ్వరన్ |
| 82. | కీర్తన | పంచీస్ ప్రధాన్ |
| 83. | మహాన్ | శ్రీలత |
| 84. | దాస | శ్రీనివాస్ యాదవ్ |
| 85. | నృత్య నాటిక | డా. తనిన్‌లయమ్ |
| 86. | వందేమాతరం | డా. కిరణ్మయి |
| 87. | కూచిపూడి | డా. రమాదేవి |
| 88. | కూచిపూడి | డా. వనజా ఉదయ్ |
| 89. | భరతనాట్యం | ప్రమోదా రెడ్డి |
| 90. | భరతనాట్యం | గీతా గణేశన్ |
| 91. | కథక్ | సంజయ్ కుమార్ |
| 92. | కథక్ | టి. రవీంద్రరాజు |
| 93. | పేరిణి | రజిత్‌కుమార్ |
| 94. | పేరిణి | సంతోష్ |
| 95. | మోహినీ ఆట్టం | డా. బిజన |
| 96. | ఆంధ్రనాట్యం | పేరిణికుమార్ |
| 97. | ఆంధ్రనాట్యం | పేరిణి నివాస్ |
| 98. | ఒడెస్సీ | దేవర్షి పట్నాయక్ |
| 99. | కరకట్టం | ఏ రాము |
| 100. | కాంగ్రా బృంద నాట్యం | సంగీత |
| 101. | గోండు చిత్రలేఖనం | సంగీత |
| 102. | హిమాన్షి | వెంకటరెడ్డి |
| 103. | జోరాబరి | ప్రజ్ఞా శ్రీనివాస్ |
| 104. | సృజనాత్మక కళ | ప్రజ్ఞా శ్రీనివాస్ |
| 105. | సంఘ కా సిల్వేందం | ప్రజ్ఞాశ్రీనివాస్ |
| 106. | బర్నోమల | ప్రజ్ఞా శ్రీనివాస్ |
| 107. | మిజో కళారూపం | ప్రజ్ఞా శ్రీనివాస్ |
| 108. | భరతనాట్యం | రచనా నారాయణ |
| 109. | జాలా | పద్మా కల్యాణి |
| 110. | ఛందాలిక | సునీత |
| 111. | అష్టావధానం | మాడుగుల నాగఫణిశర్మ |
| 112. | గౌరవయ్యలు | రామ్‌కుమార్ |
| 113. | రొమోవ్ బృందం | రఘు |
| 114. | ధింసా | ఆర్ ప్రకాశ్ |
| 115. | ఒగ్గు | ఆర్ ప్రకాశ్ |
| 116. | జమ్ము కశ్మీర్ నృత్యం | తోషి లుందుప్ |
| 117. | అమన్ సాహు | అమన్ సాహు |
| 118. | డోంగ్రియా | సతీశ్ |
| 119. | తప్పెటలు | ఆర్ ప్రకాశ్ |
| 120. | గరగలు | ఆర్ ప్రకాశ్ |
| 121. | బింద్ల కథ | ఆర్ ప్రకాశ్ |
| 122. | చెక్క భజన | ఆర్ ప్రకాశ్ |
| 123. | తోలుబొమ్మలాట | ఆర్ ప్రకాశ్ |
| 124. | జడ కోలాటం | ఆర్ ప్రకాశ్ |
| 125. | చిడతలు | ఆర్ ప్రకాశ్ |
| 126. | భరతనాట్యం | ఆర్ గౌతమి |
| 127. | వేణువాద్యం | డా. జయప్రద |
| 128. | ఓనమ్ జానకి వేదుల | డా. జయప్రద |
| 129. | నాందేడ్ కళారూపం | అంజలి దేశ్‌ముఖ్ |
| 130. | నవదుర్గ నృత్యం | సుజాత |
| 131. | జుగల్‌బందీ | - |
| 132. | గారడి | సీతారామ్ |
| 133. | కొమురం భీమ్ నాటకం | ఇందుశేఖర్ |
| 134. | కొమ్మదాసరి | రామ్‌కుమార్ |
| 135. | భగవద్గీత (నృత్య రూపకం) | తిరుమలేశ్ |
| 136. | దేవరాట్టం | కుమార్ |



తోలుబొమ్మలు

నవంబర్ 24, 2024, ముగింపు సభ



LokManthan
BHAGYA NAGAR
2024

# గ్రామాలకు లోక్

గత రెండువేల ఏళ్లుగా ప్రయోగాలు చేస్తూ విఫలమౌతూనే ఉన్నవారికి మనం స్పందించాల్సిన అవసరం లేదు. మన దృష్టి తప్పుడు కథనాలలో చిక్కుకుపోతే, లేదా వాటిని ఎదుర్కొంటున్న మన ప్రజలకు మార్గదర్శనం చేయడంపై ఉండాలి. అంతర్జాతీయ వేదికపై మనం మనదైన పద్ధతిలో, మనం ముందస్తుగా నిర్వచించిన కొలమానాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డా. మోహన్ భాగవత్ స్పష్టం చేశారు.

శాశ్వతమైన భారతీయ భావనలైన ధర్మం, సృష్టిపై లోతైన దృష్టికోణం ఏమిటో ముగింపు ప్రసంగంలో డా. భాగవత్ అందించారు. ప్రపంచం తన గమ్యం గురించి ఆలోచించకుండా ముందుకు పరుగులు తీస్తున్నప్పుడు, భారత్ ఐక్యత, ఐక్యతకు సంబంధించిన లోతైన సత్యాలపై ఆలోచించిందన్న విషయాన్ని ఆయన చెప్పారు.

"లోక్ (ప్రజల), సృష్టి, ధర్మ మూలాలు అన్నీ సమకాలికమైనవని డా॥ భాగవత్ అన్నారు. ఈ మూడూ సహజీవనం చేస్తూ, కాలాంతం వరకు ఉనికిలో ఉంటాయని, అందుకే అవి 'సనాతనమైనవి' అని అన్నారు. ఈ మూడూ కలసి ఉండటం వల్ల సహజీవనం సాధ్యమైంది. ఈ మూడింటి తోడ్పాటుతోనే అంతా నడుస్తున్నది. మన పూర్వీకులు ఈ సత్యాన్ని గుర్తించారు. ఇది మన ప్రత్యేక వారసత్వం ఏమీ కాదు, మన పూర్వీకులు కనుగొన్నారు కనుక అది సార్వత్రిక సత్యం. మన జీవితం సనాతనమైనది. మన దేశం సనాతనమైనది. మన వస్త్రధారణ మారి ఉండవచ్చు, మన ఆహారపు అలవాట్లు పరిణామం చెంది ఉండవచ్చు కానీ అంతర్గతంగా మనందరం ఒకటిగానే ఉంటాం" అని అన్నారు.

'సముద్రాన్ని మథిస్తున్న సందర్భంలో హాలాహలం ఉత్పన్నమైనట్టు, సవాళ్లు తలెత్తుతాయి. కానీ వాటిని సహిస్తూ, అందరి సంక్షేమం కోసం అమృతాన్ని పంచేందుకు మనం సిద్ధంగా ఉన్నాం,' అని డా. భాగవత్ అన్నారు. లోక్‌మంథన్ చొరవను గ్రామీణ భారతానికి తీసుకువెళ్లాలని పిలుపిస్తూ, క్షేత్రస్థాయి గొంతుకలను వినేందుకు గ్రామాలలో చిన్నస్థాయి సమావేశాలను నిర్వహించాలని కోరారు.




ముగింపు సమావేశంలో సర్‌సంఘచాలక్ సందేశం.

# మంథన్ చింతన

భిన్నత్వంలో కూడా ఏకత్వం ఉంది. ఏకత్వం లేదా ఐక్యత ఉంటే అంతా మనదే అవుతుంది. అందరూ సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే మనం నిజంగా సంతోషంగా ఉండగలం. ఎవరైనా శాంతి, సంతృప్తిని నిజంగా కోరుకుంటుంటే, 'సర్వేభవంతు సుఖినః' స్ఫూర్తి మినహా మరొక మార్గం లేదు. మన దేశంలో, వనరులన్నీ సమాజ యాజమాన్యంలో ఉండేవి, కానీ విదేశీ పాలకులు, ముఖ్యంగా బ్రిటిష్ వారు వచ్చి మన వనరులను దోచుకున్నారు. క్రమంగా ఇది, మనను ప్రస్తుత స్థితికి తెచ్చింది. ఇప్పుడు ఇది మనది అని చెప్పేందుకు మనం నొక్కి చెప్పి, ప్రకటించు కోవలసి వస్తోంది. ఇది దురదృష్టకరం, అవమాన కరం," అని ఆయన అన్నారు.

"స్వంతగా మనను ఓడించగలిగే సామర్థ్యం విదేశీ ఆక్రమణదారులకు లేదు, నేడు కూడా వారు అంత సమర్థులు కాదు. ఇది జరగడానికి కారణం మనం ధర్మం నుంచి పక్కదోవ పట్టడమే. మనం ఎవరో మనం మరచిపోయాం, మన ఆత్మగౌరవాన్ని మరచిపోయాం. మనం ఎందుకు అలా విస్మరించాం? ఎందుకంటే, మన జీవిత లక్ష్యాన్ని మనం కోల్పోయాం. ధర్మం అంటే ఏమిటి? భిన్నత్వం ఉన్నప్పటికీ కలిసి జీవిస్తూ, ప్రయాణించడమే. ధర్మం నిలకడగా ఉంటే, సృష్టి వృద్ధి చెందుతుంది,' అని ఆయన అన్నారు.

" అయోధ్య లేకుండా లోకమంగళ (ప్రజా సంక్షేమ) స్ఫూర్తిని కనీసం భారత్ వరకూ అయినా స్పష్టంగా ఊహించలేమని తన ఆశీర్వచనంలో ఆచార్య మిథిలేష్ నందిని శరణ్‌జీ మహారాజ్ అన్నారు. అందుకే, రాముడి కీర్తిని అభివర్ణిస్తూ అన్న మాటలలో లోకాభిరాముడు అన్న మాట ఎంతో ప్రాచుర్యం చెందిందని, ప్రజలకు, ప్రపంచానికి ఎంతో ప్రియమైన వాడు అని అర్థం అన్నారు. ఆయన ఆశీఃప్రసంగం చేశారు.

మరొక ప్రపంచపు శక్తిపై ప్రతిఫలించే ఇంద్రియా తీతమైన సారం ద్వారా లోక్ వ్యక్తమవుతుంది. అందుకే, భారతీయ తాత్వికత, సర్వం ఖల్విదం బ్రహ్మ (అంతా బ్రహ్మమయమే) అని ప్రకటించింది. ఈ సారాంశాన్ని గ్రహించగలవారు, ఉన్నత, నిమ్నత మధ్య తేడాను గుర్తించి, నిబంధనలను నిర్దేశించి, నిషేధాలను ఏర్పాటు చేయగలరు. ఇంద్రియాతీత సారం లోక్ స్థాయిలో కాలము, ప్రాదేశిక పరిమాణం (టైమ్ అండ్ స్పేస్) ద్వారా వ్యక్తమైనప్పుడు, ప్రకృతి ద్వారా ప్రకటించుకుంటుందని వారికి ఎరుక ఉంటుంది కనుక. అయినప్పటికీ, దీనితో పాటు వికృతులు కూడా ఉద్భవిస్తాయని ఆయన అన్నారు.

భారతదేశం సంస్కృతి ఆధారిత దేశం అని తరచుగా అంటుంటాను. దురదృష్టవశాత్తు, ప్రపంచ ధోరణుల ప్రభావంతో మనం నాగరికతా ఆధారితం అయిన దేశం అవుతున్నాం. నాగరికత అనేది బహిర్గతం, కృత్రిమమైనది కాగా, సంస్కృతి అనేది అంతర్లీనమైంది, ప్రాథమికమైంది. సంస్కృతి సారాన్ని మనం లోతుగా పరిశీలించినప్పుడు, అది ధర్మంలో భాగమై ఉన్నదని కనుగొంటామని ఆయన అన్నారు.

ఉనికిని దాని మూలసారంలో నిర్వహించడమే ధర్మం అన్నారు. ధర్మమంటే ప్రతిదాన్నీ దాని స్వాభావిక రూపంలో స్థిరీకరించే నిబద్ధత. అయితే, సంప్రదాయాలలో తేడాల వల్ల, కాలం, స్థల ప్రభావాల వల్ల, ప్రవర్తనపై ఈ ఒత్తిడులనే ధర్మం అని తప్పుడు ముద్ర వేశాం. ఇదే భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా చర్చలకు దారి తీసింది. ధర్మం ఘర్షణలకు, పోరాటాలకు కారణమవుతోందనే వాదనలు లేవనెత్తారు. కానీ ఇది సత్యం కాదు.

మనం లోక్‌మంథన్‌ను చేపట్టినప్పుడు, ఏమి ఉత్పన్నమవుతుంది? మొదటగా, మనం మథనపు ప్రయోజనాన్ని, లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలి. గట్టిపడిన దానిని మెత్తపరచడం, నలగగొట్టి, ద్రవీకరించి, సరళీకరించడమే మథన సారమని వేదాలు వివరించాయి. ఘనీభవించిన సంప్రదాయాలు, ఆచరణలు లేదా ఉద్వేగాలను మరింత సరళీకరించి, అందుబాటులోకి తేవాలన్నది మంథన్ లక్ష్యం. తరతరాలుగా కొనసాగే పద్ధతులు, సంప్రదాయాలు ఘనీభవిస్తాయి. శరీరంలో గడ్డకట్టిన రక్తంలా ఈ కఠినత ఒక తీవ్రమైన జబ్బులా వ్యక్తమవుతుంది. అలాగే, మనం దేశంలో కొన్ని సంప్రదాయాలు కాలక్రమంలో వక్రీకరణకు లోనయ్యాయి. అయితే, అవి ప్రాచీనమైనవి కనుక, మనం వాటికి మద్దతునిచ్చి, వాటి తరఫున వాదించడం కొనసాగిస్తాం. మథనం అనేది ఘనీభవించిన సంప్రదాయాలను ముక్కలు చేసి, వాటిని మెత్తగా, చర్చకు అనుకూలంగా ద్రవీకరిస్తుంది. అది సమాచారాన్ని సరళీకరించి, వ్యక్తుల మధ్య అవగాహనను ప్రోత్సహిస్తుందని ఆయన చెప్పారు.

తన నాగరికతా సంప్రదాయాలను పునరుద్ధ రించుకొని, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొని, పరిష్క రించడంలో తనదైన పద్ధతిని దృఢపరచు కోవాలన్న పిలుపుతో నవంబర్ 24న లోక్‌మంథన్ భాగ్యనగర్ 2024 ముగిసింది. ★




వేదికపై నందకుమార్, కిషన్‌రెడ్డి, నిర్మలా సీతారామన్, ఆచార్య మిథిలేష్ నందినీ శరణ్, గజేంద్రసింగ్ షెఖావత్

## ప్రజా భద్రత, న్యాయం
### ఒకటవ సమావేశం

# భద్రత, న్యాయం నాటి



'లోక్' అనే పదానికి తెలుగులో 'జానపద'మని అర్థమని, కనుక 'లోక్‌మంథన్'ను 'జనపద మంథనం'గా అనువాదితమవుతుందని ఐఎన్‌డి ఐసిఎలో డీన్, సీనియర్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరాజ్ పాతూరి అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు 'జానపద' అనే పదాన్ని ప్రస్తావించి ఉంటే, దీని ప్రభావం ఐదువేల రెట్లు ఎక్కువ ఉండేదని ఆయన అన్నారు. తెలుగు మాట్లాడేవారికి భద్రత గురించి చెప్పాలనుకుంటున్నాను, ఇప్పుడు 'జానపద భద్రత గురించి మాట్లాడబోతున్నాను అంటూ ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు.

వలసపాలన కాలానికి ముందు గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పెద్ద లేదా పంచాయత్ ముఖియా ఉండేవారు. బ్రిటిష్‌వారు అడుగుపెట్టకముందు, స్థానిక గ్రామీణ న్యాయవ్యవస్థ ఉనికిలో ఉండేది. గత 30 ఏళ్లల్లో నేను అటువంటి అనేక వివాద పరిష్కారాలకు హాజరయ్యాను. భారతదేశంలో మనకు పట్టణ- గ్రామీణ విభజన లేదు, ప్రతి ప్రధాన నగరం కూడా ప్రధానంగా కొన్ని గ్రామాల సముదాయమే. నేటి వరకూ పంచాయతీలు నిర్వహిస్తూనే ఉన్నారు, దానినే మనం 'లోక న్యాయ' అంటున్నామని ఆయన అన్నారు.

ఇక లోక్ సురక్ష విషయానికి వస్తే, గ్రామీణ పహారా లేక భద్రత వ్యవస్థ ఒకటి ఉంది. సాధారణంగా ప్రజలు 'గ్రామీణ వాచ్‌మాన్' అనే పదాన్ని ఉపయోగిస్తుంటారు, అంటే ఆధునిక సమాజాలలోలా ఒక్కరే ఉంటారనే భావన వస్తుందని, కానీ అది తప్పని ఆయన చెప్పారు. తెలుగులో మేం వారిని 'తలారీ' అని పిలుస్తామన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా సంప్రదాయ వ్యవస్థలను పరిరక్షిస్తున్నందున, భారతదేశ వ్యాప్తంగా 'తలారీ' పాత్ర కొనసాగుతోందన్నారు. కొన్ని సందర్భాలలో ఒక గ్రామంలో అనేకమంది తలారీలు ఉండే వారన్నారు. కాశీఖండంలోని 15వ శతాబ్దపు కథనాన్ని ఆయన చెప్పుకొచ్చారు – ఆలయంలో పండ్లను దొంగలించినందుకు ఒక వ్యక్తిని తలారీలు అదుపులోకి తీసుకున్నారట. ఇది ఆరోగ్యవంతమైన భద్రతా వ్యవస్థను సూచిస్తుందంటూ, కేవలం ఈ ఒక్క వ్యవస్థ ఉండేది కాదన్నారు. ఆధునిక భారతదేశానికి ముందు ప్రజలందరూ సాయుధులై ఉండేవారని, ఆత్మరక్షణ సామర్థ్యంతో ఉండడంతో, నేటి ప్రత్యేక పోలీసు వ్యవస్థ వంటి వ్యవస్థ అవసరం ఉండేది కాదన్నారు.

ఈ గ్రామాలలో 'వీరగాళ్లు' అన్న రాళ్లను పూజిస్తారు, అంతిమంగా అవి గ్రామంలో మెజారిటీ ప్రజలు ఆరాధించే దైవాన్ని బట్టి శివుడు లేదా కృష్ణుడికి ప్రాతినిధ్యం వహిస్తాయి. ఈ శిలలే శివుడు లేదా విష్ణు విగ్రహాలుగా మారుతుంటాయంటూ అనేక ఉదాహరణలు చెప్పారు. మన వ్యవస్థలో 'లోక్' అన్నది ఎంత లోతుగా పాతుకుపోయిందో చూపేందుకు కార్గిల్ యుద్ధ సమయంలో ఈ పద్ధతులు కొనసాగడమే ఉదాహరణ అని వివరించారు.

క్రూరమృగాల నుంచి రక్షించడం భద్రతలో ఒక కోణమని, అందులో విజయవంతం అయిన వారిని గ్రామస్తులు గౌరవించేవారన్నారు. మరొక ముఖ్య అంశం, గ్రామాలలోని వ్యాయామశాలలని, ఇక్కడ దండవ్యాయామం, దండయుద్ధం వంటి కార్యకలాపాలు కొనసాగేవని అన్నారు. గ్రామంలో ఊరేగింపులు జరిగే సమయంలో వీటిని

## వృద్ధి పట్ల ప్రజా భావన, ప్రక్రియ
### రెండవ సమావేశం

# వికాసమే అభివృద్ధికి కొలమానం

ప్రస్తుతమున్న అభివృద్ధి అనే భావన సమాజాన్ని జడపదార్థం చూడటం వల్లనే సమస్యలు పెరుగుతున్నాయని సంస్కార శిక్షణ సంస్థాన్ వ్యవస్థాపకులు, ఐఐటి కాన్పూర్ ప్రొఫెసర్ భగాడియా అన్నారు. మనం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల గురించి మాట్లాడుతూ, సున్నా దారిద్ర్యం లక్ష్యంగా పెట్టుకుంటామని కానీ, 1990 నుంచి 2024 వరకు దారిద్ర్యం అనేది కొనసాగడమే కాదు అనేక దుష్ఫలితాలతో కొనసాగుతోందని ఫలితాలు చూపుతున్నాయన్నారు. జీడీపీలో పెరుగుదల అన్నది సంపన్నులకు, పేదలకు మధ్య అంతరాన్ని పెంచిందని, కనుక భారతదేశంలో అభివృద్ధిని భారతీయ భావన అయిన వికాస్ ద్వారా అర్థం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. వికాస్ అన్నది కేవలం భారత్‌కే కాక ప్రపంచమొత్తానికీ అని అన్నారు.

ఇక్కడ అభివృద్ధికి అవకాశం ఉండటానికి కారణం సహజీవనమేనని, ప్రతి అణువుకూ నాలుగు చర్యలు – తెలుసుకోవడం, ఆమోదించడం, అర్థం చేసుకోవడం, పాటించే అవకాశం ఉంది. ప్రతి అణువులోనూ అభివృద్ధిని ఇలా చూస్తారు.

సత్యమన్న భావనే అభివృద్ధికి పునాదిగా ఉంటుందని శివగంగ ఆశ్రమ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మహేష్ శర్మ పేర్కొన్నారు. మన సంప్రదాయంలో ఏమిటీ భావన అంటే–'ఏకం సత్ విప్రః బహుదావదంతి'–అనేక ఆలోచనలు ఉండవచ్చు, కానీ మనం వాటన్నింటినీ కలిపి ఉంచగలము. ప్రతి ఒక్కరి హృదయంలో సమాన భాగస్వామ్యంతో తన ప్రజలు సంతోషంగా జీవించేలా రాజ్యం ఉండాలి. భావనలు రుజువు చేయవచ్చు కానీ విశ్వాసాలను చేయలేం. మనం అభివృద్ధి చెందామని మనం ఎలా విశ్వసించగలం? అని ఆయన ప్రశ్నించారు. మనసులను గెలుచుకోవడమే అభివృద్ధి భావన అని, అందరూ వృద్ధి చెందేలా సమాజాన్ని నిర్మించాలని అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని ఝబువాలోని హాతిపావ కొండల వద్ద భూమాతను సేవించేందుకు 15,000 గ్రామాలకు చెందిన వారు కలిసి వచ్చే సంప్రదాయమైన హల్మా గురించి ఒక వీడియో ప్రదర్శన జరిగింది. వీరందరూ నిస్వార్థ స్ఫూర్తితో తమ స్వంత వనరులను ఉపయోగించుకొని నీటి పరిరక్షణ కోసం పని చేసేందుకు వెళ్లడం కనిపిస్తుంది. ఈ గిరిజనులు పరోపకారం కోసం వచ్చి, భవిష్యత్ తరాల కోసం పూర్వీకుల పాత్ర పోషించడం కనిపిస్తుంది. ఒక సమాజం ఇటువంటి స్ఫూర్తితో నిర్మాణమైనప్పుడు అభివృద్ధి జరుగుతుంది. లోక్ అన్న భావన అభివృద్ధి ప్రక్రియే.

హల్మాలో ఆనకట్టలు, చెరువులు, బావులు, ఇతర నిర్మాణాలు కట్టడం కనిపిస్తుంది. ఇది ఝబువాల నుంచి ఒక ఉదాహరణ మాత్రమే. వీరిని మనం వెనుకబడినవారిగా భావిస్తాం. వారి పరోపకార స్వభావం, నిస్వార్థత అన్నవే ఆదర్శ అభివృద్ధి భావన. మౌనం లేదా నిశ్శబ్దమనే సెంటిమెంటును అర్థం చేసుకునేదే అభివృద్ధి చెందిన సమాజం. అలాంటి సమాజం ఏర్పడినప్పుడు, దానిని సుస్థిరంగా ఉంచడం

# విలువలు

ప్రదర్శిస్తుండేవారన్నారు. కత్తులు, లాఠీలు, గదలు వంటివాటిని ఆరాధిస్తారని, అంటే సాయుధీకరణను గ్రామీణులు ప్రోత్సహించేవారని అన్నారు.

'లోక్'లో ఉన్నదే 'శ్లోక్'లో కూడా ఉందని సీనియర్ విద్యావేత్త, ఇండాలజిస్టు డా॥ శ్రీకృష్ణ జుగ్ను పేర్కొన్నారు. అన్ని గ్రంథాలు, సంప్రదాయాలూ కూడా సమాజంలో భాగమని, మను, కమండక్, చాణక్య, సప్తర్షి వంటివారు రచించిన విధానపరమైన గ్రంథాలు అన్నీ కూడా సమాజానికి చెందినవేనని వివరించారు. ఈ జ్ఞాపకాలన్నీ మన సమాజం చుట్టూ ఉన్నాయని, ఇందులో భద్రత, న్యాయం అనేవి ముందుంటాయని ఆయన అన్నారు. ఇటువంటి ఆచరణలు అన్నింటినీ సమాజప జ్ఞానంగా వరాహమిహిరుడు 'బృహత్ సంహిత' అనే గ్రంథంలో పొందుపరిచాడని ఆయన వివరించారు.

సమాజం సంప్రదాయం, నమ్మకాలలో మనకున్న న్యాయాన్ని తప్పుదోవ పట్టించలేరు. ఉదాహరణకు, గుజరాత్‌కు సంబంధించిన మల్లపురాణంలో మల్లులు సమాజాన్ని ఎలా రక్షించేవారో వివరిస్తుంది. మానసోల్లాస్ కూడా ఇదే సందేశాన్ని ఇస్తుండగా, బృహద్ యాత్ర కూడా అదే బోధిస్తుంది. లఘుయాత్ర, దీర్ఘయాత్ర, బృహద్ యాత్ర అన్న వరాహమిహిరుని రచనలు దీనిని పట్టి చూపుతాయి. అనేక కులాలు ఇక్కడ ఉనికిలో ఉండటానికి కారణం వారు భద్రతకు హామీ ఇవ్వడమేనన్నారు. రాజస్థాన్‌లో సాన్సీ, మోగియా, కంజర్, బావ్రీ, పార్ధీ వంటి సమూహాలు భద్రత కోసం సరిహద్దులలో స్థిరపడ్డారన్నారు. నేటికి కూడా, గ్రామీణులు వారిని గుర్తిస్తారని, నగరాలకు వచ్చిన మనం, పెద్ద కార్యక్రమాలు జరిగిన సందర్భంగానే వారిని గుర్తు చేసుకుంటామన్నారు.


నేడు మీరు లోక్‌సురక్ష, న్యాయ గురించి విన్నారు. మొదటగా నేను లోక్‌మంథన్ ద్వారా రుద్రమదేవికి నివాళులు అర్పిస్తున్నానంటూ సమావేశానికి అధ్యక్షత వహించిన జెఎన్‌యు విసి ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ అన్నారు. ఫెమినిజానికి విలువనిచ్చే సమాజంలో మనం ఉన్నామని, ఫెమినిజం గురించి బోధించేందుకు మనకు పాశ్చాత్య బృందాలు అవసరం లేదని అన్నారు. మన దేవుళ్లందరినీ వారి భార్యల పేరుతో కలిపి సీతాపతి, ఉమాపతి, లక్ష్మీపతి అంటూ సంబోధిస్తామని, అటువంటి మనకు ఎవరూ ఫెమినిజాన్ని బోధించనవసరం లేదని అన్నారు. భారతీయ చరిత్రలో మహిళా శక్తిని ప్రదర్శిస్తూ తనకు అన్యాయం జరిగినప్పుడు పాండ్య సామ్రాజ్యాన్ని కన్నగి ధ్వంసం చేసిందని సంగమ సాహిత్యంలో ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. చోళ, మరాఠా వంటి భారతీయ వంశాలు మన సంస్కృతిని సముద్రాల ద్వారా వాయువ్య ఆసియా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో వ్యాప్తి చేశాయి. మనం ప్రపంచ స్థాయిలో మానవ భద్రత గురించి మాట్లాడినప్పుడు, ఆ భానను మన నుంచే తీసుకుని ఉంటారని భావిస్తాను. జెఎన్‌యు చరిత్రలో 'కమ్యూనిస్టు ఆర్కియాలజీ' అనే పాఠ్యాంశం లేదని, కానీ ఇప్పుడు దానిని జతపరి చామని అన్నారు. లోక్‌మంథన్ అన్నది పాత సంప్రదాయాలను, కొత్తవాటితో మిళితం చేయడమేనని, ఈ భావనల గురించి ఇక్కడ మాట్లాడి వదిలేయ కుండా ఈ జ్ఞానాన్ని యువ తరానికి తీసుకువెళ్లాలని, ఇది సమగ్రమైనది కావడం వల్ల ఎంతో ముఖ్య మైనదని ఆమె అన్నారు. ★

LokManthan
BHAGYA NAGAR
2024




ఇది ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు సాగిన కార్యక్రమం. టెంపుల్ ఎకానమి అనే అంశం మీద సందీప్ సింగ్ ప్రధానోపన్యాసం చేశారు. కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా. లింగమూర్తి వికసిత భారత్ అనే అంశం మీద ప్రసంగించారు.

సాయంత్రం 4.30 నుంచి 5.45 వరకు జరిగిన కార్యక్రమంలో హిందూ కళాదృష్టి అనే అంశం మీద ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ప్రసంగించారు. తరువాత డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డా. అభిషేక్ రిచాహారియా స్వదేశీ విజ్ఞానశాస్త్ర ఉద్యమం అనే అంశం మీద ప్రసంగించారు. రాత్రి 6 నుంచి 7 గంటలవరకు జరిగిన కార్యక్రమంలో పంచ పరివర్తన అన్న అంశం మీద ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత కార్యకారిణి సదస్యులు డా. మన్మోహన్ వైద్య ప్రసంగించారు.



ఎలా అని చర్చించడం సమంజసమే కదా?

భారతీయ అభివృద్ధి వాస్తవ స్ఫూర్తి మూర్తీభవించిన భిల్ సమాజాన్ని తన అధ్యక్షోపన్యాసంలో ఐసిఎస్ఎస్ఆర్ మాజీ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా॥ జె.కె. బజాజ్ కొనియాడారు. ఆయన ఝబువా ప్రాంతపు సవాళ్లను, ముఖ్యంగా నీటి నిర్వ హణకు సంబంధించిన వాటిని పట్టి చూపారు. అయినప్పటికీ, భిల్లులు తమ శక్తిసామర్థ్యాలను, వ్యవసాయంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ నాణ్యత కలిగిన గోధుమలను సాగు చేస్తారని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కొనసాగే సామర్థ్యాన్ని కొనియాడుతూ, వ్యవసాయం పట్ల వారి నిలకడైన వైఖరిని సంప్రదాయంలో పాతుకుపోయిన అభివృద్ధికి ఉదాహరణగా డా॥ బజాజ్ పట్టి చూపారు.

భారత్‌లో అభివృద్ధి అంటే ఏమిటి? అది ఏమిటో భారతీయ ప్రజలకు తెలుసు, ఎందుకంటే అది వారి సంస్కృతి, సంప్రదాయంలో నాటుకొని ఉండడమేనన్నారు. దీనిని అర్థం చేసుకునేందుకు మూడు మార్గాలు ఉన్నాయి – సాంకేతికంగా, రెండవది ప్రత్యక్షంగా చూడటం కోసం ప్రజల్లోకి వెళ్లడం, మూడవది బ్రిటిష్‌వారి రాకకు ముందు భారతీయ సమాజాల జీవన విధానం ఎలా ఉండేది, వ్యవస్థ ఏమిటి అనేది అర్థం చేసుకోవడం. ఇక్కడ మనం చూసే భావనలు ఏమిటి? అభివృద్ధి జరిగిందా?

మొదటగా, ఈ అభివృద్ధి చెందిన గ్రామాలకు ప్రస్తుత అవసరాలకన్నా మూడు నుంచి ఆరు రెట్ల తలసరి ఉత్పత్తి ఉంది. ఇక్కడ మీకు ఆలయాలు, బావులు, చెరువులు కనిపిస్తాయి అని ఆయన వివరించారు. ★

వ్యాసకర్తలు:
కె. సురేందర్, డి. అరుణ, ఎన్. ఆయూష్, బి.ఎస్. శర్మ కె.కె.వి. శర్మ, జి.ఎన్.ఆర్.,
ఫోటోలు : ఎన్.రవీంద్ర, సాయి వరప్రసాద్ చిగుళ్ల కుమార్




తెలుసుకుందాం

## పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం మద్దిమడుగు



తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా, పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో ఈ ఆలయం వెలిసింది. పబ్బతి అంటే గిరిజనుల భాషలో ప్రసన్న, శాంతమూర్తి అని అర్థం. అమ్రాబాద్ నుండి 45 కిలోమీటర్ల దూరంలో, ఇప్పలపల్లి నుండి 09 కిలోమీటర్ల దూరంలో నల్లమల లోతట్టు, అటవీ ప్రాంతంలో ఆంజనేయ స్వామివారు స్వయంగా వెలసినట్లు ప్రతీతి. చైత్ర శుద్ధ పౌర్ణమి, కార్తిక మాసాలలో ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు.

కథ

## అహంకారం!



ఒక అడవిలో ఏనుగుల గుంపు ఉండేది.

ఒక ఏడాది వర్షాలు కురవక అడవిలో నీటి ఎద్దడి వచ్చింది.

వాగులు, కుంటలు ఎండిపోయాయి. ఏనుగుల గుంపు దాహంతో అల్లాడిపోయింది.

నీటిని వెతుక్కుంటూ అడవిని వదలి బయటకొచ్చాయి. దూరంగా ఇసుకలో వాటికి నీరు ఉన్నట్టు కనిపించింది.

సంతోషంతో అక్కడికి పరుగుపెట్టాయి. తీరా అక్కడికి వెళ్లేసరికి నీరు లేదు. మళ్లీ అక్కడి నుంచి చూసే సరికి దూరంగా నీరు అలలు కొడుతున్నట్లు కనిపించింది. మళ్లీ అక్కడకు పరుగుపెట్టాయి. అక్కడ కూడా నీరు లేకపోవడంతో నీరసించిపోయాయి.

ఏనుగుల కష్టం.. పక్కనున్న తుప్పల్లోంచి చూస్తున్న ఓ కుందేలు వాటి ఎదురుగా వచ్చి ఇలా చెప్పింది.

“చాలా సేపటి నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. నీటికోసం చాలా

### పద్యము

అసువినాశమైన నానంద సుఖకేళి
సత్యనిష్ఠపరుని సంతరించు
సత్యనిష్ఠజూడ సజ్జన భావంబు
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం: సత్యనిష్ఠాపరుడు తన ప్రాణాలు పోగొట్టుకోవడానికైనా ఆనందంగా సిద్ధపడతాడుగానీ, అసత్యమాడటానికి మాత్రం అంగీకరించాడు. అటువంటి సత్యవంతుడే సజ్జనుడు. పూజ్యుడు, చిరస్మరణీయుడు.

### శ్లోకము

హిందవః సోదరాః సర్వే,
నహిందుః పతితోభవేత్
మమ దీక్షా హిందురక్షా,
మమ మంత్రం సమానతా

భావం : హిందువులందరూ సోదరులు. ఏ హిందువు నీచుడు, పతితుడు కాజాలడు. హిందూ సంరక్షణమే నా దీక్ష. సమానత్వమే నా మంత్రం.

### జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| వడోదర | కేరళ |
| లాతూర్ | కర్ణాటక |
| ముస్సోరి | మహారాష్ట్ర |
| మంగళూరు | ఉత్తరాఖండ్ |
| మున్నార్ | గుజరాత్ |

సమాధానాలు : వడోదర–గుజరాత్; లాతూర్–మహారాష్ట్ర; ముస్సోరి–ఉత్తరాఖండ్; మంగళూరు–కర్ణాటక; మున్నార్–కేరళ.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### బసంతీదేవి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు చిత్తరంజన్ దాస్ సతీమణి బసంతీదేవి. ఈమె 1880 మార్చి 23న జన్మించారు. భర్త అడుగుజాడల్లోనే ఈమె కూడా శాసనోల్లంఘన, ఖిలాఫత్ ఉద్యమాల్లో పాల్గొన్నారు. తిలక్ స్థాపించిన స్వరాజ్ ఫండ్ కోసం జల్పాయ్‌గురిలో బంగారు ఆభరణాలను, 2000 బంగారు నాణేలనూ సేకరించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. సహాయ నిరాకరణ ఉద్యమంలోనూ పాల్గొన్నారు. ఉద్యమంలో భాగంగా అనేకసార్లు అరెస్ట్ అయ్యారు. స్వాతంత్ర్యానంతరం సమాజసేవలో నిమగ్నమయ్యారు. 1974 మే 7న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అతి చిన్న పక్షి ఏది?
2. ఆనందీ బెన్ పటేల్ ఏ రాష్ట్రానికి సీఎంగా పనిచేశారు?
3. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

సమాధానాలు : 1. హమ్మింగ్ బర్డ్; 2. గుజరాత్; 3. అక్టోబర్ 16



కష్టపడుతున్నారు. మీరు ఎండమావిని చూసి నీరు అనుకుంటున్నారు. ఇక్కడికి దగ్గరలో ఒక చెరువు ఉంది. అక్కడికి వెళ్లి మీ దాహం తీర్చుకోండి" అని సలహా ఇచ్చింది.

కుందేలు మాటలు విన్న ఏనుగులకు కోపం వచ్చింది.

మేం తెలివితక్కువ వాళ్లలా కనిపిస్తున్నామా..? అంటూ అహంకారంతో ఒక ఏనుగు కోపంతో కుందేలును తొండంతో పట్టుకుంది.

ఎంత వేడుకున్నా వినకుండా దానిని నేలకేసి కొట్టింది. ఆ దెబ్బకు కుందేలు ప్రాణం విడిచింది. ★

## మెదడుకు మేత

కుడితి తాగదు, మేత మేయదు, కానీ కుండకు పాలిస్తుంది?

జవాబు : కొబ్బరిచెట్టు


## మంచిమాట

మిత్రుడు ఆనందంగా ఉన్నప్పుడు ఆహ్వానిస్తే వెళ్లాలి. కష్టాలలో ఉన్నప్పుడు పిలవకున్నా వెళ్లాలి!




# వారఫలాలు

**9-15 డిసెంబర్ 2024**




సింహంభట్ల సుబ్బారావు

6300674054




**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కుటుంబసభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. దేవాలయాల సందర్శన. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. మీ అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నత హోదాలు. రచయితలు, రాజకీయవర్గాలకు మరింత అనుకూలపరిస్థితులు. 14,15తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.



**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలు చేపడతారు. బంధువులు, శ్రేయోభిలాషుల నుంచి కీలక సమాచారం. ఆస్తి వివాదాలు తీరతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. సోదరులతో సఖ్యత నెలకొంటుంది. వ్యాపారులు ఉత్సాహంగా ముందుకు సాగి లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు శుభవార్తలు. క్రీడాకారులు, పారిశ్రామికవర్గాలకు విదేశీయానం. 12,13 తేదీల్లో ఆస్తి వివాదాలు. ప్రయాణాలలో ఆటంకాలు. విష్ణుధ్యానం మంచిది.



**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

అందరిలోనూ మరింత గుర్తింపు లభిస్తుంది. ఆదాయం పెరిగి అప్పులు తీరతాయి. కుటుంబ సభ్యుల సహకారంతో ముందడుగు. నిరుద్యోగులకు ఊహించని ఇంటర్వ్యూలు. గృహం కొనుగోలు యత్నాలు. వ్యాపా రులకు అధికలాభాలు దక్కే ఛాన్స్. ఉద్యోగులు పైస్థాయి వారి ప్రశంసలు. వ్యవసాయదారులు, కళాకారులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. 9,10 తేదీల్లో వివాదాలు. ఆరోగ్య, కుటుంబ సమస్యలు. కనకదుర్గాదేవిని స్మరించండి.



**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. కార్య క్రమాలు అనుకున్న రీతిలో సాగుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. అదనపు రాబడి ఉంటుంది. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులు తమ సత్తా చాటుకుంటారు. రచయితలు, కళాకారులకు ఆత్మీయ సన్మానాలు. 11, 12 తేదీల్లో బంధువులతో తగాదాలు. ఆరోగ్య సమస్యలు. ఆకస్మిక ప్రయాణాలు. నృసింహస్తోత్రాలు పఠనం ఉత్తమం.



**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

విద్యార్థులు, నిరుద్యోగులకు కొత్త అవకాశాలు. దేవాలయాల సందర్శన. కాంట్రాక్టర్లకు అనుకూలం. వాహనయోగం. ఎంతటి వారినైనా మాటలతో ఆకట్టుకుంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రోత్సాహం. వైద్యులు, రాజకీయ వర్గాలకు ఊరట కలిగించే సమాచారం రావచ్చు. విదేశీపర్యటనలు. 12,13 తేదీల్లో దూరప్రయాణాలు. అనారోగ్యం. కనకధారా స్తోత్రాలు పఠించండి.



**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

బంధువులు ఆపద్బాంధవులుగా ఆదుకుంటారు. కష్టాల నుంచి గట్టెక్కుతారు. కొత్త కాంట్రాక్టులు పొందుతారు. రాబడి ఆశాజనకం. వాహన సౌఖ్యం. వివాహయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు అనూహ్యమైన ప్రగతి. క్రీడాకారులు, కళాకారులకు కొత్త అవకాశాలు లభిస్తాయి. 14,15 తేదీల్లో వివాదాలు. అనారోగ్యం. మనశ్శాంతి లోపిస్తుంది. నవగ్రహస్తోత్రాలు పఠించండి.



**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

శ్రేయోభిలాషుల నుంచి శుభవర్తమానాలు. పడిన కష్టానికి ఫలితం. విద్యార్థులు అనుకున్నది సాధిస్తారు. సమాజంలో పలుకుబడి. గృహ, వాహనయోగాలు. వ్యాపారులకు మరింత ఉత్సాహం. ఉద్యోగులు చికాకుల నుంచి బయట పడతారు. రాజకీయవేత్తలు పదవులు పొందుతారు. 14,15 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. దూరప్రయాణాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.




**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. బంధువర్గంతో తగాదాలు తీరతాయి. విద్యార్థుల నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. చిరకాల ప్రత్యర్థులు అనుకూలురుగా మారతారు. ఉద్యోగులు కోరుకున్న మార్పులు ఉండవచ్చు. రచయితలు, రాజకీయ వేత్తలకు చిక్కులు వీడి ఉపశమనం లభిస్తుంది. 10,11 తేదీల్లో వృథా ఖర్చులు. కొన్ని ఒప్పందాలువాయిదా. ఆంజనేయ దండకం పఠించండి.



**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

పరిస్థితులు అనుకూలిస్తాయి. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని మంచీచెడ్డా విచారిస్తారు. కాంట్రాక్టర్లకు అనుకూలమైన సమయం. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులు విధుల్లో ముందడుగు వేస్తారు. వైద్యులు, రాజకీయవేత్తలకు ఆహ్వానాలు అందుతాయి. 11,12 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. మనశ్శాంతి లోపిస్తుంది. బాధ్యతలు పెరుగుతాయి. శ్రీరాఘవేంద్రస్వామిని స్మరించండి.




**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం నిరుత్సాహపరుస్తుంది. కష్టానికి తగ్గ ఫలితం అంతగా కనిపించదు. కాంట్రాక్టర్లకు కొంత నిరాశాజనకంగా ఉంటుంది. దేవాలయాల సందర్శన. ఇంటాబయటా ఒత్తిడులు రావచ్చు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. దూరప్రయాణాలు. నిరుద్యోగులకు నిరాశాజనకం. వ్యాపారులకు చిక్కులు. ఉద్యోగులు పనిభారంతో ఉక్కిరిబిక్కిరి. 12,13 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలబ్ధి. కుటుంబసౌఖ్యం. శివాష్టకం పఠించండి.



**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

అప్పులతో వివాదాలు తీరతాయి. విద్యార్థుల అంచనాలు నిజమవుతాయి. దేవాలయాల సందర్శన. వాహనాలు కొంటారు. ఉద్యోగ యత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు అధిక లాభాలు. వ్యవసాయదారులు, కళాకారులకు విశేషంగా కలసివస్తుంది..14,15 తేదీల్లో వివాదాలు. ప్రయాణాలలో ఆటంకాలు. ఆరోగ్య సమస్యలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.



**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం ఆశించినంతగా ఉండి అవసరాలు తీరతాయి. భూములు, వాహనాలు కొంటారు. నిరుద్యోగులు ఉద్యోగాలు సాధిస్తారు. కొన్ని వివాదాలు, సమస్యలు తీరతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. దేవాలయాల సందర్శన. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు విధి నిర్వహణలో పొరపాట్లు సరిదిద్దుకుంటారు. రచయితలు, కళాకారుల యత్నాలు ఫలిస్తాయి. 10,11 తేదీల్లో అనుకోని ఖర్చులు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

# పదరసం-491

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | | | 5 |
| | | | | 6 | | | | | |
| 7 | 8 | | | | | | | 9 | |
| | | | 10 | | 11 | | | | |
| 12 | | | | | | | 13 | | |
| | | | 14 | | | | | | |
| 15 | 16 | | | | | 17 | 18 | | 19 |
| | | | 20 | | 21 | | | | |
| | | | | | | | 22 | | |
| 23 | | | | 24 | | | | | |

## ఆధారాలు

**అడ్డం**


1) గగుర్పాటు, రోమాంచితం (5)
4) ఒప్పుకోక పోవడం, భేదాభిప్రాయం (4)
6) విద్యార్థుల ప్రతిభాపరిశీలన తిరగబడింది (3)
7) కలిసినది (3)
9) పోటీ(యుద్ధం) జరుగు ప్రదేశం (2)
10) కలత (4)
12) సరిపోని (4)
13) తాను రుచిచూసిన పండ్లను శ్రీరామునికి ఇచ్చిన ధన్యురాలు (3)
14) వేగు, గూఢచారి (3)
15) విమోచనం, వదలుట (4)
17) అజ్ఞాతవాసంలో భీముని పేరు (4)
20) తిరగబడ్డ అధికారం, అజమాయిషీ (3)
22) పగిలిన కుండ (3)
23) గొంతులో కొండనాలుక ఉండేచోటు (3)
24) వయసుతోవచ్చే గౌరవపూర్వక అధికారం (4)

**నిలువు**

1) భూమి (3)
2) ఉమ్మడి వ్యవసాయం, పెద్ద సేద్యభూమిలో ఒక భాగం (3)
3) ఇప్పుడు పాకిస్తాన్లో ఉన్న అతిప్రాచీన భారతీయ విశ్వవిద్యాలయం (4)
4) కీడు (4)
5) చర్మం మొద్దుబారే తాత్కాలిక జబ్బు (3)
8) పైకొచ్చిన శబ్దం (3)
9) పూర్తి బహిర్గతం (5)
10) చేయిచేయి కలపడం (తెలుగులో షేక్ హాండ్) (5)
11) పెళ్లికొడుకు (3)
12) శక్యం (3)
16) పైకొచ్చిన బంగారు పిచ్చుక (4)
18) పటిక బెల్లం ముక్కలైంది (4)
19) వేమన ఊరుగా చెప్పేది తలక్రిందులైంది (4)
21) మనుచరిత్ర రచించిన మహాకవి తడబడ్డాడు (3)

## పదరసం - 490 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| చే[1] | బ | దు[2] | లు | | ఉ[3] | దా[4] | హ | ర[5] | ణ |
| టి | | త్త | | ఋ[6] | | పు | | గ | |
| వా | | | డ[7] | వ్వ | స[8] | | చె[9] | దా | రం[10] |
| టం[11] | లా[12] | బ | ఉ | | ము[13] | రం | మ్మ | | ని |
| | భ | | మ్మ[14] | ని[15] | దా | | చె | | రం |
| | న | | | దా | | ఉ[16] | క్క | పో[17] | త |
| అ[18] | ష్టా | వ | ధా[19] | నం | | పా | | రం | |
| | లు | | న్య | | స[20] | ధ్యా | | బో | |
| ఈ[21] | | ధి[22] | అ | కం[23] | | యు[24] | వ | కు | డు[25] |
| తి[26] | మి | రం | | తి[27] | న్న | డు | | | బీ |



మూడేళ్ల క్రితం వచ్చిన 'పుష్ప' సినిమా తెలుగు రాష్ట్రాలలో కంటే ఉత్తరాదిన ఎక్కువ రీ-సౌండ్ చేసింది. దాంతో ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ జాతీయ అవార్డులను అందుకున్నారు. ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్‌ను వరల్డ్ వైడ్ కలెక్ట్ చేసింది. దాంతో సహజంగానే 'పుష్ప-2'పై అంచనాలు పెరిగాయి. ఈ సినిమాను దాదాపు రూ.400 కోట్ల బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు ఎర్నేని నవీన్, యలమంచిలి రవిశంకర్ నిర్మించారు.

# తెలుగు సినిమా హద్దులు చెరిపేస్తున్న PUSHPA 2 THE RULE

'పుష్ప-2' సినిమా కథాంశానికి వస్తే... స్వీట్ అండ్ సింపుల్. భార్య మాటను జవదాటని పుష్పరాజ్ (అల్లు అర్జున్) ఆమె కోసం ఏం చేశాడు? భర్తంటే ప్రాణం పెట్టే శ్రీవల్లి (రష్మిక మందణ్ణా) అతని కోసం క్లిష్ట సమయంలో ఎలా నిలబడింది? అన్నదే 'పుష్ప-2' సినిమాలోని కోర్ పాయింట్. సీఎంతో తన భర్త ఫోటో దిగితే దాన్ని పెద్ద ఫ్రేమ్‌గా చేయించి హాల్లో పెట్టుకోవాలని శ్రీవల్లి ఆశ పడుతుంది. కానీ స్మగ్లర్ అయిన పుష్పరాజ్‌తో ఫోటో దిగడానికి సీఎం ఇష్టపడడు. ఈ అవమానాన్ని మనసులోకి తీసుకున్న పుష్ప, ఎంపీ సిద్ధప్ప (రావు రమేశ్)ను సీఎం చేయాలని భావిస్తాడు. అందుకు భారీ ఎత్తున సొమ్మును సమకూర్చే పనిలో పడతాడు. అదే సమయంలో పుష్ప పథక రచన గురించి తెలుసుకున్న ఎస్.పి. బన్వర్ సింగ్ షెకావత్ (ఫహద్ ఫాజిల్) దానికి అడ్డుకట్టవేయడానికి ప్రయత్నిస్తాడు. పుష్పరాజ్-షెకావత్ మధ్య జరిగిన పోరులో ఎవరిది పైచేయి అయ్యింది? కేంద్రమంత్రి ప్రతాపరెడ్డి (జగపతిబాబు)తో పుష్పరాజ్‌కు ఎందుకు వైరం ఏర్పడింది? తమ సవతి తమ్ముడైన పుష్పరాజ్‌కు ఇంటి పేరు ఇవ్వడానికి నిరాకరించిన మొల్లేటి మోహన్ రాజ్ (అజయ్) చివరకు ఎలా దిగి వచ్చాడు? అనేది ఈ రెండో భాగంలోని కథ.

'పుష్ప' సినిమా విడుదలైనప్పుడు ప్రేక్షకులు ఓ సంభ్రమకు గురయ్యారు. టాప్ పొజిషన్‌లో ఉన్న అల్లు అర్జున్‌లాంటి మాస్ హీరోను ఎర్రచందనం స్మగ్లర్ పాత్రలో వారు ఊహించుకోలేదు. అడవిలో చెట్లు కొట్టే ఓ కూలి...తన తెలివితోనూ, తెగువతోనూ రెడ్ సాండిల్ స్మగ్లింగ్ సిండికేట్ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆశ్చర్యంతో తిలకించారు. ప్రతి పాత్రకు ఓ మాడ్యులేషన్, బాడీ లాంగ్వేజ్ పెట్టి నటీనటులందరికీ మంచి గుర్తింపు తెచ్చేలా కష్టపడ్డాడు దర్శకుడు సుకుమార్. కానీ 'పుష్ప-2' దగ్గరకు వచ్చే సరికీ అలాంటి కష్టం పడాల్సిన అవసరం లేకపోయింది. ఇప్పటికే ఆయా పాత్రలు ఎస్టాబ్లిష్ కావడంతో కథను నడపడం మీద దృష్టి పెట్టాడు. అందువల్ల పాత్రల పరంగా ప్రేక్షకులకు కొత్తదనం ఏదీ కనిపించదు. ఉన్న పాత్రలతో తాను అనుకున్న కథను సుకుమార్ ఎలా నడిపాడు అనేది ప్రధానంగా మారింది. ఆ రకంగా చూసినప్పుడు రెండు వర్గాలను సంతృప్తి పర్చడానికి ప్రయత్నం చేశాడు. భార్య అంటే ఎంతో ప్రేమ ఉన్న పుష్పను, ఆమెకు ఇచ్చిన మాట కోసం ఎంత దూరమైనా వెళ్లేవాడిగా చూపించారు. అదే సమయంలో ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టాల్సి వస్తే... ఆమె మాటను కూడా పెడచెవిన పెట్టే మొరటోడుగానూ చూపించాడు. దాంతో ఇందులోని పుష్ప పాత్ర ఇటు ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు అటు మాస్‌కూ మరింత చేరువ అవుతుంది. ప్రథమార్ధంలో కథ పుష్ప వర్సెస్ షెకావత్‌గా సాగితే, ద్వితీయార్థంకు వచ్చేసరికి సెంటిమెంట్‌కు ప్రాధాన్య మిచ్చాడు. భార్యాభర్తల మధ్య ఉండే బాండింగ్‌తో పాటు, ఇగోతో అతన్ని దూరంగా పెట్టిన అన్నలు తిరిగి ఎలా తమ వాడిగా చేసుకున్నారనేది చూపిం చాడు. 'పుష్ప' పతాక సన్నివేశం ఆశించిన స్థాయిలో లేదని భావించేవారికి 'పుష్ప-2' క్లైమాక్స్ నచ్చుతుంది.

మొత్తం మీద చూసుకుంటే... 'పుష్ప'లో ఉన్నన్ని పాత్రలు, వాటికి సంబంధించిన వేరియేషన్స్ ఇందులో లేవు. కానీ దర్శకుడు ప్రధాన పాత్రధారుల నుంచి నటనను రాబట్టి ప్రతి సన్నివేశాన్ని చాలా పకడ్బందీగా తెరకెక్కించాడు. దానికి తోడు సుకుమార్ రైటింగ్ స్కిల్స్ బాగా కనిపించాయి. గంగమ్మ జాతర సందర్భంగా అల్లు అర్జున్ వేసిన లేడీ గెటప్ అద్భుతం. తొలి భాగంలో సమంత చేసిన 'ఊ అంటావా మావా...' స్థాయిలో కాకపోయినా ఇందులో శ్రీలీలపై చిత్రీకరించిన 'కిస్సక్ సాంగ్' ఫర్వాలేదనిపిస్తుంది. బహుశా ఆ అసంతృప్తిని తొలగించడానికే కావచ్చు... చివరిలో చిత్రీకరించిన 'వస్తున్నాయ్ పీలింగ్స్'ను మాస్ మసాలా సాంగ్‌గా తెరకెక్కించారు. ఇందులో హీరో హీరోయిన్లతో వేయించిన కొన్ని స్టెప్స్ చాలా చీప్‌గా ఉన్నాయి.

'పుష్ప'తో పోల్చితే ఇందులో నటనకు అల్లు అర్జున్‌కు మరింత స్కోప్ దొరికింది. రష్మిక మందన్న ప్రాధాన్యం ఉన్న ఒకటి రెండు సన్నివేశాలలో చక్కగా నటించి ప్రతిభను చాటుకుంది.ఆ మధ్య వచ్చిన రజనీకాంత్ 'వేట్టయాన్'లో వినోదాన్ని పంచే దొంగగా నటించి మెప్పించిన ఫహద్ ఫాజిల్ ఇందులో ఎస్పీ షెకావత్‌గా అంతే గొప్పగా నటించాడు. ఇతర కీలక పాత్రలను రావు రమేశ్, జగపతి బాబు, బ్రహ్మాజీ, జగదీశ్, సునీల్, అనసూయ, అజయ్, సత్య, ఆదిత్య మీనన్, కల్పలత, తారక్ పొన్నప్ప తదితరులు పోషించారు. పోలెండ్ కు చెందిన సినిమాటోగ్రాఫర్ కూబా కష్టం ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తుంది. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు, నేపథ్య సంగీతం ఆకట్టుకుంటాయి. దేవిశ్రీతో పాటు సామ్ సి.ఎస్. సైతం ఈ సినిమాకు ఆర్.ఆర్. ఇచ్చారు.

మూడో భాగం ఉండగా కూడా 'పుష్ప-2' రన్ టైమ్ మూడు గంటల ఇరవై నిమిషాలు ఉండటం దారుణం. అయితే అల్లు అర్జున్ అభిమానులకు, మాస్ ఆడియన్స్‌కు ఈ నిడివి పెద్దంత భారంగా అనిపించదు. ప్రీ రిలీజ్ కు ముందు వెయ్యి కోట్ల బిజినెస్ ను చేసిన 'పుష్ప-2' ఇప్పటి వరకూ ఉన్న రికార్డులను ఏమేరకు బ్రేక్ చేస్తుందో చూడాలి.

**అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



# నాలుగు రోజుల కార్యక్రమాలలో పాల్గొన్న వేలాది సందర్శకులు













From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 07



# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.360/-




వెల : ₹.390/-



వెల : ₹.220/-




వెల : ₹.360/-




వెల : ₹.250/-





వెల : ₹.200/-





వెల : ₹.300/-




వెల : ₹.240/-





వెల : ₹.100/-




వెల : ₹.200/-





వెల : ₹.150/-





వెల : ₹.799/-




వెల :₹.495/-




వెల : ₹.549/-




వెల : ₹.399/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27. 040-27563236, 9290127329

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687